# లోకల్ గైడ్

LGTV

జాతీయ దినపత్రిక

LOCAL NEWS GOBAL FOCUS

తెలంగాణ www.localguidenews.com RNI No:APBIL/2013/50718 ఆంధ్రప్రదేశ్



లోకల్ గైడ్ www.localguidenews.com తెలంగాణ

విలేకరులు కావలెను

సరికొత్త హంగులతో నూతన ఒరవడితో వెలువడుతున్న లోకల్ గైడ్ జాతీయ తెలుగు దినపత్రికలో పని చేయుటకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో జిల్లా ఇన్చార్జీలు, స్టాఫ్ రిపోర్టర్లు, నియోజకవర్గాల ఆర్సీలు,మరియుమండలాల వారిగా రిపోర్టర్లు కావలెను. ADVERTISEMENT మేనేజర్లు కావలెను అనుభవము ఉన్నవారికి ప్రాధాన్యత ఇవ్వబడును సంప్రదించండి

8977761499/9110308094



ప్రచురణ :, తెలంగాణ | సంపుటి 14, | సంచిక ,113 | పేజీలు -12 | గురువారం - 19 - ఫిబ్రవరి - 2026 | వెల రూ.2/-

PUBILSHED FROM RANGAREDDY, HYDERABAD, circulated by Adilabad,Bhadradri Kothagudem,Hanumakonda. Jagtial,,Jangoan,Jayashankar Bhupalapally,Jogulamba Gadwal, Kamareddy,Karimnagar,Khammam, Kumuram Bheem Asifabad, Mahabubabad, Mahabubnagar, Mancherial, Medak ,Medchal Malkajgiri, Mulugu, Nagarkurnool,Nalgonda, Narayanpet, Nirmal, Nizamabad, Peddapalli, Rajanna Sircilla, Sangareddy, Siddipet, Suryapet, Vikarabad, Wanaparthy, Warangal, Yadadri Bhuvanagiri


# త్వరలో క్షేత్రస్థాయి పరిశీలనకు వస్తా...

## అధికారులకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి హెచ్చరిక

- ★ చెత్త కనిపిస్తే సహించేది లేదు
- ★ పురపాలక, పట్టణాభివృద్ధి శాఖపై సమీక్ష
- ★ ఆదాయం పెంపునకు చర్యలు తీసుకోవాలని ఆదేశం



హైదరాబాద్: రాజధాని పరిధిలోకి వచ్చే మూడు నగరపాలక సంస్థల పరిధిలో పరిశుభ్రతకు పెద్దపీట వేయాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. త్వరలోనే తాను పరిశీలనకు వస్తానని, అపరిశుభ్రంగా కనిపిస్తే కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. మూడు కార్పొరేషన్ల కమిషనర్లు ఉదయం 6 గంటల నుంచే క్షేత్రస్థాయి పర్యటనలు చేయాలన్నారు. పురపాలక, పట్టణాభివృద్ధిశాఖపై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సచివాలయంలో సమీక్ష నిర్వహించారు. మిగతా.. 2లో

## బాల్క సుమన్ అరెస్ట్ ను ఖండించిన హరీశ్ రావు



2లో

- ● కాంగ్రెస్ పార్టీ మురుగు రాజకీయాలు చేస్తోందన్న హరీశ్
- ● చట్టాలను తుంగలో తొక్కుతోందని విమర్శ
- ● ఛైర్మన్ పీఠాలను అడ్డదారుల్లో ఆక్రమించుకుంటున్నారని మండిపాటు

# చైనా రోబోను మనదిగా చూపించి అవమానించారు..

### చైనా మీడియా ఎగతాళి చేస్తోంది



- ఏఐ ఇంపాక్ట్ సదస్సులో గల్గోటియాస్ వర్సిటీ స్టాల్ ఏర్పాటు
- చైనా అభివృద్ధి చేసిన రోబోను తమదిగా పేర్కొంటూ స్టాల్‌లో ప్రదర్శన
- కేంద్రం పీఆర్ స్టంట్స్ చేస్తోందని రాహుల్ గాంధీ ఆగ్రహం
- చైనా అభివృద్ధి చేసిన రోబోను మనదిగా చూపించారని ఆగ్రహం

ఢిల్లీ: దేశ రాజధాని ఢిల్లీలో జరుగుతున్న 'ఏఐ ఇంపాక్ట్' సదస్సులో గ్రేటర్ నోయిడాకు చెందిన గల్గోటియాస్ విశ్వవిద్యాలయం చైనా రోబోడాగ్‌ను తాము అభివృద్ధి చేసినట్లుగా పేర్కొంటూ ఒక స్టాల్‌ను ఏర్పాటు చేసింది. ఈ వివాదం నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం సదస్సులో నుంచి గల్గోటియాస్ విశ్వవిద్యాలయానికి మిగతా.. 2లో

## నేను భారత్‌కు వస్తానో, రానో తెలియదు..

### ఎందుకంటే!: బాంబే హైకోర్టుకు తెలిపిన విజయ్ మాల్యా



2లో

- బ్రిటన్ దాటి రాకుండా చట్టపరమైన ఆంక్షలు ఉన్నట్లు వెల్లడి
- ఎప్పుడు తిరిగి వస్తానో తెలియదన్న విజయ్

## టీ20 వరల్డ్ కప్: నమీబియాపై భారీ విజయం...

### సూపర్-8లోకి పాకిస్థాన్



2లో

- టీ20 వరల్డ్ కప్‌లో సూపర్ 8 దశకు అర్హత సాధించిన పాకిస్థాన్
- నమీబియాపై 102 పరుగుల భారీ తేడాతో ఘన విజయం
- పాక్ ఓపెనర్ సాహిబ్జాదా ఫర్హాన్ అజేయ సెంచరీతో విధ్వంసం

# ఆర్యవైశ్య కార్పొరేషన్ లోగో ఆవిష్కరణ

### మార్చి నెలలో ఎల్బీ స్టేడియంలో నిర్వహించ తలపెట్టిన శ్రీ వాసవీ మహా శక్తి మహోత్సవం..

- సామూహిక పారాయణ కార్యక్రమానికి రావాల్సిందిగా ఉప ముఖ్యమంత్రికి ఆహ్వానం
- సుమారు 45 వేల మంది హాజరయ్యే ఈ కార్యక్రమం గిన్నిస్ రికార్డు సాధించబోతోంది




హైదరాబాద్: తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య కార్పొరేషన్ అధికారిక లోగోను ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ఆవిష్కరించారు. కార్పొరేషన్ ఛైర్‌పర్సన్ కల్వ సుజాత గుప్త ఆధ్వర్యంలో రాష్ట్ర సచివాలయంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ బొగ్గారపు దయానంద్, బెల్దే శ్రీధర్, ఆకుల రమాకాంత్, సరాపు సంతోష్, బచ్చు చైతన్య, పార్సి ప్రకాష్, దారం సతీష్, నల్మాస్ దేవేందర్, రావికంటి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు. మార్చి నెలలో ఎల్బీ స్టేడియంలో నిర్వహించ తలపెట్టిన శ్రీ వాసవీ మహా శక్తి మహోత్సవం.. సామూహిక పారాయణ కార్యక్రమానికి రావాల్సిందిగా ఉప ముఖ్యమంత్రికి ఆహ్వానం పలికారు. సుమారు 45 వేల మంది హాజరయ్యే ఈ కార్యక్రమం గిన్నిస్ రికార్డు సాధించబోతోందని వివరించారు.

## సీఎం కప్ ప్రారంభోత్సవానికి ముఖ్యమంత్రికి ఆహ్వానం



2లో

- ★ గ్రామీణ క్రీడలను బలోపేతం చేయమే
- ★ గ్రామీణ స్థాయిలో దాగి ఉన్న ప్రతిభను వెలికితీయడం లక్ష్యంగా సీఎంకప్
- ★ దాదాపు 4.6 లక్షల క్రీడాకారులు నమోదు చేసుకున్నారని, వారిలో 22,000 మంది రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపిక కావడం గర్వకారణం

హైదరాబాద్: సీఎం కప్2026 ప్రారంభోత్సవ కార్యక్రమానికి హాజరుకావలసిందిగా ముఖ్యమంత్రి అనుముల రేవంత్ రెడ్డికి ఆహ్వానం అందింది. మిగతా.. 2లో

# మేం కూడా లడ్డూపై చర్చిద్దామనే కోరుతున్నాం

- తిరుమల లడ్డూపై శాసనమండలిలో చర్చించాలన్న బొత్స సత్యనారాయణ
- ఇందాపూర్, హెరిటేజ్‌పై చర్చించాల్సిందే అని డిమాండ్
- వాస్తవాలను తేల్చడానికి చర్చకు రావాలన్న బొత్స



అమరావతి: ముఖ్యమంత్రి చంద్రబాబు, కూటమి ప్రభుత్వంపై ఆంధ్రప్రదేశ్ శాసనమండలిలో విపక్షనేత బొత్స సత్యనారాయణ తీవ్ర విమర్శలు గుప్పించారు. మండలి మీడియా పాయింట్‌లో ఆయన మాట్లాడుతూ... తిరుమల లడ్డూ తయారీకి వాడిన నెయ్యిలో జంతువుల కొవ్వు కలిసిందని అసత్య మిగతా.. 2లో

## భారత్‌కు ఇది చరిత్రాత్మక సమయం: సుందర్ పిచాయ్

### భారత్ ఒక గొప్ప సాంకేతిక పరివర్తన దశలో ఉందన్న సుందర్ పిచాయ్



2లో

- దేశ భవిష్యత్తును ఏఐ నిర్దేశించబోతోందని ఉద్ఘాటన
- ప్రధాని మోదీతో భేటీ, ఏఐపై సహకారానికి చర్చలు
- గూగుల్ జెమినైకి భారత్ అతిపెద్ద మార్కెట్లలో ఒకటి అని వెల్లడి



## ముక్కుపచ్చలారని పసిబిడ్డపై గంజాయి మత్తులో జరిగిన పైశాచికం ఇది: షర్మిల

### మదనపల్లిలో బాలికపై జరిగిన అఘాయిత్యంపై వైఎస్ షర్మిల తీవ్ర విచారం

- గంజాయి మత్తులోనే ఈ దారుణం జరిగిందని ఆరోపణ
- డ్రగ్స్‌ను అరికట్టడంలో కూటమి ప్రభుత్వం విఫలమైందని విమర్శ
- గంజాయిపై ఉక్కుపాదం మోపాలని సీఎం చంద్రబాబుకు డిమాండ్
- బాధిత కుటుంబాన్ని ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకోవాలని విజ్ఞప్తి

అమరావతి: మదనపల్లెలో ఏడేళ్ల బాలికపై జరిగిన హత్యాచారం అత్యంత దారుణమని, గంజాయి మత్తులో ముక్కుపచ్చలారని పసిబిడ్డపై జరిగిన ఈ పైశాచిక ఘటన తనను తీవ్రంగా కలచివేసిందని ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల తెలిపారు. ఈ దారుణ ఘటన పట్ల కాంగ్రెస్ పార్టీ పక్షాన తీవ్ర విచారం వ్యక్తం చేస్తున్నామని, బాలిక కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నామని పేర్కొన్నారు. ఈ మేరకు ఆమె ఒక ప్రకటన విడుదల చేశారు. మిగతా.. 2లో

# విశాఖ తీరంలో నౌకాదళ విన్యాసాలు.. ఐఎన్‌ఎస్ సుమేధపై రాష్ట్రపతి, సీఎం ప్రయాణం

## ఇంటర్నేషనల్ ఫ్లీట్ రివ్యూ వేడుకలకు హాజరైన ద్రౌపది ముర్ము

- వేడుకల్లో కదం తొక్కిన 71 యుద్ధ నౌకలు
- ప్రత్యేక ఆకర్షణగా 19 విదేశీ నౌకలు



అమరావతి: విశాఖ తీరంలో ఇంటర్నేషనల్ ఫ్లీట్ రివ్యూ (ఐఎఫ్ఆర్) వేడుకలు అట్టహాసంగా కొనసాగుతున్నాయి. ఈ వేడుకలకు రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ముతో పాటు ఏపీ గవర్నర్ అబ్దుల్ నజీర్, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ హాజరయ్యారు. వేడుకల్లో భాగంగా నౌకాదళ సిబ్బంది నుంచి రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం ఆమె ఐఎన్‌ఎస్ సుమేధ యుద్ధ నౌకలో ప్రయాణించారు. రాష్ట్రపతితో పాటు గవర్నర్, సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ కూడా పాల్గొన్నారు. సముద్ర అలలపై వరుసగా నిలిచిన యుద్ధ నౌకలను వారు వీక్షించారు.



71 యుద్ధ నౌకల విన్యాసాలు..

ఈ ఫ్లీట్ రివ్యూలో భారత నావికాదళ సత్తాతో పాటు ప్రపంచ దేశాల నౌకలు కూడా కదం తొక్కాయి. ఆరు వరుసల్లో మొత్తం 71 యుద్ధ నౌకలు పరేడ్ నిర్వహించాయి. భారత నేవీకి చెందిన 45 నౌకలతో పాటు కోస్ట్‌గార్డ్, మర్చంట్ నేవీ మరియు పరిశోధన నౌకలు ఇందులో పాల్గొన్నాయి. రష్యా, ఆస్ట్రేలియా, యూఏఈ వంటి వివిధ దేశాల నుంచి వచ్చిన 19 విదేశీ నౌకలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. విశాఖ సముద్ర తీరం యుద్ధ నౌకల గర్జనలు, నావికాదళ విన్యాసాలతో సందడిగా మారింది. దేశ రక్షణలో నౌకాదళం పోషిస్తున్న కీలక పాత్రను ఈ వేడుక ప్రతిబింబించింది. మిగతా.. 2లో

## కల్తీ నెయ్యి అంశంపై చర్చకు సిద్ధం...

### ఆధారాలు ఉంటే అసెంబ్లీలో చర్చకు రండి: అనిత



2లో

- ● రసాయనాలతో నెయ్యి తయారు చేశారని సిట్ రిపోర్ట్ ఇచ్చిందన్న అనిత
- ● పింక్ డైమండ్ పేరుతో గతంలో సభా సమయం వృథా చేశారని మండిపాటు
- ● సాక్షిలో రాసే విషయాలనే వైసీపీ నేతలు మాట్లాడుతుంటారని ఎద్దేవా

# కల్తీ నెయ్యి అంశంపై చర్చకు సిద్ధం...

తిరుపతి: తిరుమల లడ్డూలోని కల్తీ నెయ్యి వ్యవహారంపై సభలో చర్చించాలని వైసీపీ పట్టుబడుతున్న సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో హోం మంత్రి అనిత మాట్లాడుతూ కల్తీ నెయ్యి వ్యవహారంపై అసెంబ్లీలో చర్చకు తాము సిద్ధమని అన్నారు. చర్చకు ఆధారాలతో రావాలని వైసీపీకి సవాల్ విసిరారు. ప్రజాహితం కోసం ఎలాంటి చర్చలకైనా తాము సిద్ధమని అన్నారు. అసెంబ్లీ మీడియా పాయింట్‌లో మాట్లాడుతూ ఆమె ఈ మేరకు సవాల్ విసిరారు. అది నెయ్యి కాదు, రసాయనాల మిశ్రమమని సిట్ రిపోర్ట్ తేల్చిందని తెలిపారు. చర్చకు సిద్ధమని సభలోనే మంత్రి అచ్చెన్నాయుడు ప్రకటించారని గుర్తుచేశారు. దేవుడంటే వైసీపీ సభ్యులకు భక్తిభావం లేదని... పాల సేకరణ కూడా లేని సంస్థకు నెయ్యి సరఫరా కాంట్రాక్టును ఇచ్చారని అనిత మండిపడ్డారు. ఆ నెయ్యిలో ఎలాంటి రసాయనాలు కలిపారో కూడా సభలో చర్చిద్దామని అన్నారు. గతంలో పింక్ డైమండ్ పేరుతో సభా సమయాన్ని వృథా చేశారని... అధికారుల విచారణలో అసలు పింక్ డైమండే లేదని తేలిందని చెప్పారు. వేంకటేశ్వరస్వామితో పెట్టుకోవద్దని హెచ్చరించారు. సాక్షి పేపర్ రాసే విషయాలనే వైసీపీ నేతలు మాట్లాడుతుంటారని అనిత దుయ్యబట్టారు. వైసీపీ హయాంలో యాడ్స్ రూపంలో సాక్షికి రూ. 600 కోట్ల ప్రజాధనాన్ని చెల్లించారని విమర్శించారు. మదనపల్లి చిన్నారి హత్య కేసు నిందితుడు కులవర్ధన్ ఆత్మహత్య చేసుకున్నాడని... తప్పు చేశాడు కాబట్టే మనస్తాపంతో ఆత్మహత్య చేసుకున్నాడని అన్నారు.

# బాల్క సుమన్ అరెస్ట్ ను ఖండించిన హరీశ్ రావు

హైదరాబాద్: తెలంగాణలో మున్సిపల్ ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మురుగు రాజకీయాలు చేస్తోందని బీఆర్ఎస్ నేత, మాజీ మంత్రి హరీశ్ రావు మండిపడ్డారు. ఎక్స్ వేదికగా ఆయన స్పందిస్తూ... క్యాతనపల్లిలో బీఆర్ఎస్‌కి పూర్తి మెజారిటీ వచ్చినా కాంగ్రెస్ పట్టపగలు ప్రజాస్వామ్యాన్ని పరిహసించిన తీరును యావత్ తెలంగాణ అసహ్యించుకుంటోందని అన్నారు. అధికార బలం, ధన బలంతో చట్టాలను కాంగ్రెస్ తుంగలో తొక్కుతోందని విమర్శించారు. పోలీసులు కూడా అధికార పార్టీకి పూర్తిగా సహకరిస్తున్నారని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అప్రజాస్వామిక చర్యలను అడ్డుకున్నందుకు దళిత నాయకుడు, మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్‌ను అరెస్టు చేసి నిర్బంధించడాన్ని ఖండిస్తున్నామని హరీశ్ రావు పేర్కొన్నారు. "జనగాంలో దళిత మహిళా కౌన్సిలర్ బీఆర్ఎస్ కు మద్దతుగా చెయ్యి ఎత్తితే రిటర్నింగ్ ఆఫీసర్ సాక్షిగా కాంగ్రెస్ గూండాలు దాడి చేశారు. అధికారులు, పోలీసులు కళ్లప్పగించి చోద్యం చూశారే తప్ప అడ్డుకోలేదు" అని ఆయన మండిపడ్డారు. క్యాతనపల్లి, తొర్రూరు, జనగాం, ఇబ్రహీంపట్నం, జహీరాబాద్ సహా హంగ్ వచ్చిన ప్రతి చోటా ప్రజా తీర్పును కాంగ్రెస్ గౌరవించలేదని దుయ్యబట్టారు. చైర్మన్ పీఠాలను అడ్డదారుల్లో దక్కించుకుంటున్నారని ఆరోపించారు. భూములను కబ్జా చేసినట్లే, రాజకీయ పీఠాలను కూడా కబ్జా చేస్తున్నారని విమర్శించారు.

# టీ20 వరల్డ్ కప్: నమీబియాపై భారీ విజయం...

## సూపర్-8లోకి పాకిస్థాన్

ఢిల్లీం టీ20 వరల్డ్ కప్ 2026లో పాకిస్థాన్ సూపర్ 8 దశకు అర్హత సాధించింది. కొలంబో వేదికగా నమీబియాతో జరిగిన మ్యాచ్‌లో 102 పరుగుల భారీ తేడాతో పాక్ ఘన విజయం అందుకుంది. ఓపెనర్ సాహిబ్జాదా ఫర్హాన్ (100 నాటౌట్) అజేయ సెంచరీతో చెలరేగడం ఈ మ్యాచ్‌లో హైలైట్‌గా నిలిచింది. 200 పరుగుల లక్ష్యఛేదనలో నమీబియా 97 పరుగులకే కుప్పకూలింది. ఈ విజయంతో గ్రూప్-ఏలో టీమిండియా తర్వాత పాకిస్థాన్ 4 మ్యాచ్ ల్లో 3 విజయాలతో రెండో స్థానంలో నిలిచింది. ఒకవేళ నమీబియాపై పాకిస్థాన్ ఓడిపోయి ఉంటే అమెరికా జట్టుకు సూపర్-8 అవకాశం ఉండేది. అయితే తప్పక నెగ్గాల్సిన మ్యాచ్ లో పాక్ సత్తా చాటింది. ఈ మ్యాచ్‌లో టాస్ గెలిచిన పాకిస్థాన్ కెప్టెన్ సల్మాన్ ఆఘా బ్యాటింగ్ ఎంచుకున్నాడు. ఆరంభంలోనే ఓపెనర్ సయీమ్ అయూబ్ (14) వికెట్‌ను కోల్పోయినా, మరో ఓపెనర్ సాహిబ్జాదా ఫర్హాన్ అద్భుతమైన ఇన్నింగ్స్ ఆడాడు. కెప్టెన్ సల్మాన్ ఆఘా (38)తో కలిసి రెండో వికెట్‌కు 67 పరుగులు జోడించాడు. ఆద్యంతం దూకుడుగా ఆడిన ఫర్హాన్ కేవలం 58 బంతుల్లో 11 ఫోర్లు, 4 సిక్సర్లతో అజేయంగా 100 పరుగులు సాధించాడు. చివర్లో షాదాబ్ ఖాన్ (22 బంతుల్లో 36 నాటౌట్) మెరుపులు మెరిపించడంతో పాకిస్థాన్ నిర్ణీత 20 ఓవర్లలో 3 వికెట్ల నష్టానికి 199 పరుగుల భారీ స్కోరు చేసింది. నమీబియా బౌలర్లలో జాక్ బ్రాసెల్ 2 వికెట్లు తీశాడు. అనంతరం 200 పరుగుల భారీ లక్ష్యంతో బరిలోకి దిగిన నమీబియా ఏ దశలోనూ లక్ష్యం వైపు సాగలేదు. పాకిస్థాన్ బౌలర్ల ధాటికి క్రమం తప్పకుండా వికెట్లు కోల్పోయింది. ఆ జట్టులో లౌరెన్ స్టీన్‌క్యాంప్ (23), అలెగ్జాండర్ వోల్షెంక్ (20) మాత్రమే కాస్త ఫర్వాలేదనిపించారు. మిగతా బ్యాటర్లు విఫలం కావడంతో నమీబియా 17.3 ఓవర్లలో 97 పరుగులకే ఆలౌట్ అయింది. పాక్ బౌలర్లలో ఉస్మాన్ తారిఖ్ కేవలం 16 పరుగులిచ్చి 4 వికెట్లతో సత్తా చాటగా, ఆల్‌రౌండర్ షాదాబ్ ఖాన్ 19 పరుగులిచ్చి 3 వికెట్లు పడగొట్టాడు. మహమ్మద్ నవాజ్, సల్మాన్ మీర్జా చెరో వికెట్ తీశారు. ఈ భారీ విజయంతో పాకిస్థాన్ పాయింట్ల పట్టికలో తమ స్థానాన్ని పదిలం చేసుకుని సూపర్ 8 బెర్తును ఖాయం చేసుకుంది. గ్రూప్-ఏ నుంచి ఇప్పటికే టీమిండియా అర్హత సాధించగా, ఇప్పుడు పాకిస్థాన్ రెండో జట్టుగా ముందంజ వేసింది. మరోవైపు, టోర్నీలో ఆడిన నాలుగు మ్యాచ్‌లలోనూ ఓడిపోయిన నమీబియా ఇంటిముఖం పట్టింది.

# నేను భారత్‌కు వస్తానో, రానో తెలియదు.. ఎందుకంటే!:

## బాంబే హైకోర్టుకు తెలిపిన విజయ్ మాల్యా

ఢిల్లీ: భారతీయ బ్యాంకులకు వేల కోట్ల రూపాయలు ఎగ్గొట్టి లండన్ పారిపోయిన వ్యాపారవేత్త విజయ్ మాల్యా తాను భారత్‌కు తిరిగి రాలేనని బాంబే హైకోర్టుకు తెలియజేశారు. తాను భారత్‌కు ఎప్పుడు తిరిగి వస్తానో తెలియదని అన్నారు. తాను బ్రిటన్ దాటి రాకుండా చట్టపరమైన ఆంక్షలు ఉన్నాయని, అందుకే ఎప్పుడు తిరిగి వచ్చేది చెప్పలేనని తెలిపారు. ఈ మేరకు విజయ్ మాల్యా తరఫు న్యాయవాది అమిత్ దేశాయ్ బాంబే కోర్టులో ఒక స్టేట్‌మెంట్‌ను సమర్పించారు. మాల్యా దగ్గర యాక్టివ్ ఇండియన్ పాస్‌పోర్టు లేదని, అదేవిధంగా దేశం దాటి వెళ్లకుండా ఇంగ్లండ్, వేల్స్ కోర్టుల ఆంక్షలు ఉన్నాయని కోర్టుకు సమర్పించిన స్టేట్‌మెంట్‌లో పేర్కొన్నారు. బాంబే హైకోర్టు చీఫ్ జస్టిస్ చంద్రశేఖర్, జస్టిస్ గౌతమ్ అంఖద్‌లతో కూడిన ధర్మాసనం గత వారం విజయ్ మాల్యా పిటిషన్‌పై విచారణ జరపడానికి నిరాకరించింది. తనను పరారీలో ఉన్న ఆర్థిక నేరగాడిగా ప్రకటించడాన్ని ఆయన కోర్టులో సవాల్ చేశారు. అయితే మాల్యా భారత్‌కు రాకుండా ఈ పిటిషన్‌పై విచారణ జరపలేమని స్పష్టం చేసింది. మాల్యాకు భారత్‌కు తిరిగొచ్చే ఉద్దేశం ఉందా, లేదా? అని ప్రశ్నించింది. ఈ నేపథ్యంలో మాల్యా తన తరఫు న్యాయవాది ద్వారా బాంబే హైకోర్టులో తాజా స్టేట్‌మెంట్‌ను సమర్పించారు. ఈ పిటిషన్ విచారణ జరిపేందుకు ఆయన ప్రత్యక్షంగా కోర్టుకు హాజరు కావాల్సిన అవసరం లేదంటూ అమిత్ దేశాయ్ కోర్టులో వాదనలు వినిపించారు.

# భారత్‌కు ఇది చరిత్రాత్మక సమయం: సుందర్ పిచాయ్

ఢిల్లీ: భారతదేశం ఒక గొప్ప సాంకేతిక పరివర్తనకు నాంది పలుకుతోందని, దేశ భవిష్యత్తును తీర్చిదిద్దడంలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) కీలక పాత్ర పోషించనుందని ఆల్ఫాబెట్, గూగుల్ సీఈఓ సుందర్ పిచాయ్ అన్నారు. ప్రస్తుత దశను పరివర్తన సమయంగా ఆయన అభివర్ణించారు. బుధవారం ఢిల్లీలో జరిగిన ఒక కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ, "ఇది టెక్నాలజీ, ఆవిష్కరణలు, మరియు ఏఐ విస్తృత వినియోగంతో నడిచే ఒక దశాబ్ద కాలపు మార్పుకు నాందిలా అనిపిస్తోంది" అని పేర్కొన్నారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ద్వారా లబ్ధి పొందేందుకు భారతదేశం ప్రత్యేకమైన స్థితిలో ఉందని, అయితే ఈ అవకాశంతో పాటు గొప్ప బాధ్యత కూడా ఉంటుందని సుందర్ పిచాయ్ నొక్కిచెప్పారు. ఏఐ పరిశోధనలలో బలమైన పెట్టుబడులు పెట్టాలని, దాని వినియోగాన్ని అన్ని రంగాలకు విస్తరించాలని ఆయన సూచించారు. సమాజంలోని ప్రతి ఒక్కరికీ, ఆర్థిక వ్యవస్థలోని ప్రతి విభాగానికి ఏఐ ప్రయోజనాలు చేరేలా పునాది స్థాయి నిర్మాణం జరగాల్సిన ఆవశ్యకతను ఆయన వివరించారు. గత కొన్నేళ్లుగా భారత్ డిజిటల్ రంగంలో అద్భుతమైన పురోగతి సాధించిందని పిచాయ్ ప్రశంసించారు. "భారతీయ వినియోగదారులు వాయిస్ ఆధారిత, ఇమేజ్ ఆధారిత సెర్చ్‌లను ప్రపంచంలోనే అత్యధికంగా స్వీకరిస్తున్నారు. ఇది దేశ ప్రజలు కొత్త టెక్నాలజీలను ఎంత వేగంగా అందిపుచ్చుకుంటున్నారో చూపిస్తోంది," అని ఆయన తెలిపారు. గూగుల్ ఏఐ టూల్ 'జెమినై'కి భారతదేశం అతిపెద్ద మార్కెట్లలో ఒకటిగా నిలవడం, ఇక్కడి వినియోగదారులలో ఏఐ పట్ల పెరుగుతున్న ఆసక్తిని ప్రతిబింబిస్తోందని అన్నారు. ఈ పర్యటనలో భాగంగా, సుందర్ పిచాయ్ ప్రధాని నరేంద్ర మోదీతో ప్రత్యేకంగా సమావేశమయ్యారు. ఏఐ రంగంలో భారత్ సాధిస్తున్న పురోగతి, దేశంలోని ప్రతిభావంతులైన విద్యార్థులు, నిపుణులతో గూగుల్ ఎలా కలిసి పనిచేయగలదనే అంశాలపై వారు చర్చించారు. ఈ భేటీపై ప్రధాని మోదీ స్పందిస్తూ, ఏఐ రంగంలో ప్రభుత్వం, గూగుల్ మధ్య సహకారాన్ని మరింతగా పెంచుకునే అవకాశాలపై పిచాయ్‌తో ఫలవంతమైన చర్చలు జరిపినట్లు తెలిపారు. భవిష్యత్ సాంకేతిక ప్రపంచానికి విద్యార్థులను సిద్ధం చేయాల్సిన అవసరాన్ని కూడా పిచాయ్ ప్రస్తావించారు. పాఠశాల విద్యార్థులలో చిన్న వయసు నుంచే ఆవిష్కరణ, సృజనాత్మకత, సమస్య పరిష్కార నైపుణ్యాలను పెంపొందించే లక్ష్యంతో 'అటల్ టింకరింగ్ ల్యాబ్స్'తో కలిసి గూగుల్ పనిచేస్తోందని, తరగతి గదుల్లోకి రోబోటిక్స్, కోడింగ్‌ను తీసుకువెళుతున్నామని వివరించారు. సరైన పెట్టుబడులు, విధానాలు అమలు చేస్తే, భారతదేశ సమగ్ర అభివృద్ధికి, దీర్ఘకాలిక పరివర్తనకు ఏఐ ఒక శక్తివంతమైన సాధనంగా మారుతుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.

# ముక్కుపచ్చలారని పసిబిడ్డపై గంజాయి మత్తులో జరిగిన పైశాచికం ఇది: షర్మిల

## మదనపల్లిలో బాలికపై జరిగిన అఘాయిత్యంపై వైఎస్ షర్మిల తీవ్ర విచారం

మొదటి పేజి తరువాయి

ఈ దారుణ ఘటన పట్ల కాంగ్రెస్ పార్టీ పక్షాన తీవ్ర విచారం వ్యక్తం చేస్తున్నామని, బాలిక కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నామని పేర్కొన్నారు. ఈ మేరకు ఆమె ఒక ప్రకటన విడుదల చేశారు. రాష్ట్రంలో మాదకద్రవ్యాలు ఏరులై పారుతున్నాయనడానికి మదనపల్లె ఘటనే నిదర్శనమని షర్మిల ఆరోపించారు. డ్రగ్స్, గంజాయిపై డేగ కన్ను పెట్టామని, ఉక్కుపాదం మోపుతామని కూటమి ప్రభుత్వం చెప్పుకోవడమంతా ఆర్భాటమేనని విమర్శించారు. మాదకద్రవ్యాల నిర్మూలనపై ప్రభుత్వం చేస్తున్న ప్రచారమంతా తూతూ మంత్రంగానే మిగిలిపోయిందని ఆమె దుయ్యబట్టారు. ప్రభుత్వ వైఫల్యం కారణంగానే ఇలాంటి దారుణాలు జరుగుతున్నాయని విమర్శించారు. బాధిత బాలిక కుటుంబాన్ని కూటమి ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకోవాలని షర్మిల డిమాండ్ చేశారు. భవిష్యత్తులో ఇలాంటి పైశాచిక ఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వం తక్షణమే కఠిన చర్యలు చేపట్టాలని కోరారు. ముఖ్యమంత్రి చంద్రబాబు ఈ విషయంలో వ్యక్తిగతంగా దృష్టి సారించాలని, గంజాయి, డ్రగ్స్ సరఫరాపై ఉక్కుపాదం మోపడంతో పాటు నిరంతరం నిఘా వ్యవస్థను పటిష్ఠం చేయాలని ఆమె విజ్ఞప్తి చేశారు. మాదకద్రవ్యాల మహమ్మారి నుంచి రాష్ట్రాన్ని కాపాడటంలో ప్రభుత్వం చిత్తశుద్ధితో వ్యవహరించాలని షర్మిల స్పష్టం చేశారు.

# త్వరలో క్షేత్రస్థాయి పరిశీలనకు వస్తా...

మొదటి పేజి తరువాయి

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హైదరాబాద్, సైబరాబాద్, మల్కాజిగిరి కార్పొరేషన్లలో తాను పర్యటిస్తానని, ఎక్కడైనా చెత్త కనిపిస్తే సహించేది లేదన్నారు. ఆదాయం పెంపునకు చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఇందుకు నగరంలోని కూడళ్లు, ఇతర ప్రాంతాల్లో స్మార్ట్ పోల్స్ ఏర్పాటు చేయాలని, వాటిపై సీసీ కెమెరాల ఏర్పాటుతోపాటు వాణిజ్య ప్రకటనలు ఇవ్వడం ద్వారా ఆదాయం వచ్చే మార్గాన్ని పరిశీలించాలన్నారు. ముంబయి, అహ్మదాబాద్, బెంగళూరులలో ప్రకటనల ద్వారా వస్తున్న ఆదాయం.. ఇక్కడ వస్తున్నదాన్ని బేరీజు వేయాలని, ప్రభుత్వ ఆదాయానికి గండికొట్టేలా వ్యవహరిస్తున్న ప్రకటనలదారులపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రకటనల్లో ప్రభుత్వ కార్యక్రమాలు, సంక్షేమ పథకాలకు పదిశాతం కేటాయించాలని సూచించారు. ఈ సందర్భంగా పీపీపీ, ఇతర నమూనాల్లో ఆదాయం సమకూర్చుకునే అంశంపై అధికారులు ముఖ్యమంత్రికి పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. దీన్ని పరిశీలించిన ఆయన పలు సూచనలు చేశారు. మల్టీలెవల్ పార్కింగ్‌పై అధ్యయనం చేయాలని, నెక్లెస్‌రోడ్డు పక్కన ఇలాంటి మల్టీలెవల్ పార్కింగ్ సదుపాయం కల్పించాలని ఆదేశించారు. కార్పొరేషన్లు, మున్సిపాలిటీల్లో వీధి దీపాల నిర్వహణకు ఏకరూప పద్ధతిని అనుసరించాలన్నారు. మూడు నగర పాలక సంస్థల పరిధిలోని పార్కుల వివరాలు సేకరించి వాటి అభివృద్ధిపై ప్రత్యేక దృష్టిసారించాలని సూచించారు. రాష్ట్రంలో కొత్తగా ఎన్నికైన మేయర్లు, డిప్యూటీ మేయర్లు, ఛైర్‌పర్సన్లు, వైస్ ఛైర్‌పర్సన్లకు త్వరలో ఒకరోజు శిక్షణ కార్యక్రమం నిర్వహించాలని, తాను కూడా హాజరై వారితో మాట్లాడతానని సీఎం తెలిపారు. సమీక్షలో సీఎం సలహాదారు వేం నరేందర్‌రెడ్డి, ప్రభుత్వం ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, ముఖ్యమంత్రి కార్యదర్శి మాణిక్‌రాజ్, హెచ్ఎండీఏ కమిషనర్ సర్ఫరాజ్ అహ్మద్, హైదరాబాద్, సైబరాబాద్, మల్కాజిగిరి కమిషనర్లు ఆర్వీ కర్ణన్, సృజన, వినయ్‌కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

డేటా సెంటర్లకు రాయితీలపై అధ్యయనం చేయాలి

వివిధ రాష్ట్రాలు డేటా సెంటర్లకు ఇస్తున్న రాయితీలపై అధ్యయనం చేయాలని సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశించారు. రాష్ట్రంలో డేటా సెంటర్ల ఏర్పాటుకు ముందుకు వచ్చిన సంస్థలు, వారికి అవసరమైన భూమి, ఇతర వసతులపై సీఎం సచివాలయంలో ఉన్నతాధికారులతో సమీక్ష నిర్వహించారు. "రైతులు సంతృప్తి చెందేలా భూ పరిహారం నిర్ణయించాలి. పరిశ్రమలకు సకాలంలో భూమి, ఇతర వసతులు అందుబాటులో ఉంచితే పనులు త్వరగా చేసుకుంటారు" అని సీఎం పేర్కొన్నారు. సీఎస్ రామకృష్ణారావు, సీఎం ప్రత్యేక కార్యదర్శి అజిత్‌రెడ్డి, ప్రత్యేక ప్రధాన కార్యదర్శులు సంజయ్‌కుమార్, నవీన్ మిత్తల్, ఫ్యూచర్ సిటీ డెవలప్‌మెంట్ అథారిటీ కమిషనర్ శశాంక పాల్గొన్నారు.

# సీఎం కప్ ప్రారంభోత్సవానికి ముఖ్యమంత్రికి ఆహ్వానం

మొదటి పేజి తరువాయి

ఈ కార్యక్రమం ఫిబ్రవరి 20న హైదరాబాద్‌లోని గచ్చిబౌలి ఇండోర్ స్టేడియంలో ప్రారంభం కానుంది. ఈ నేపథ్యంలో రాష్ట్ర పశుసంవర్ధక, పాల అభివృద్ధి, మత్స్య, యువజన సేవలు, క్రీడల శాఖ మంత్రి వాకిటి శ్రీహరి, రాష్ట్ర క్రీడా ప్రాధికార సంస్థ ఛైర్మన్ శివసేన రెడ్డి , క్రీడా ప్రాధికార సంస్థ ఎండీ డాక్టర్ సోనిబాలా దేవి కలిసి ముఖ్యమంత్రికి అధికారిక ఆహ్వానం అందజేశారు. సీఎం కప్ పేరుతో ఏజెంటిక్ ఏఐ కాల్ సెంటర్ కార్యక్రమం మరియు 'నిలమణి' అనే మొబైల్ యాప్‌ను సచివాలయంలో డిప్యూటీ ముఖ్యమంత్రి, మంత్రి వి. శ్రీహరి, తెలంగాణ క్రీడా ప్రాధికార సంస్థ ఛైర్మన్ శివసేన రెడ్డి, ఎండీ డాక్టర్ సోని బాలాదేవి లతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం మాట్లాడుతూ, గ్రామీణ క్రీడలను బలోపేతం చేయడం మరియు గ్రామీణ స్థాయిలో దాగి ఉన్న ప్రతిభను వెలికితీయడం లక్ష్యంగా సీఎంకప్‌ను నిర్వహించడం తెలంగాణ క్రీడాశాఖ యొక్క ప్రశంసనీయమైన ప్రయత్నమని అన్నారు. యువత, విద్యార్థులు ఇతర అసామాజిక కార్యకలాపాలకు దూరంగా ఉండి క్రీడల్లో చురుకుగా పాల్గొనాలనే ప్రభుత్వ లక్ష్యానికి అనుగుణంగా ఈ పోటీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. దాదాపు 4.6 లక్షల క్రీడాకారులు నమోదు చేసుకున్నారని, వారిలో 22,000 మంది రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపిక కావడం గర్వకారణమని ఆయన పేర్కొన్నారు. ఇక పోటీలలో పాల్గొనే క్రీడాకారులకు సమయానుకూల సమాచారం మరియు నవీకరణలు అందించేందుకు "సీఎం కప్ గేమ్స్"లో నిలమణి మొబైల్ యాప్‌ను ఏఐ ఆధారిత కాల్ సెంటర్‌తో అనుసంధానం చేసి 24/7 సమాచారం అందుబాటులో ఉంచినట్లు తెలిపారు. 12 జిల్లాల్లో 44 క్రీడా విభాగాలను కలిగి ఉన్న ఈ పోటీలు ఘన విజయాన్ని సాధిస్తాయని ఆశాభావం వ్యక్తం చేశారు. రాబోయే సంవత్సరాల్లో ఈ క్రీడలు ఉత్తమ చాంపియన్లను తయారు చేస్తాయని ఆయన ఆశించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర క్రీడా ప్రాధికార సంస్థ అధికారులు, ఇతర గౌరవ అతిథులు పాల్గొన్నారు.

# మేం కూడా లడ్డూపై చర్చిద్దామనే కోరుతున్నాం

మొదటి పేజి తరువాయి

అసత్య ప్రచారం చేస్తున్నారని, సీబీఐ దర్యాప్తులో ఎలాంటి కొవ్వు లేదని తేలిందని ఆయన అన్నారు. "ఇందాపూర్ ద్వారా దోచుకోవాలనేది చంద్రబాబు దుర్బుద్ధి. హోంమంత్రి వచ్చి ఏదేదో మాట్లాడుతున్నారు. మేం కూడా వాస్తవాలు తేల్చాలనే తిరుమల లడ్డూపై మండలిలో చర్చిద్దామని కోరుతున్నాం. ఇందాపూర్‌తో హెరిటేజ్ సంస్థ చీకటి ఒప్పందం చేసుకుంది. సభలో బడ్జెట్‌తో పాటు ఇందాపూర్, హెరిటేజ్‌పై చర్చించాల్సిందే" అని బొత్స అన్నారు. తాము చెబుతున్న దాంట్లో అవాస్తవాలు ఉంటే వాస్తవాలను తేల్చడానికి చర్చకు రావాలని బొత్స సవాల్ విసిరారు. ఆధారాలతో సహా తాము నిరూపిస్తామని చెప్పారు. రూ.320కి కొనుగోలు చేసే నెయ్యిని రూ.700కి పెంచడం వెనుక ఉన్న కారణం ఏమిటో చెప్పాలని డిమాండ్ చేశారు. చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ కు చిత్తశుద్ధి ఉంటే చర్చకు రావాలని అన్నారు. వీళ్లు చేస్తున్న దోపిడీని బీజేపీ నేతలు సమర్థిస్తారా? అని ప్రశ్నించారు. కూటమి ప్రభుత్వానికి అధికారంలో ఉండే నైతికత లేదని అన్నారు. గతంలో తిరుమల లడ్డూ ఇస్తే భక్తులు కళ్లకు అద్దుకుని తినేవారని, ఇప్పుడు లడ్డూ ఇస్తే పరిశీలించి చూసి తింటున్నారని బొత్స చెప్పారు. మంత్రి నారా లోకేశ్ తెలిసీ తెలియక మాట్లాడుతున్నారని విమర్శించారు. తాము పట్టుకోల్పోయామనే భావనలో ఆయన ఉంటే ఉండనివ్వాలని... తమకు ఎలాంటి నష్టం లేదని అన్నారు.

# చైనా రోబోను మనదిగా చూపించి అవమానించారు..

మొదటి పేజి తరువాయి

గల్గోటియాస్ విశ్వవిద్యాలయానికి ఉద్వాసన పలికింది. ఈ వివాదంపై లోక్ సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ స్పందించారు. ఏఐ ఇంపాక్ట్ సదస్సును అధ్వానంగా నిర్వహిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. భారత్ ప్రతిభను ప్రపంచానికి చూపకుండా పీఆర్ స్టంట్ చేస్తున్నారని ఆరోపించారు. భారతీయుల డేటాను అమ్మకానికి పెట్టి చైనా ఉత్పత్తులతో షో చేస్తున్నారని విమర్శించారు. చైనా అభివృద్ధి చేసిన రోబోలను మనవిగా చూపించి అవమానాలకు గురి చేశారని ఆందోళన వ్యక్తం చేశారు. ఏఐ సమ్మిట్‌ను ఒక జోక్‌గా మార్చారని మండిపడ్డారు. భారతదేశం ప్రతిభను కనబర్చాల్సిన చోట ఈ తీరు దారుణమని అన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం ఏఐ సదస్సు ద్వారా ప్రపంచవ్యాప్తంగా దేశాన్ని నవ్వులపాలు చేసిందని అన్నారు. చైనా రోబోలను మనవిగా ప్రదర్శించినందుకు ఆ దేశ మీడియా మనల్ని ఎగతాళి చేస్తోందని అన్నారు. ఇది దేశానికి నిజంగా ఇబ్బందికరమైన పరిణామమని అన్నారు.

# దేశ భద్రతకు రాహుల్ అత్యంత ప్రమాదకరమైన వ్యక్తి: కిరణ్ రిజిజు ఫైర్

### దేశ వ్యతిరేక శక్తులతో సంబంధాలు పెట్టుకున్నారని ఆరోపణ

### రాహుల్ లోక్ సభ సభ్యత్వాన్ని రద్దు చేయాలన్న నిషికాంత్ దూబే

### ఆయనపై జీవితకాల నిషేధం విధించాలని డిమాండ్

ఢిల్లీ: లోక్ సభలో ప్రతిపక్ష నేత, కాంగ్రెస్ అగ్ర నాయకుడు రాహుల్ గాంధీపై కేంద్ర పార్లమెంటరీ వ్యవహారాల శాఖ మంత్రి కిరణ్ రిజిజు సంచలన వ్యాఖ్యలు చేశారు. రాహుల్ గాంధీ భారత వ్యతిరేక శక్తులతో సంబంధాలు పెట్టుకున్నారని ఆరోపించారు. దేశ భద్రతకు రాహుల్ అత్యంత ప్రమాదకరమైన వ్యక్తి అని మండిపడ్డారు. దేశీయంగా, విదేశీ పర్యటనల్లో రాహుల్ నక్సలైట్లు, తీవ్రవాదులు, జార్జ్ సోరోస్ వంటి దేశ వ్యతిరేక భావజాలం ఉన్న వ్యక్తులతో సమావేశాలు జరుపుతున్నారని ఆరోపించారు. బీజేపీ ఎంపీ నిషికాంత్ దూబే కూడా రాహుల్ గాంధీపై తీవ్ర వ్యాఖ్యలు చేశారు. రాహుల్ గాంధీపై అనర్హత వేటు వేయాలని కోరుతూ లోక్ సభలో మోషన్ ప్రవేశపెట్టారు. జార్జ్ సోరోస్ వంటి దేశ వ్యతిరేక శక్తుల సాయంతో తప్పుడు సమాచారాన్ని వ్యాప్తి చేస్తూ, దేశాన్ని తప్పుదోవ పట్టిస్తున్నారని మండిపడ్డారు. రాహుల్ లోక్ సభ సభ్యత్వాన్ని రద్దు చేయాలని, ఎన్నికల్లో పోటీ చేయకుండా ఆయనపై జీవితకాల నిషేధం విధించాలని కోరారు.

# ఉపాధి పొందుతున్న ప్రాంతంలోనే నిర్మించి ఇవ్వాలి

హైదరాబాద్: బస్తీలు, మురికివాడల్లో ఇరుకు గదుల్లో జీవనం సాగిస్తున్న నిరుపేదలకు అదే ప్రాంతంలో భారీ భవన సముదాయాలు నిర్మించి ఇళ్లను కేటాయించాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఇందిరమ్మ పథకం కిందనే ఆ ఇళ్లను నిర్మిస్తారు. గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వం ఇదే తరహాలో డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల పథకం కింద భారీ ఎత్తున నగరంలో గృహ సముదాయాలు నిర్మించింది. ఇందులో కొన్ని పూర్తి స్థాయిలో సద్వినియోగం అవుతుండగా, కొన్ని దూరంగా ఉన్నాయన్న ఉద్దేశంతో బస్తీ వాసులు వెళ్లేందుకు ఆసక్తి చూపక నిరుపయోగంగా ఉన్నాయి.

దీన్ని దృష్టిలో ఉంచుకుని..లబ్ధిదారులు జీవనోపాధి పొందుతూ ఉంటున్న ప్రాంతాల్లోనే ఇందిరమ్మ ఇళ్ల పథకం కింద భారీ భవన సముదాయాలు నిర్మించి కేటాయించాలని సర్కారు నిర్ణయించింది. హైదరాబాద్, రంగారెడ్డి, సంగారెడ్డి, మేడ్చల్ జిల్లాల (కోర్ అర్బన్ రీజియన్ ఎకానమీక్యూర్)పరిధిలోని మురికివాడల్లో ఇందిరమ్మ మోడల్ కాలనీలు, ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి స్థలాల సేకరణ, అసంపూర్తిగా ఉన్న డబుల్ బెడ్ రూం ఇళ్లను పూర్తి చేయటం, పూర్తయిన రెండు పడక గదుల ఇళ్ల కేటాయింపు తదితర అంశాలపై మంగళవారం రాత్రి సచివాలయంలో రంగారెడ్డి, హైదరాబాద్ జిల్లాల ఇన్‌చార్జి మంత్రులు శ్రీధర్‌బాబు, పొన్నం ప్రభాకర్, మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి మహమ్మద్ అజహరుద్దీన్‌లతో కలిసి గృహనిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి సమీక్ష నిర్వహించారు.

5 నుంచి 10 అంతస్తుల వరకు..

హైదరాబాద్‌లోని బస్తీల్లో జీవనం కొనసాగిస్తున్న పేదల కోసం గతంలో దూరంగా 42 వేల ఇళ్లను నిర్మించగా అందులో సగం మంది మాత్రమే అక్కడ నివసిస్తున్నారని ఇటీవల నిర్వహించిన క్షేత్రస్థాయి సర్వేలో తేలిందని అధికారులు మంత్రుల దృష్టికి తెచ్చారు. చాలాచోట్ల లబ్దిదారుల ముసుగులో ఇతరులు చేరుతున్నారని తెలిపారు. ఈ నేపథ్యంలోనే పేదలు జీవనోపాధి పొందుతున్న చోటనే వారికి ఇళ్లను నిర్మించి ఇవ్వాలని మంత్రులు నిర్ణయించారు. ఐదు అంతస్తుల నుంచి పది అంతస్తుల మేర భారీ భవన సముదాయాలు నిర్మించి వారికి కేటాయించాలని నిర్ణయించారు. త్వరలో జరిగే కేబినెట్ సమావేశంలో దీనిపై చర్చించి తుది నిర్ణయం తీసుకోనున్నారు.

10 రోజుల్లో నివేదికకు ఆదేశం

క్యూర్ పరిధిలో ఇలాంటి లబ్ధిదారుల సంఖ్య, వారి ఆవాసానికి ఎన్ని భవనాలు నిర్మించాలి, అందుకు అవసరమయ్యే స్థలం తదితర వివరాలతో పదిరోజుల్లో నివేదిక అందజేయాలని మంత్రులు ఆదేశించారు. మురికివాడల్లో స్థలం ఉన్నవారు అంగీకరిస్తే ఆ ప్రాంతంలో జీప్లస్ 5 అంతస్తుల్లో ఇళ్లను నిర్మించాలని నిర్ణయించారు. జేఎన్ఎన్‌యూఆర్ఎం పథకంలో నిర్మించిన ఇళ్లు కూలే స్థితికి చేరినందున, వాటి స్థానంలో కూడా ఇందిరమ్మ ఇళ్లు నిర్మించే అంశాన్ని పరిశీలించారు. 3 కార్పొరేషన్ల పరిధిలో ఇళ్ల స్థలాలు ఉన్న 28 వేల మంది లబ్ధిదారులకు ఈ నెల చివరిలోగా ఇందిరమ్మ ఇళ్ల మంజూరు పత్రాలను అందజేయాలని అధికారులను ఆదేశించారు.

బోగస్ గుర్తింపు..అర్హులకు ఇళ్లు

అసంపూర్తిగా ఉన్న, ఇప్పటికే పూర్తయిన డబుల్ బెడ్ రూమ్ ఇళ్లకు సంబంధించి మార్చి చివరి నాటికి లబ్ధిదారులను ఎంపిక చేయాలని ఆయా జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. అసంపూర్తిగా ఉన్న ఇళ్ల లబ్ధిదారులను గుర్తించి వారే వాటిని పూర్తి చేసుకోవడానికి వీలుగా అంతకుముందు ఖర్చు చేసిన మొత్తాన్ని పరిగణనలోకి తీసుకుని మిగిలిన నిధులను మంజూరు చేయాలని నిర్ణయించారు. చాలాచోట్ల ఇళ్లు తీసుకుని అక్కడ నివాసం ఉండని వారిని గుర్తించి నోటీసులు జారీ చేయాలని, అలాగే బోగస్ లబ్ధిదారులను కూడా గుర్తించాలని ఆదేశించారు. అనర్హుల స్థానంలో రాజకీయాలకు అతీతంగా సమీపంలో ఉన్న అర్హులైన పేదలను ఎంపిక చేయాలని కలెక్టర్లకు సూచించారు. డబుల్ బెడ్ రూం నివాస ప్రాంతాల్లోని ప్రతి ఇంటికీ తాగునీరు, విద్యుత్, డ్రైనేజీ వంటి మౌలిక వసతులు కల్పించాలని ఆదేశించారు.

విస్తీర్ణం సవరించుకోండి..

గత కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో ఇందిరమ్మ ఇళ్లు పొందిన వారు, గత ప్రభుత్వం అమలులోకి తెచ్చిన గృహలక్ష్మి పథకంలో ఇళ్లు పొందిన వారు, వాటిని ప్రారంభించి అసంపూర్తిగా వదిలేసి ఉంటే వాటికి ఇప్పుడు ఇందిరమ్మ పథకం కింద పూర్తి చేసేందుకు కూడా ప్రభుత్వం అవకాశం కల్పించింది. అయితే 400 చ.అడుగులు600 చ.అడుగుల మధ్యలోనే వాటి విస్తీర్ణం ఉండాలనే నిబంధన విధించింది. విస్తీర్ణం తక్కువ ఉంటే నిబంధన మేరకు పెంచుకోవాలని, ఎక్కువ ఉంటే, తగ్గించుకోవాలని పేర్కొంటూ మంగళవారం ఉత్తర్వులు జారీ చేసింది. గతంలో ఈ ఇళ్లకు ప్రభుత్వం నిధులు మంజూరు చేసి ఉంటే, మిగతా కిస్తీల మొత్తాన్ని విడుదల చేయనున్నట్టు పేర్కొంది. బేస్‌మెంట్ స్థాయిని మించి ఇల్లు నిర్మించి ఉంటే, దానికి బేస్‌మెంట్ కిస్తీ కాకుండా తదుపరి కిస్తీల మొత్తం విడుదల అవుతుందని తెలిపింది. గృహనిర్మాణ శాఖ కార్యదర్శి గౌతమ్, ఆయా జిల్లాల కలెక్టర్లు, ముగ్గురు మున్సిపల్ కమిషనర్లు పాల్గొన్నారు.

# మేం మళ్లీ అధికారంలోకి వచ్చాక కాంగ్రెస్ నేతలు వడ్డీతో సహా చెల్లించుకోవాల్సి ఉంటుంది: కేటీఆర్

హైదరాబాద్: బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్‌ను పోలీసులు అరెస్ట్ చేయడంపై ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. ఇది పూర్తిగా అక్రమ అరెస్ట్ అని, కాంగ్రెస్ ప్రభుత్వం సాగిస్తున్న అధికార దుర్వినియోగానికి పరాకాష్ఠ అని ఆయన మండిపడ్డారు. మంచిర్యాల జిల్లాలోని క్యాతన్‌పల్లి మున్సిపాలిటీని అడ్డదారుల్లో కైవసం చేసుకోవాలన్న దుర్మార్గపు ఆలోచనతోనే కాంగ్రెస్ ఈ కుట్రకు తెరలేపిందని కేటీఆర్ తీవ్రంగా ఆరోపించారు. కేవలం రాజకీయ లబ్ధి కోసం ఇంతటి దిగజారుడు రాజకీయాలకు పాల్పడటం సిగ్గుచేటని విమర్శించారు. ప్రజల ఆశీర్వాదంతో బీఆర్ఎస్ మళ్లీ అధికారంలోకి రావడం ఖాయమని, అప్పుడు కాంగ్రెస్ పార్టీ నేతలు చేస్తున్న ఈ దుర్మార్గాలన్నింటికీ వడ్డీతో సహా చెల్లించుకోవాల్సి వస్తుందని కేటీఆర్ తీవ్ర స్వరంతో హెచ్చరించారు. ఈ విషయాన్ని కాంగ్రెస్ నేతలు గుర్తుంచుకుంటే మంచిదని పేర్కొన్నారు. ఈ సందర్భంగా కేటీఆర్ స్పందిస్తూ... "క్యాతన్‌పల్లి మున్సిపాలిటీలో బీఆర్ఎస్‌కు స్పష్టమైన మెజారిటీ ఉంది. అయినా సరే, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి వివేక్ కలిసి దౌర్జన్యంగా దాన్ని చేజిక్కించుకోవాలని చూస్తున్నారు. ఈ కుట్రలో భాగంగానే సుమన్‌పై అక్రమ కేసులు బనాయించి, ఇవాళ దుర్మార్గంగా అరెస్ట్ చేయించారు. ప్రభుత్వ అప్రజాస్వామిక చర్యలకు వ్యతిరేకంగా క్యాతన్‌పల్లి ప్రజలు సంపూర్ణ బంద్ పాటించి నిరసన తెలిపినా ఈ ప్రభుత్వానికి బుద్ధి రాలేదు" అని విమర్శించారు. కొందరు పోలీసు అధికారులు అధికార పార్టీకి తొత్తులుగా వ్యవహరిస్తున్నారని కేటీఆర్ ఆరోపించారు. వారు తమ వైఖరి మార్చుకోకపోతే భవిష్యత్తులో తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని హెచ్చరించారు. అక్రమ కేసులో అరెస్ట్ చేసిన బాల్క సుమన్‌ను ప్రభుత్వం తక్షణమే బేషరతుగా విడుదల చేయాలని బీఆర్ఎస్ పార్టీ తరఫున ఆయన డిమాండ్ చేశారు.

# రఫెల్ ఫైటర్ జెట్ ఒప్పందం...

## దేశీయ పరికరాలపై రాజ్‌నాథ్ సింగ్ కీలక సూచన

ఢిల్లీ: రఫెల్ ఫైటర్ జెట్‌లలో 50 శాతం దేశీయ తయారీ పరికరాలు ఉండేలా చూసుకోవాలని ఫ్రాన్స్‌ను కేంద్రమంత్రి రాజ్ నాథ్ సింగ్ కోరారు. ఫ్రాన్స్‌తో రఫెల్ యుద్ధ విమానాల ఒప్పందాన్ని భారత్ కుదుర్చుకోనుంది. ఈ నేపథ్యంలో రఫెల్ ఫైటర్ విమానాలలో భారత తయారీ పరికరాలు ఉండాలని కోరారు. ఇందులో భాగంగా ఆ దేశంతో వ్యూహాత్మక భాగస్వామ్యంలో కో-డిజైన్, కో-డెవలప్‌మెంట్, కో-ప్రొడక్షన్ వంటి అంశాలు చేర్చినట్లు తెలుస్తోంది. రూ.3.25 లక్షల కోట్ల అంచనాతో 114 రఫెల్ యుద్ధ విమానాల సరఫరాకు ఫ్రాన్స్‌తో ఒప్పందం కుదిరే అవకాశం ఉంది. ఈ నేపథ్యంలో రక్షణ మంత్రుల స్థాయి వార్షిక సమావేశం బెంగళూరులో జరిగింది. భారత్‌లో తయారీ గురించి రాజ్ నాథ్ సింగ్ చర్చించారు. అలాగే మేకిన్ ఇండియా పరికరాలు ఉండడం గురించి, భారతీయ కంపెనీలకు సాంకేతికత బదిలీ వంటి అంశాలపై మాట్లాడినట్లు తెలుస్తోంది.

# 200 కోట్ల మందికి వినోదం.. శ్రీలంక అధ్యక్షుడే అసలైన హీరో: పీసీబీ చీఫ్ ఆసక్తికర వ్యాఖ్యలు



ఢిల్లీ: టీ20 ప్రపంచకప్‌లో భాగంగా భారత్‌తో జరిగిన మ్యాచ్‌ను పాకిస్థాన్ దాదాపు బహిష్కరించే దశ నుంచి, ఆ మ్యాచ్ సజావుగా జరిగేలా చూడటంలో శ్రీలంక అధ్యక్షుడు అనుర కుమార దిస్సానాయకే కీలక పాత్ర పోషించారని పాకిస్థాన్ క్రికెట్ బోర్డ్ (పీసీబీ) చైర్మన్ మొహ్సిన్ నఖ్వీ వెల్లడించారు. దిస్సానాయకే "అసలైన హీరో" అని కొనియాడుతూ, ఆయన చొరవ వల్లే దాదాపు 200 కోట్ల మంది ఈ మ్యాచ్ చూసి ఆనందించారని అన్నారు. కొలంబోలో శ్రీలంక అధ్యక్షుడితో సమావేశమైన అనంతరం నఖ్వీ ఈ వ్యాఖ్యలు చేశారు. "భారత్‌తో మ్యాచ్ ఆడాలా? వద్దా? అనే దానిపై మాకు కొన్ని సమస్యలు ఉన్నాయి. నిర్ణయం 50-50గా ఉంది. కానీ, మా ప్రధాని షెహబాజ్ షరీఫ్‌కు మీ ఫోన్ కాల్ రాగానే, ఆయన నన్ను పిలిచి, ఇక సమస్య ఏమీ లేదని, కచ్చితంగా ఆడాలని చెప్పారు. మీ వల్లే మేం ఆ మ్యాచ్ ఆడాం" అని అధ్యక్షుడికి నఖ్వీ కృతజ్ఞతలు తెలిపారు. ఫిబ్రవరి 15న జరిగిన ఈ మ్యాచ్‌లో భారత్ 61 పరుగుల తేడాతో పాకిస్థాన్‌పై ఘన విజయం సాధించింది. తొలుత బ్యాటింగ్ చేసిన భారత్, ఓపెనర్ ఇషాన్ కిషన్ (40 బంతుల్లో 77 పరుగులు) మెరుపు ఇన్నింగ్స్ తోడవడంతో 20 ఓవర్లలో 175 పరుగులు చేసింది. అనంతరం లక్ష్య ఛేదనలో పాకిస్థాన్ 114 పరుగులకే కుప్పకూలింది. ఈ విజయంతో భారత్ వరుసగా మూడు గెలుపులు సాధించి సూపర్-8 దశకు అర్హత సాధించింది. మరోవైపు, ఈ ఓటమితో పాకిస్థాన్ సెమీస్ అవకాశాలు సంక్లిష్టంగా మారాయి. టోర్నీ నుంచి బంగ్లాదేశ్‌ను ఐసీసీ తప్పించడంతో, వారికి మద్దతుగా పాక్ ఈ మ్యాచ్‌ను బహిష్కరిస్తామని మొదట హెచ్చరించిన విషయం తెలిసిందే. అయితే, శ్రీలంక అధ్యక్షుడి దౌత్యపరమైన చొరవతో చివరి నిమిషంలో ఈ వివాదం సద్దుమణిగింది.

## విద్యార్థులు దాతల ద్వారా పొందే ఇటువంటి సౌకర్యాలను సద్వినియోగం చేసుకోవాలి.

గ్రామస్తులు మెరుగైన విద్యను అందించే ప్రభుత్వ పాఠశాలలో తమ పిల్లలను చేర్పించాలి.

"లయన్స్ క్లబ్ ఆఫ నల్గొండ-నోబుల్" ఆధ్వర్యంలో యరసానిగూడెం ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాల విద్యార్థులకు 25 వేల రూపాయల స్పోర్ట్స్ డ్రెస్ , షూస్ అందజేత.

కట్టంగూర్ మండల విద్యాధికారి అంబటి అంజయ్య .



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి. ఫిబ్రవరి 18 .(లోకల్ గైడ్)లయన్స్ క్లబ్ సేవలు ఎంతో గొప్పవి అని, ఈ సేవలను వినియోగించుకుని విద్యార్థులు అభ్యసనంలో రాణించాలని కట్టంగూర్ మండల విద్యాధికారి అంబటి అంజయ్య అన్నారు. బుధవారం




మండలంలోని యరసానిగూడెం ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాలలో "లయన్స్ క్లబ్ ఆఫ్ నల్గొండ-నోబుల్" వారి ఆధ్వర్యంలో విద్యార్థులకు 25 వేల రూపాయల విలువైన స్పోర్ట్స్ డ్రెస్ , షూస్ ను ఉచితంగా అందించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మండల విద్యాధికారి అంబటి అంజయ్య విద్యార్థులకు మెటీరియల్ ను పంపిణీ చేసి, మాట్లాడుతూ పేద విద్యార్థులు చదువుతున్న ప్రభుత్వ పాఠశాలలను లయన్స్ క్లబ్ ఆఫ్ నల్గొండ-నోబుల్ వారు దాతృత్వ సేవలకు ఎంపిక చేసుకోవడం సంతోషకరమని అన్నారు. విద్యార్థులు దాతల ద్వారా పొందే ఇటువంటి సౌకర్యాలను సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. క్లబ్ సభ్యులకు, దాతలకు ధన్యవాదాలు తెలిపారు. గ్రామస్థులు కూడా మెరుగైన విద్యను అందించే ప్రభుత్వ పాఠశాలల్లో తమ పిల్లలను చేర్పించాలని, ప్రభుత్వ పాఠశాలల్లో నమోదును పెంచాలని ఆయన కోరారు.పాఠశాల ప్రధానోపాధ్యాయులు చింత యాదగిరి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ఆకిటి శంకర్, లయన్స్ క్లబ్ ఆఫ్ నల్గొండ-నోబుల్ అధ్యక్షులు తంతెనపల్లి సైదులు, క్లబ్ సభ్యులు మరియు దాతలు ముప్పిడి మల్లయ్య, యాపాల బాషిరెడ్డి, మోహన్ రెడ్డి, కొమ్మనబోయిన మారయ్య, కర్ణాకర్ రెడ్డి, అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ కొరివి యాదమ్మ, ఉపాధ్యాయులు గాలి సంధ్యారాణి, బి.శ్రీనివాస్, తరాల పరమేశ్ యాదవ్, జానపాటి శంకర్, వార్డు సభ్యుడు రామచంద్రు, పులకరం నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ మహంకాళి శ్రీ శక్తి పీఠాన్ని, కూల్చివేయాలనే కుట్ర ఆపాలి.

విశ్వహిందూ పరిషత్ , బిజెపి రాష్ట్ర నాయకులు ఎర్రబెల్లి ప్రదీప్ రావు.....వెల్లడి




జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి18(లోకల్ గైడ్ న్యూస్):వరంగల్ తూర్పు నియోజకవర్గం లోని గోపాలస్వామి గుడి సమీపంలో గల శ్రీ మహంకాళి శ్రీ శక్తి పీఠాన్ని కూల్చివేయాలనే ప్రయత్నాలు హిందువుల మనోభావాలను తీవ్రంగా దెబ్బతీసే చర్యలని బిజెపి రాష్ట్ర నాయకులు వరంగల్ అర్బన్ కో-ఆపరేటివ్ బ్యాంక్ చైర్మన్ ఎర్రబెల్లి ప్రదీప్ రావు అన్నారు.శతాబ్దాలుగా భక్తుల విశ్వాసానికి కేంద్రబిందువుగా ఉన్న ఆలయాలపై ఇలాంటి చర్యలు ఏ విధంగానూ సమర్థించబోమని స్పష్టం చేశారు.హిందూ ఆలయాల జోలికి ఎవరు వచ్చినా,ఎంతటి వారు వచ్చినా ఊరుకునే పరిస్థితి లేదని ఆయన హెచ్చరించారు. ఆలయాన్ని కూల్చే ప్రయత్నాలు వెంటనే నిలిపివేయాలని, సంబంధిత అధికారులు ప్రజల మనోభావాలను గౌరవించి ఆలయ రక్షణకు తక్షణ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.ఈ అంశంలో అధికారులు పక్షపాత రహితంగా వ్యవహరించి, చట్టపరమైన రక్షణ కల్పించకపోతే హిందూ సమాజం పెద్ద ఎత్తున ఆందోళనకు దిగాల్సి వస్తుందని ప్రదీప్ రావు హెచ్చరించారు. శాంతి భద్రతలకు భంగం కలగకుండా ముందస్తు చర్యలు తీసుకోవడం అధికారుల బాధ్యత అని పేర్కొన్నారు.హిందూ ధార్మిక కట్టడాల పరిరక్షణ ప్రతి ప్రభుత్వపు ప్రాథమిక బాధ్యత అని, భక్తుల విశ్వాసాలపై ఎవరైనా దాడి చేస్తే సహించబోమని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ



బస్వరాజు సారయ్య ,కరాటే ప్రభాకర్,నల్లగొండ రమేష్,25 డివిజన్ బస్వరాజు శ్రీమాన్ కుమార్, విశ్వహిందూ పరిషత్,బిజెపి ఆధ్వర్యంలో మహంకాళి దేవస్థానం రక్షణ కొరకు బిజెపి జిల్లా అధ్యక్షులు గంటా రవికుమార్, బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రత్నం సతీష్ , విశ్వహిందూ పరిషత్ వరంగల్ తాళ్లపల్లి రమేష్ గౌడ్, బిజెపి సీనియర్ నాయకులు మడిపెల్లి నాగరాజు గౌడ్, సతీష్ కట్టర్, తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ షిర్డి సాయినాథ, మార్కండేయ స్వామి, సంతాన నాగదేవత అమ్మవారి

-ఆలయ నిర్మాణ దాతలు రాగం నాగేందర్ యాదవ్ దంపతుల ఆధ్వర్యంలో

-పునః ప్రతిష్ఠ మహోత్సవం 18 నుంచి 20శ్రీ షిర్డి




శేరిలింగంపల్లి, (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ): రంగారెడ్డి జిల్లా శేరిలింగంపల్లి రాజీవ్ గృహకల్ప, బ్లాక్ నెంబర్ 82 ఎదురుగా ఉన్న శ్రీ షిర్డి సాయినాథ, మార్కండేయ స్వామి, సంతాన నాగదేవత అమ్మవారి ఆలయంలో పునః ప్రతిష్ఠ మహోత్సవం ఫిబ్రవరి 18 నుండి 20, 2026 వరకు అంగరంగ వైభవంగా నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ తెలిపింది. ఈ మహోత్సవాలు శ్రీశ్రీశ్రీ పరమహంస పరివ్రాజక మాధవానంద సరస్వతీ స్వామి వారి ప్రత్యక్ష పర్యవేక్షణలో జరుగనున్నాయి. ఆలయ నిర్మాణ దాతలు రాగం సుజాత యాదవ్ (పూర్వ రాష్ట్ర సోషల్ వెల్ఫేర్ బోర్డ్ చైర్‌పర్సన్, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్, తెలంగాణ) రాగం నాగేందర్ యాదవ్ కార్పొరేటర్, శేరిలింగంపల్లి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాలు నిర్వహించనున్నాయి. ఫిబ్రవరి 18న గణపతి పూజ, గోపూజ, అంకురార్పణ, అగ్ని ప్రతిష్ఠ, కలశ స్థాపన తదితర కార్యక్రమాలు నిర్వహించను న్నట్లు. ఫిబ్రవరి 19న మహా చండీ హోమం,108 కలశాలతో మహా స్నపనం, వివిధ హోమాలు, సామూహిక కుంకుమార్చనలు జరుగుతాయి. ఫిబ్రవరి 20న ఉదయం 10:34 గంటలకు ఉత్తరాభాద్ర నక్షత్రయుక్త మేష లగ్న సుముహూర్తంలో దేవతల యంత్ర, విగ్రహ, శిఖర ప్రతిష్ఠ కార్యక్రమం నిర్వహించనున్నట్లు ఇరువాకులు తెలియజేశారు. అనంతరం పూర్ణాహుతి, మహదాశీర్వచనాలు, తీర్థ ప్రసాద వితరణ, అన్నదాన కార్యక్రమం ఉంటుంది. ఈ కార్యక్రమాలు బ్రహ్మశ్రీ జోషి రాఘవేంద్ర శర్మ, బ్రహ్మశ్రీ మల్లంపల్లి పవన్ కుమార్ శర్మల ఆధ్వర్యంలో జరుగనున్నాయి. ఈ దైవ కార్యక్రమంలో భక్తులందరూ పాల్గొని భగవంతుని కృపకు పాత్రులు కావాలని ఆలయ కమిటీ కోరింది.

## తెలంగాణ జాతి పిత, తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు పుట్టినరోజు సందర్భంగా

-చందానగర్‌లో ఘనంగా వేడుకలు..పార్ నంది శ్రీకాంత్



శేరిలింగంపల్లి, (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ): తెలంగాణ జాతి పితగా ప్రజలు గౌరవించే, సాధ్యం కాదన్న తెలంగాణ రాష్ట్రాన్ని సాధించి సుసాధ్యం చేసిన తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు పుట్టినరోజు సందర్భంగా చందానగర్ డివిజన్‌లో ఘనంగా వేడుకలు నిర్వహించారు. చందానగర్ సీనియర్ నాయకులు పార్ నంది శ్రీకాంత్ ఆధ్వర్యంలో కేక్ కటింగ్ కార్యక్రమం నిర్వహించడంతో పాటు చిన్నారుల మధ్య సంతోషకర వాతావరణంలో వేడుకలు జరిపారు. నాయకులు తెలంగాణ ఆవిర్భావంలో కెసిఆర్ పాత్రను స్మరించుకుంటూ ఆయన సేవలను కొనియాడారు. వేడుకలు ఉత్సాహభరితంగా సాగగా నాయకులు తెలంగాణ అభివృద్ధి దిశగా మరింత కృషి చేయాలని సంకల్పం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మల్లేష్ యాదవ్, దొంతి చిన్న, ఎండీ అఫ్సర్, ఎండీ ముజైద్, సూర్యకుమార్, రవితేజ, మనోహర్ రెడ్డి, ఎండీ షరీఫ్, పి రాహుల్, చెన్నయ్య, రాము, గిరి, కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

## పూరీ తీరాన తెలంగాణ జాతిపిత కేసీఆర్ జన్మదిన వేడుకలు

-ఒడిశాలో కేసీఆర్ సైకత శిల్పం ఏర్పాటు

-పర్యాటకులను ఆకట్టుకుంటున్న కళాఖండం.. చిర్ర రవీందర్ యాదవ్




శేరిలింగంపల్లి, (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ): భారత రాష్ట్ర సమితి (బీఆర్ఎస్) అధినేత, తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు జన్మదినాన్ని పురస్కరించుకుని ఒడిశా రాష్ట్రంలోని పూరి సముద్ర తీరంలో ప్రత్యేక సైకత శిల్పాన్ని ఏర్పాటు చేశారు. శేరిలింగంపల్లికి చెందిన తెలంగాణ ఉద్యమకారుడు, బీఆర్ఎస్ సీనియర్ నేత చిర్రా రవీందర్ యాదవ్ ఆధ్వర్యంలో ఈ సైకత శిల్పం రూపొందించా రు. ఈ శిల్పంలో "హి డిమాండ్ -ఈ బిల్డ్-తెలంగాణ వాస్ బర్న్-ఏ ప్రామిస్ ఫుల్ ఫీల్డ్ అనే సందేశంతో పాటు తెలంగాణ రాష్ట్ర ప్రదాత, బంగారు తెలంగాణ నిర్మాత, జన హృదయ నేత, కారణజన్ముడు, తెలంగాణ తొలి ముఖ్యమంత్రి అనే వాక్యాలను చెక్కించారు. అదేవిధంగా తెలంగాణ జాతిపిత కేసీఆర్ అనే సందేశాన్ని స్పష్టంగా ప్రతిబింబించేలా రూపకల్పన చేశారు. ఈ సందర్భంగా చిర్రా రవీందర్ యాదవ్ మాట్లాడుతూ..తెలంగాణ రాష్ట్ర సాధనలో కేసీఆర్ కృషి చిరస్మరణీయమని అన్నారు. తెలంగాణను సాధించి అభివృద్ధి దిశగా నడిపించిన ఘనత ఆయనకే దక్కుతుందని పేర్కొన్నారు. కేసీఆర్ ఆయురారోగ్యాలతో దీర్ఘాయుష్షుతో ఉండాలని ఆకాంక్షిస్తూ జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. పూరీ సముద్ర తీరాన ఏర్పాటు చేసిన ఈ సైకత శిల్పం పర్యాటకులను విశేషంగా ఆకట్టుకుంటోంది. టూరిస్టులు శిల్పం వద్ద ఫోటోలు దిగుతూ కేసీఆర్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలియ జేస్తున్నారు.

## రాష్ట్ర బీసీ ఐక్యవేదిక అధ్యక్షులు బేరి రామచంద్ర యాదవ్

-దంపతులకు వివాహ వార్షికోత్సవ శుభాకాంక్షలు-తెలిపిన..హరికృష్ణ చారి



శేరిలింగంపల్లి, (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ): తెలంగాణ రాష్ట్ర బీసీ ఐక్యవేదిక అధ్యక్షులు బేరి రామచంద్ర యాదవ్ దంపతుల వివాహ వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని ఆర్గనైజింగ్ సెక్రెటరీ హరికృష్ణ చారి తన మిత్రబృందంతో కలిసి మర్యాదపూర్వకంగా శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా బేరి రామచంద్ర యాదవ్ ని శాలువాతో, పూల దండలతో సత్కరించారు. ఈ సందర్భంగా హరికృష్ణ చారి మాట్లాడుతూ.. ఆయురారోగ్యాలతో అష్టైశ్వర్యాలతో కుటుంబ సమేతంగా సుఖసంతోషా లతో జీవించాలని భగవంతుని ప్రార్థిస్తూ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో హరికృష్ణ చారి తో పాటు మనోజ్ కుమార్, రాధాకృష్ణ, గోపికృష్ణ, భాను ప్రకాష్, తదితరులు పాల్గొన్నారు.

## చందానగర్ డివిజన్ అభివృద్ధి కోసం సేవా దృక్పథంతో

-ప్రజాసేవ చేసేందుకు ముందుకు వస్తున్న..పార్ నంది శ్రీకాంత్



శేరిలింగంపల్లి, (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ): శేరిలింగంపల్లి నియోజకవర్గం లోని చందానగర్ డివిజన్ ను అభివృద్ధి లక్ష్యంగా ప్రజలకు నిస్వార్థ సేవ చేయాలనే సంకల్పంతో స్థానిక బిల్డర్, సేవా దృక్పథం కలిగిన బిఆర్ఎస్ సీనియర్ నాయకుడు పార్ నంది శ్రీకాంత్ చందానగర్ డివిజన్ కార్పొరేటర్ అభ్యర్థిగా ప్రజల ముందుకు వస్తున్నారు. ఈ ప్రాంత అభివృద్ధి, మౌలిక వసతుల విస్తరణ, కాలనీలలో రోడ్లు, డ్రైనేజ్ సమస్యల పరిష్కారం, తాగునీటి సరఫరా మెరుగుదల, పారిశుధ్య నిర్వహణ, వీధి దీపాల ఏర్పాటు వంటి అంశాలను ప్రధాన లక్ష్యాలుగా తీసుకొని ముందుకు సాగుతానని పార్ నంది శ్రీకాంత్ తెలిపారు. ముఖ్యంగా యువతకు ఉపాధి అవకాశాలు, మహిళల స్వయం ఉపాధి సంఘాలకు ప్రోత్సాహం, వృద్ధులకు సంక్షేమ పథకాల అమలు, ప్రభుత్వ పథకాలు అర్హులందరికీ చేరేలా కృషి చేయడం తన ప్రాధాన్యతగా ఉంటుందని వెల్లడించారు. ఇప్పటికే అనేక సేవా కార్యక్రమాలలో చురుకుగా పాల్గొంటూ, పేదలకు ఆహార పంపిణీ, విద్యార్థులకు విద్యా సహాయం, వైద్య శిబిరాల నిర్వహణ వంటి కార్యక్రమాలు చేపట్టిన అనుభవం తనకు ఉందని ఆయన పేర్కొన్నారు. ప్రజల సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకొని, సమయానికి స్పందించే ప్రజా ప్రతినిధిగా ఉండాలని సంకల్పంతో ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. చందానగర్ డివిజన్‌ను ఆదర్శ డివిజన్‌గా తీర్చిదిద్దేందుకు అందరి సహకారం అవసరమని, రాబోయే ఎన్నికలలో తనకు ఆశీర్వాదం అందించాలని పార్ నంది శ్రీకాంత్ ప్రజలను వినమ్రంగా కోరుతున్నారు. "ప్రజలే నా బలం..అభివృద్ధే నా లక్ష్యం" అనే నినాదంతో ప్రజాసేవకు అంకితభావంతో ముందుకు సాగుతానని ఆయన స్పష్టం చేశారు.

## నల్లగండ్ల డివిజన్‌లో గృహ ప్రవేశ వేడుకకు హాజరైన

-కాంగ్రెస్ నాయకులు పల్లపు సురేందర్



శేరిలింగంపల్లి, (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ): నల్లగండ్ల డివిజన్ కేశవ నగర్ వాసి మర్ల తిరుపతి నూతన గృహ ప్రవేశ మహోత్సవానికి నల్లగండ్ల డివిజన్ కాంగ్రెస్ నాయకులు పల్లపు సురేందర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన తిరుపతి వారి కుటుంబ సభ్యులను హృదయపూర్వకంగా అభినందిస్తూ, వారి కొత్త ఇంటిలో సుఖశాంతులు, ఐశ్వర్యం, ఆనందం ఎల్లప్పుడూ నెలకొనాలని ఆకాంక్షించారు. అనంతరం స్థానిక ప్రజలతో మమేకమై వారి సమస్యలు, అవసరాలను అడిగి తెలుసుకున్నారు. ప్రజల సంక్షేమమే తమ లక్ష్యమని పేర్కొంటూ, ఎల్లప్పుడూ ప్రజలకు అందుబాటులో ఉండి వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, కార్యకర్తలు, కాలనీ వాసులు, తదితరులు పాల్గొన్నారు.

## మక్త మహబూబ్‌పేట్ డివిజన్ నుండి కార్పొరేటర్ గా అవకాశం కల్పించాలి

-బిఆర్ఎస్ నేత కలిదిండి రోజా కెటీఆర్ కు విజ్ఞప్తి



శేరిలింగంపల్లి, (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ): మియాపూర్ ప్రాంతానికి చెందిన 108 మియాపూర్ డివిజన్ మహిళా అధ్యక్షురాలు కలిదిండి రోజా కొత్తగా ఏర్పడిన మక్త మహబూబ్‌పేట్ డివిజన్ నుండి కార్పొరేటర్‌గా అవకాశం కల్పించాలని బిఆర్ఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి, ఎమ్మెల్యే కేటిఆర్ కు విజ్ఞప్తి చేశారు. గత 32 సంవత్సరాలుగా మియాపూర్ ప్రాంతంలో నివసిస్తూ సామాజిక సేవా కార్యక్రమాలలో చురుకుగా పాల్గొంటున్న రోజా, మహిళా సంఘటనలు, సేవా కార్యక్రమాలు, పేదలకు సహాయం, యువతకు మార్గనిర్దేశం వంటి అనేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రస్తుతం 108 మియాపూర్ డివిజన్ మహిళా అధ్యక్షురాలిగా బాధ్యతలు నిర్వర్తిస్తూ ప్రజల సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకు వెళ్లడంలో ముందుండు పనిచేస్తున్నాను అని ఆమె పేర్కొన్నారు. బిఎస్‌సి విద్యను బేగంపేట్ ఉమెన్స్ కాలేజీలో పూర్తి చేసి, ఉస్మానియా యూనివర్సిటీ పరిధిలో మెడికల్ ట్రాన్స్‌క్రిప్షన్ అభ్యసించిన రోజా, వ్యాపార రంగంలో కొనసాగుతూ సామాజిక సేవను ప్రవృత్తిగా ఎంచుకున్నట్లు తెలిపారు. మియాపూర్, శేరిలింగంపల్లి పరిధిలో ప్రజలతో సన్నిహిత సంబంధాలు కలిగి, స్థానిక సమస్యలపై అవగాహనతో పనిచేస్తున్నానని వెల్లడించారు. మక్త మహబూబ్‌పేట్ డివిజన్ అభివృద్ధి, మహిళల సాధికారత, యువత ఉపాధి అవకాశాలు, మౌలిక సదుపాయాల మెరుగుదల లక్ష్యంగా పనిచేసే సంకల్పంతో కార్పొరేటర్ పదవికి అవకాశం ఇవ్వాలని ఆమె కోరారు. ఆదర్శ నేత, ప్రజావేతగా పేరుపొందిన నాయకత్వం నా సేవలను గుర్తించి తగిన స్థానం కల్పిస్తారని ఆశిస్తున్నాను అని కలిదిండి రోజా విజ్ఞప్తి చేశారు.మియాపూర్ ప్రాంతంలో సామాజిక సేవలో తనకున్న అనుభవాన్ని దృష్టిలో ఉంచుకొని పార్టీ నాయకత్వం తగిన నిర్ణయం తీసుకుంటుంద నే విశ్వాసాన్ని ఆమె వ్యక్తం చేశారు.

## ఏదులాపురం నూతన చైర్మన్ వైస్ చైర్మన్ లను అభినందించిన కేకేసి నాయకులు



పాలేరు :లోకల్ గైడ్ : నూతనంగా ఏర్పాటైన ఎదులాపురం మున్సిపాలిటీ నూతన చైర్మన్గా ఎన్నికైన పోకబత్తిని అనిత, వైస్ చైర్మన్ తమ్మినేని నవీన్ కౌన్సిలర్ తమ్మినేని మంగతాయి అఖిలభారత అసంఘటిత కార్మికుల ఉద్యోగుల కాంగ్రెస్( కేకేసి ) ఆధ్వర్యంలో మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి అభినందనలు తెలియజేయడం జరిగింది పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఆశీస్సులు సహకారంతో ఏదులాపురం మున్సిపాలిటీని మరింత అభివృద్ధి కృషి చేయాలని వారు కోరారు ఈ కార్యక్రమంలో కేకేసి జిల్లా అధ్యక్షులు సిహెచ్ విప్లవ కుమార్ పటేల్ జిల్లా ఉపాధ్యక్షులు జంగిపల్లి ప్రసాద్ జిల్లా నాయకులు విజయ వర్మ ఆటో యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం డి గాయాజ్ భాషా జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ ఏ ప్రభాకర్ నగర వర్కింగ్ ప్రెసిడెంట్ మెరుగు వెంకట్ నాయుడు, నగర ఆర్గనైజింగ్ సెక్రటరీ సిహెచ్ రాజు నాగేంద్రబాబు నగర ఉపాధ్యక్షులు వీర గౌడ్ వేణు యాదవ్ ఎస్ పవన్ కుమార్, ముకుందర్,జానీ,తదితరులు పాల్గొన్నారు

## గుండ్లపల్లి శ్యాంసుందర్రావు సంతాప సభలో పాల్గొన్న తెలంగాణబ్రాహ్మణ సంఘ సమైక్య రాష్ట్ర అధ్యక్షులు పోచంపల్లి రమణారావు....



నల్లగొండ జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 18 (లోకల్ గైడ్) గుండ్లపల్లి శ్యాంసుందర్రావు సంతాప సభలో పాల్గొన్న తెలంగాణ బ్రాహ్మణ సంఘ సమైక్య రాష్ట్ర అధ్యక్షులు పోచంపల్లి రమణారావు వారి మరణానికి నివాళులు అర్పించారు. రాష్ట్ర ఉపాధ్యక్షులు దేవులపల్లి రంగారావు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కాణాల శ్యామసుందర్రావు రాష్ట్ర ఉప కోశాధికారి గుడా రాజేశ్వరరావు, సహాయ కార్యదర్శి దేవులపల్లి అశోక్ కుమార్, రాష్ట్ర ఈసీ మెంబరచకిలంనరసింహారావుభువనగిరి నుంచి వచ్చిన జిల్లా ప్రధాన కార్యదర్శి దానంరామేశ్వరరావు, కే. భాస్కరరావు, పాలెంరామకృష్ణారావు, పంతంగి రంగారావు, పంతంగి విట్టల్ రావు గుండ్లపల్లి రాకేష్, సిరి ప్రగడ పట్టాభి రామారావు, మడుపు లక్ష్మణ్ తదితర బ్రాహ్మణ సంఘం నాయకులు వివిధ బ్రాహ్మణ సంఘాల నాయకులు పాల్గొని నివాళులు అర్పించారు.

## ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతి ఉత్సవాలకు

-హృదయపూర్వక అందరికీ ఆహ్వానం..గుండె గణేష్ ముదిరాజ్



శేరిలింగంపల్లి, (లోకల్ గైడ్ వెస్ట్ జోన్ స్టాఫ్ రిపోర్టర్ కృష్ణ): మియాపూర్ డివిజన్‌లో హైందవ స్వరాజ్య స్థాపకుడు, పరాక్రమశాలి మహావీరుడు ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. వీరత్వం, ధైర్యం, దేశభక్తికి ప్రతీకగా నిలిచిన మహాను భావుడు ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతి సందర్భంగా ఆయనకు ఘన నివాళులు అర్పించనున్నారు. ఈ సందర్భంగా ప్రత్యేక కార్యక్రమాలు, పుష్పాంజలి కార్యక్రమం నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలియజేశారు. ఈ జయంతి వేడుకలు 2026 ఫిబ్రవరి 19న ఉదయం 10.00 గంటల నుండి మియాపూర్ న్యూ కాలనీ శివాలయం వద్ద నుండి ప్రారంభమవుతాయి. కార్యక్రమానికి ప్రాంతీయ ప్రజలు, యువత, అభిమానులు తమ కుటుంబ సభ్యులు, స్నేహితులతో సహా విచ్చేసి కార్యక్రమాన్ని విజయవంతం చేయవలసింది గా నిర్వాహకులు కోరారు. ఈ కార్యక్రమానికి ఆహ్వానం పలికిన గుండె గణేష్ ముదిరాజ్, బీజేపీ సీనియర్ నాయకుడు, మియాపూర్ డివిజన్, శేరిలింగంపల్లి నియోజకవర్గం, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని మహానుభావుడికి నివాళులు అర్పించాలని పిలుపునిచ్చారు.

## ఈ నెల25న రేషన్ బియ్యం వేలం

నారాయణపేట ఫిబ్రవరి 18 :(లోకల్ గైడ్ : నారాయణపేట జిల్లాలో అక్రమంగా రవాణా చేస్తూ పట్టుబడిన రేషన్ బియ్యాన్ని ఈ నెల 25న వేలం వేయను న్నట్లు జిల్లా పౌర సరఫరా అధికారి బాల్ రాజ్ మంగళ వారం ఒక ప్రకటనలో తెలిపారు. మొత్తం 644.67 క్వింటాళ్ల బియ్యాన్ని వేలం వేస్తున్నట్లు తెలిపారు. టెండర్ దారులు ఈనెల 18 నుంచి 21తేది లోపు రూ. 25ల డీడీ చెల్లించి పాల్గొనాలని సూచించారు.

## పేట 5వ బిజెపి చైర్ పర్సన్ గా కొండా శ్వేత సత్యయాదవ్

తొలి బిజెపి వైఎస్ చైర్ పర్సన్ గా మంజుల జి ఆర్ రెడ్డి



నారాయణపేట ఫిబ్రవరి 18(లోకల్ గైడ్ : నారాయణపేట మున్సిపాలిటీలో ఇప్పటి వరకు బిజెపి నుంచి 5మంది చైర్మెన్ లు గెలిచారు.మొదటి సారిగా బిజెపి నుంచి లలితబాయి నామాజీ విజయం సాధించడమే కాకుండా మున్సిపాలిటీకి తొలి మహిళా చైర్ పర్సన్ గా రికార్డు సృష్టించారు.ఆ తరువాత గడ్డం సాయిబన్న రెండవ చైర్మెన్ గా పాలించారు.ఆయన తరువాత రాంచందర్ సాఖరే మూడవ చైన్ గా విజయం సాధించారు.ఆతరువాత అనసూయ విజయం సాధించి రెండవ బిజెపి మున్సిపల్ చైర్ పర్సన్ గా నిలిచారు.అయితే ఆమె గెలిచిన రెండేళ్ల



తర్వాత బి ఆర్ ఎస్ లో చేరారు.ఆతర్వాత జరిగిన ఎన్నికల్లో అనసూయ తిరిగి బి ఆర్ ఎస్ నుంచి మున్సిపల్ చైర్ పర్సన్ గా విజయం సాధించారు.తాజా గా జరిగిన మున్సిపాలిటీ ఎన్నికల్లో తిరిగి బిజెపి మున్సిపాలిటీ చైర్మన్,వైస్ చైర్మన్ పదవులను దక్కించుకుంది.ఈ ఎన్నికల్లో బిజెపి నుంచి కొండా శ్వేత సత్యయాదవ్ చైర్ పర్సన్ గా విజయం సాధించి బిజెపి నుంచి 5వ చైర్ పర్సన్ గా అలాగే మున్సిపాలిటీకి 5వ మహిళా చైర్ పర్సన్ గా బిజెపి నుంచి 3 వ మున్సిపాలిటీ మహిళా చైర్ పర్సన్ గా నిలిచారు.అలాగే వైఎస్ చైర్ పర్సన్ గా ఎన్ .మంజుల జి ఆర్ రెడ్డి విజయం సాధించి మున్సిపాలిటీ తొలి మహిళా వైఎస్ చైర్ పర్సన్ గా రికార్డు సృష్టించారు. మున్సిపాలిటీ ఏర్పడి నప్పటి నుంచి ఇప్పటి వరకు కాంగ్రెస్ నుంచి 7 మంది చైర్మన్లు గా విజయం సాధించారు.అందులో రాంచందర్ రావు కల్యాణి,డి.బి.కల్యాణి,రాజమల్లయ్య,బండారు సాయిబన్న,సీతారామారావు, జొన్నల సత్యమ్మ ,శశికళ గెలిచి పాలించారు.అయితే జొన్నల సత్యమ్మ చివరలో టీడీపీలో చేరారు.ఆతరువాత బిజెపి నుంచి గెలిచిన అనసూయ చివరలో బి ఆర్ ఎస్ లో చేరారు.ఆ తరువాత గెలిచిన ఎన్నికల్లో అనసూయ బి ఆర్ ఎస్ నుంచి గెలిచి పూర్తి కాలం పాలించారు.వారంతా ఇప్పటి వరకు పరిపాలనలో తమకంటూ ఒక ముద్ర వేసుకున్నారు.ప్రస్తుతం బిజెపి నుంచి విజయం సాధించిన మున్సిపల్ చైర్ పర్సన్ కొండా శ్వేత సత్యయాదవ్, వైస్ చైర్ పర్సన్ గా గెలిచిన మంజుల జి ఆర్ రెడ్డి లపై పట్టణ ప్రజలు కొండంత ఆశ పెట్టుకున్నారు.మరి వీరి పాలనా ముద్ర ఎలా ఉంటుందో వేచి చూడాలి

## జిల్లా వ్యాప్తంగా బాల్య వివా హాల పై అవగాహన యాత్ర

ప్రచార రథాన్ని ప్రారంభించిన రాజేందర్




నారాయణపేట ఫిబ్రవరి 18(లోకల్ గైడ్ : నారాయణపేట వ్యాప్తంగా బాల్య వివాహాల పై అవగాహన కల్పిస్తున్నట్లు జిల్లా సంక్షేమ అధికారి రాజేందర్ గౌడ్ అన్నారు. బుధవారం కలెక్టర్ ఆఫీస్ ప్రాంగణంలో ఆయన జెండా ఊపి జస్ట్ ఫర్ రైట్స్ విజన్ సంస్థ వందరోజుల ప్రచార రథాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వెనుక బడిన నారాయణపేట ప్రాంతంలో బాల్య వివాహాల నిర్మూలన కోసం విజన్ సంస్థ ఆధ్వర్యంలో వంద రోజులు జిల్లాలో ఉన్న 13 మండలా ల్లో ప్రతి గ్రామానికి వెళ్లి బాల ల హక్కుల పైన అవగాహన కల్పిస్తారన్నారు.బాల్య వివా హాల నిర్మూలన కోసం విజన్ సంస్థ పాటు పడుతుందని తెలిపారు.బాల్య వివాహ రహిత నిర్మూలన జిల్లాగా నారాయణపేట జిల్లాను చేయడంలో ప్రతి ఒక్కరు భాగస్వాములు అవ్వాలి కోరారు. 18 సంవత్సరాల లోపు ఉన్న బాల, బాలికలకు ఎలాంటి సమస్యలు ఉన్న 1098 కు కాల్ చేసి తెలియజే యాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో చైల్డ్ వెల్ఫేర్ కమిటీ చైర్ పర్సన్ అశోక్ శ్యామల యాదయ్య , డి సి పి ఓ కరిష్మా మేడం మరియు విజన్ సమస్త జిల్లా కోఆర్డి నేటర్ రవికుమార్ చైల్డ్ హెల్ప్ లైన్ జిల్లా కోఆర్డినేటర్ నర్సిం లు, మహిళా సాధికారత విభాగం అధికారి నర్సింలు, సఖి సిఏ క్రాంతి రేఖ అధికారులు పాల్గొన్నారు.

## ప్రవేట్ విద్యాసంస్థలు సమాజ అభివృద్ధిలో కీలకపాత్ర పోషిస్తున్నాయి.

విద్యారంగంలో ట్రస్మా చేస్తున్న సేవలకు అభినందనలు.

భవిష్యత్తులో కూడా విద్యా ప్రమాణాలను మరింత మెరుగుపరచాలి.

రాష్ట్ర రోడ్డు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి.



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి .ఫిబ్రవరి 18.( లోకల్ గైడ్)ప్రవేట్ విద్యాసంస్థలు సమాజాభివృద్ధిలో కీలకపాత్ర పోషిస్తున్నాయని రాష్ట్ర రోడ్డు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు. ట్రస్మా జిల్లా కమిటీ ఆధ్వర్యంలో రూపొందించిన క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమం బుధవారం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర రోడ్లు, భవనాలు సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ముఖ్య అతిధులుగా హాజరై ఆయన చేతుల మీదుగా 20 26 క్యాలెండర్ ను ఆవిష్కరించారు .ఈ సందర్భంగా మంత్రి వెంకట్ రెడ్డి మాట్లాడుతూ, ప్రైవేట్ విద్యాసంస్థలు సమాజ అభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తున్నాయని పేర్కొన్నారు. విద్యా రంగంలో ట్రస్మా చేస్తున్న సేవలను అభినందిస్తూ, భవిష్యత్తులో కూడా విద్యా ప్రమాణాలను మరింత మెరుగుపరచాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సంఘం రాష్ట్ర నాయకులు కొలనుపాక రవికుమార్ , ట్రస్మా జిల్లా అధ్యక్షులు గాదె రవీందర్ రెడ్డి ,జిల్లా జనరల్ సెక్రటరీ అలుగుబెల్లి శ్యామ్ సుందర్ రెడ్డి ,అమరేందర్ రెడ్డి,జయరాజ్ శ్రీపతి శ్రీనివాస్ పోలోజు నాగేందర్,మాసిన జానారెడ్డి,సత్యశ్రీ,బిజ్జు జోసెఫ్,ఫయాజ్, చర్లపల్లి గణేష్, వెంకట్ రెడ్డి,లింగయ్య,వేణు, హూరీన్ సుల్తానా తదితరులు పాల్గొన్నారు.



## మాగనూర్ లో అక్రమ మద్యం పట్టివేతబిఒకరి అరెస్ట్



నారాయణపేట ఫిబ్రవరి 28(లోకల్ గైడ్ : మాగనూర్ మండల కేంద్రంలో బుధవారం సి ఐ.అనంతయ్య ఆధ్వర్యంలో నిర్వహించిన దాడులలో అక్రమ మద్యం పట్టుకుని కేసు నమోదు చేసి నిదితుడిని అరెస్ట్ చేశారు.ఉదయం 6.30 గంటలకుమాగనూరు గ్రామంలోని మేఘన కిరాణా దుకాణంలో సోదలు నిర్వహించారు, ఈ సోదలలో, 90 మిల్లీలీటర్ల చొప్పున ఉన్న ఒరిజినల్ చాయిస్ మద్యం టెట్రా ప్యాకె ట్లు మొత్తం 71ప్యాకెట్లు 6.39 లీటర్లుస్వాధీనం చేసుకొన్నారు. ఈ మద్యం మాగనూరు కి చెందిన పూర్ర వాబయ్య కు సంబదించి నదిగా గుర్తించి,అతడిని అరెస్ట్ చేసి కేసు నమోదు చేయడం జరిగిందని సి ఐ తెలిపారు. మద్యం కర్ణాటక రాష్టానికి కంబంధించిందనీ చెప్పారు.ఈ దాడిలో సీఐ అనంతయ్య పర్యవేక్షణలో ఎస్సై శిరీష , ట్రైనీ ఎస్సై నేహ , కానిస్టేబుళ్లు కృష్ణవేణి ,సురేష్ పాల్గొ న్నారు.

## శివాజీ జయంతి వేడుకలు శాంతియుతంగా నిర్వహించుకోవాలి

పటిష్ట బందోబస్తు ముందే అనుమతి పొందాలి జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్



నారాయణపేట ఫిబ్రవరి 18:(లోకల్ గైడ్ : శివాజీ జయంతి సందర్భంగా నారాయణపేట జిల్లా పరిధి లో మొత్తం 54 శోభయా త్రలు, బైక్ ర్యాలీలు నిర్వహిం చనున్న నేపథ్యంలో పటిష్ట పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేసినట్లు జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ ఒక ప్రకటనలో తెలిపారు.శివాజీ జయంతి శోభాయాత్ర, బైక్ ర్యాలీలకు ముందుగా పోలీసుల అనుమతి తప్పనిసరి అని, ర్యాలీ నిర్వహించే సమయం లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పటిష్ట పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగిం దని తెలిపారు. నూతన శివాజీ విగ్రహాలను ప్రతిష్టించా లంటే తప్పనిసరిగా పరిమి షన్ తీసుకోవాలని అందుకు నిర్వాహకులు, ఆర్గనైజర్లు బాధ్యతగా వ్యవహరించాలని తెలిపారు.ర్యాలీలు నిర్వహిం చే సమయంలో ట్రాఫిక్‌కు అంతరాయం కలగకుండా ట్రాఫిక్ డైవర్షన్ చేయడం జరుగుతుందని అందుకు నిర్వాహకులు సమయపా లన తప్పకుండా పాటించా లని సూచించారు. శోభయా త్ర నిర్వహించే సమయంలో డీజేలు, అధిక శబ్ద పరిక రాలు, లేజర్ లైట్లు వినియో గించరాదని స్పష్టం చేశారు. అశాంతి కలిగించే నినాదాలు, ప్రవర్తన చేయరాదని, మహి ళలు, పిల్లలు, వృద్ధులకు ఇబ్బంది కలగకుండా జాగ్ర త్తలు తీసుకోవాలని సూచించారు.మద్యం సేవించి ర్యాలీలో పాల్గొనడం నిషేధ మని, అనుమానాస్పద వ్యక్తులు లేదా వస్తువులు కనిపిస్తే వెంటనే లోకల్ పోలీసులకు లెడ్ డయల్ 100 కి సమాచారం ఇవ్వాల ని కోరారు. నిబంధనలు ఉల్లంఘించిన వారిపై చట్ట రీత్యా కఠిన చర్యలు తీసు కుంటామని హెచ్చరించారు. సోషల్ మీడియాలో ఇతరు లను కించపరిచే విధంగా పోస్టులు చేయరాదని, అలాంటి వారిపై చట్టపకరం కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఎస్పీ హెచ్చ రించారు.శాంతియుత వాతా వరణంలో ఉత్సవాలు నిర్వ హించేందుకు నిర్వాహకులు పోలీసులకు పూర్తి సహకారం అందించాలని ఎస్పీ కోరారు.

## ఉపాధ్యాయులై ఆకట్టుకున్న విద్యార్థులు




నారాయణపేట ఫిబ్రవరి 18:(లోకల్ గైడ్ :నారాయణపేట మండలం జాజాపూర్ ఉన్నత పాఠశాలలో బుధవారం ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవం జరుపుకు న్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఉపాధ్యాయులుగా వ్యవ హరించి విశేషంగా ఆక ట్టుకున్నారు. విద్యార్థులు అన్ని సబ్జెక్టులో చక్కగా బోధించడం జరిగింది.ఈ కార్యక్రమంలో మొత్తము 25 మంది విద్యార్థులు ఉపాధ్యా యులుగా వ్యవహరించారు. ఎమ్మెల్యే గా లావణ్య జిల్లా కలెక్టర్ గా కృష్ణవేణి,జిల్లా విద్యాశాఖ అధికారి గా ఆది త్య ,మండల విద్యాధి కారిగా రాఘవేణి, ఉపాధ్యాయు లుగా భారతి అక్షిత అనిత కేశవకుమార్ రాహుల్ నవ్య శ్రీ ఆర్ నవీన్ రిత్విక అక్షయ మహేశ్వరి శ్రీలేఖ సలోని ఎల్ శిరీష దీపిక చరణ్ సాయి చరణ్ రేవంత్ ప్రభాస్ శ్రీవాణి మానస అంజలి విద్యార్థులు ఉపాధ్యాయులుగా వ్యవ హరించి ఆకట్టుకున్నారు. విద్యార్థులనుప్రధానోపాధ్యాయురాలు,ఉపాధ్యాయులు అభినందించారు.

## కేసీఆర్ కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన చిర్రా రవీందర్ యాదవ్

**జన్మదినం సందర్భంగా కలిసి శుభాకాంక్షలు తెలిపిన శేరిలింగంపల్లి యువనేత**

**పూరీ తీరాన గీసిన సైకత శిల్పం చిత్రం బహుకరణ**

**ఒడిశా రాష్ట్రంలోని పూరీ తీరంలో కేసీఆర్ జన్మదినం సందర్భంగా సైకత శిల్పం ఏర్పాటు చేయించిన చిర్రా రవీందర్ యాదవ్**

**కేసీఆర్ జన్మదిన శుభాకాంక్షలతో కూడిన సైకత శిల్పం చిత్రపటం అధినేతకు అందజేత**

**సైకత శిల్పం ఏర్పాటుపై కేసీఆర్ హర్షం వ్యక్తం**

**బాగుందని కితాబు ఇచ్చిన బీఆర్ఎస్ అధినేత కేసీఆర్**

**తెలంగాణ తొలి సీఎం కేసీఆర్ ను ఫామ్ హౌస్ లో కలిసిన చిర్రా రవీందర్ యాదవ్**

**శేరిలింగంపల్లి నియోజకవర్గంలో పార్టీ కార్యక్రమాలను నిర్వహించడంపై చిర్రా రవీందర్ యాదవ్ కు కేసీఆర్ ప్రశంసలు**

**హైదరాబాద్ లో వచ్చే ఎన్నికల్లో బీఆర్ఎస్ దే విజయం -చిర్రా రవీందర్ యాదవ్**



లోకల్ గైడ్ శేరిలింగంపల్లి:తెలంగాణ తొలి ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖర్ రావుకి శేరిలింగంపల్లి యువ నాయకులు, దీ=హా పార్టీ సీనియర్ నేత చిర్రా రవీందర్ యాదవ్ జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. కెసిఆర్ జన్మదినం సందర్భంగా ఎర్రవెల్లి ఫామ్ హౌస్ లో ఆయనను ప్రత్యేకంగా కలిసిన చిర్రా రవీందర్ యాదవ్.. హార్దిక జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కెసిఆర్ కి జన్మదినం సందర్భంగా పూరీ తీరానా చిర్రా రవీందర్ యాదవ్ ఏర్పాటు చేసిన జన్మదిన సైకత శిల్పం వీడియోను చూయించారు. సైకత శిల్పం బాగుంది అని చిర్రా రవీందర్ యాదవ్ ను కెసిఆర్ కొనియాడారు. శేరిలింగంపల్లిలో, రాష్ట్ర వ్యాప్తంగా రవీందర్ యాదవ్ చేస్తున్న కార్యక్రమాలు బావున్నాయి అని కితాబు ఇచ్చారు. అనంతరం కెసిఆర్ కి చిర్రా రవీందర్ యాదవ్ సైకత శిల్పంతో కూడిన ప్రతిమను అందించారు. పూరీ తీరాన గీసిన సైకత శిల్పం చిత్రంను చూసిన కెసిఆర్ బాగుంది అంటూ మెచ్చుకున్నారు. కెసిఆర్ జన్మదినం సందర్భంగా.. ఒడిశా రాష్ట్రంలోని పూరీ తీరంలో గులాబీ అధినేత సైకత శిల్పంను చిర్రా రవీందర్ యాదవ్ ఏర్పాటు చేయించారు. అక్కడ జన్మదిన




వేడుకలను నిర్వహించారు. అలాగే శేరిలింగంపల్లి నియోజకవర్గంలో పార్టీ కార్యక్రమాలను నిర్వహి ంచడంపై చిర్రా రవీందర్ యాదవ్ పై కేసీఆర్ ప్రశంసలు కురిపించారు. ఈ సందర్భంగా చిర్రా రవీందర్ యాదవ్ మాట్లాడుతూ.. కెసిఆర్ ముమ్మాటికీ తెలంగాణ జాతిపిత అని స్పష్టం చేశారు. కెసిఆర్ నాయకత్వంలో వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మార్గదర్శకంలో హైదరాబాద్ లో వచ్చే ఎన్నికల్లో గులాబీ జెండాను ఎగర వేస్తామని ధీమా వ్యక్తం చేశారు.

## తెలంగాణ మలిదశ ఉద్యమకారుడు పాప కంటి శేఖర్ 11వ వర్ధంతి

కేశంపేట మండల కార్యాలయం ముందు శేఖర్

చిత్ర పటానికి పులా మాల వేసి నివాళులు అర్పించిన కాంగ్రెస్ నాయకులు



లోకల్ గైడ్ కేశంపేట:కేశంపేట మండలం తెలంగాణ తొలి మాలిదశ ఉద్యమకారుడు పాప కంటి శేఖర్ 11వ వర్ధంతి నీ మండల పరిధిలోని కాంగ్రెస్ నాయకులు ఘనంగా జరిపారు. ఉద్యమ కారుడు పాప కంటి శేఖర్ చిన్న నాటి నుంచే ఆటపాటలతో అలరించేవాడు అప్పుడాపుడే తెలంగాణ ఉద్యమం మొదలవుతావుంటే తన ఆట పాటలతో అందరికి అభూర పరిచాడు తన కాళ్ళకు గజ్జెలతో చంకకు డప్పులతో తెలంగాణ ఉద్యమం లొ జానపద గేయాలు ఎన్నో పాడరనీ మండల కాంగ్రెస్ కమిటీ సమన్వయ కమిటీ నాయకులు బిసా కరుణాకర్ రెడ్డి అన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ శ్రీధర్ రెడ్డి. రావుల పెంటయ్య. కేశంపేట సర్పంచ్ బొజ్జం శ్రీశైలం యాదవ్.తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాలోని పలు మండలాల్లో కలెక్టర్ పర్యటన



సిద్దిపేట బ్యూరో (లోకల్ గైడ్ తెలంగాణ) మధ్యాహ్న భోజన ప్రక్రియ పరిశీలనజిల్లా కలెక్టర్ కే హైమావతి సిద్దిపేట జిల్లాలోని దౌల్తాబాద్ మండలంలోని దొమ్మాట గ్రామంలోనీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మధ్యాహ్న భోజన ప్రక్రియను జిల్లా కలెక్టర్ కె. హైమావతి ఆకస్మికంగా క్షేత్రస్థాయిలో పరిశీలించారు. రోజు కామన్ డైట్ మెనూ పాటిస్తూ విద్యార్థులకు రుచికరంగా వండాలని వంట సిబ్బందిని ఆదేశించారు అదేవిధంగారాయపోల్ మండలంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని కలెక్టర్ సందర్శించి రోగులకు అందించే వైద్య సేవలను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఓపి రిజిస్టర్ అటెండెన్స్ రిజిస్టర్ తనిఖీ చేశారు. మెడికల్ ఆఫీసర్ నుండి కిందిస్థాయి సిబ్బంది వరకు ఆసుపత్రి సమయపాలన పాటిస్తూ ప్రతిరోజు రోగులకు అందుబాటులో ఉంటూ మెరుగైన వైద్యం అందించాలని ఆదేశించారు. మరియురాయపోల్ మండలంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాన్ని జిల్లా కలెక్టర్ సందర్శించి మధ్యాహ్న భోజన ప్రక్రియను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఆహార పదర్థాలను తనిఖీ చేశారు. ఆహార పదార్థాల నాణ్యత మెరుగుపరచాలని రుచికరంగా వండాలని వంట సిబ్బందికి సూచించారు

## మిర్యాలగూడ నూతన మునిసిపల్ చైర్ పర్సన్ కు పద్మశాలిల సన్మానం



మిర్యాలగూడ ఫిబ్రవరి 18 (లోకల్ గైడ్ తెలంగాణ)మిర్యాలగూడ నూతన మునిసిపల్ చైర్ పర్సన్ పట్టణ మొదటి పౌరురాలు శ్రీమతి సుధ బాలకృష్ణ కి పట్టణ పద్మశాలి సంఘం తరుపున ఘనంగా సన్మానం క నిర్వహించడం జరిగింది. పద్మశాలి సంఘం స్టీరింగ్ కమిటీ,పట్టణ కమిటీ గజమాలతో చైర్ పర్సన్ దంపతులను సత్కరిచారు. 14 వ వార్డు కౌన్సిలర్ వడ్డేపల్లి శ్రీనివాస్ ని ఘనంగా సన్మానించడం జరిగింది. పట్టణ చరిత్రలో పద్మశాలి ఆడపడుచు చైర్మన్ గా ఎన్నిక కావడం పట్ల వారు హర్షం వ్యక్తం చేశారు. పద్మశాలి కులస్తురాలుకు చైర్మన్ గా అవకాశం ఇచ్చిన ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి కి పద్మశాలీలందరి తరపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా చైర్మన్ సుధ బాలకృష్ణ మాట్లాడుతూ మిర్యాలగూడ పట్టణ అభివృద్ధికి శాయ శక్తుల కృషి చేస్తానని, స్మార్ట్ సిటీ గా తీర్చిదిద్ది,పట్టణ ప్రజలకు అందుబాటులో ఉండి ప్రజా సమస్యలు తీర్చుతానని తెలిపారు. కార్యక్రమంలో సంఘ అధ్యక్షులు జెల్లా రాంబాబు, బావండ్ల పాండు, డాక్టర్ గుండు అంజయ్య, డాక్టర్ మిర్యాల కృష్ణయ్య,డాక్టర్ మనోహర్, అక్షిత క్యామా వెంకటేశం, యర్రమాద దుర్గమ్మ, రాపోలు వెంకటేశ్వర్లు, బొల్లా లక్ష్మీనారాయణ, రావిరాల నాగేందర్, కోడి జనార్దన్,మాజీ కౌన్సిలర్ చిలుకూరి రమాదేవిశ్యామ్, జెల్లా శ్రీనివాస్, జిల్లా ప్రభాకర్, మురళి, శ్రీను పట్టణ కమిటీ సభ్యులు స్టీరింగ్ అధిక సంఖ్యలో పాల్గొన్నారు...

## కె ఎన్ ఎం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో నేషనల్ వర్క్ షాప్.

మిర్యాలగూడ ఫిబ్రవరి 18( లోకల్ గైడ్,తెలంగాణ) మిర్యాలగూడ పట్టణంలోని కేఎన్ఎం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఫిబ్రవరి 19 నుండి 21 వరకు నేషనల్ వర్క్ షాప్ సంబంధించిన కార్యక్రమం నిర్వహించబడుతుంది కావున ఆసక్తి ఉన్న ప్రతి ఒక్కరూ ఈ కార్యక్రమంలో పాల్గొనవలసిందిగా ప్రిన్సిపల్ భీమార్జున్ రెడ్డి, డైరెక్టర్ గుమ్మడి నరేష్ కోరడమైనది.

## హైటెక్ సిటీ యశోద హాస్పిటల్ నందు పిఏడి సమస్య వచ్చిన వారికి ఎండోవ్యాస్కర్ టెక్నిక్ ద్వారా వైద్యం




ఖమ్మం :లోకల్ గైడ్ :ఖమ్మం యశోద హాస్పిటల్ లో జరిగిన సమావేశంలో ఎంబిబిఎస్ , ఎంఎస్ ( జనరల్ సర్జరీ ) , డి ఎన్ బి (వసక్యూలర్ సర్జరీ ) , కన్సల్టెంట్ వసక్యూలర్ & ఎండువాసక్యూలర్ సర్జన్ ఫుట్ కేర్ స్పెషలిస్ట్ డాక్టర్ శ్రీ కాంత్ రాజు మాట్లాడుతూ హైటెక్ సిటీ యశోద హాస్పిటల్ నందు పిఏడి సమస్య వచ్చిన వారికి అడ్వాన్స్ టెక్నాలజీ ప్రొసీజర్ తో అత్యాధునిక సదుపాయాలతో అతి తక్కువ ఖర్చుతో ఓల్డ్ క్లాస్ స్థాయిలో ఎండోవ్యాస్కర్ టెక్నిక్ ద్వారా వైద్యం అందిస్తున్నాం అన్నారు . ఈ ప్రొసీజర్ ను నిడిల్ పంచర్ ద్వారా జస్ట్ వైర్లు పాస్ చేస్తారు ఎక్కడ కూడా ఒక్క కోత కూడా కనబడదు ఎటువంటి మత్తుమందు ఇవ్వకుండా పేషంట్ స్పృహలో ఉన్నప్పుడే చేస్తారన్నారు . ఆ తర్వాతకి యధా విధంగా అన్ని పనులు చేసుకోవచ్చు అని తెలిపారు . కాళ్లకు సంబంధించిన ఫిజికల్ యాక్టివిటీ వ్యాయామం చేయడం , దుమ్మపానం , మద్యపానాలకు దూరంగా ఉండటం వల్ల ఆపరేషన్ ద్వారా వచ్చే ఫలితాన్ని ఎక్కువకాలం అనుభవించగలరని పేర్కొన్నారు . యశోద హాస్పిటల్ హైటెక్ సిటీలో స్టేట్ ఆఫ్ ఆర్ట్ ఇన్ఫ్రా స్ట్రక్చర్ ఉండటం వల్ల ఇప్పటివరకు ప్రతి నెల సుమారు 100 నుంచి 150 మంది పేషెంట్లను రికవరీ చేసి పంపిస్తున్నామన్నారు . ప్రతి ముగ్గురిలో ఒకరికి షుగరు కంపల్సరిగా ఉంటుందని షుగర్ ఉండే వంద మందిలో 30 మందికి పెరిఫెరల్ అరటీరియల్ డిసైజ్ (పిఏడి) సమస్య ఉంటుందన్నారు . ఈ సమస్య వచ్చిన వారిలో మూడు రకాల సింటమ్స్ చూపిస్తుంది . ఫస్ట్ ది నడిచేటప్పుడు పిక్కలు బాగా పట్టుకుని భరించరని నొప్పితో ఏటువంటి పని చేసుకోలేరు , రెండవది పాదాలలో భరించరాన్ని నొప్పుతో నిద్ర పట్టక మనిషి ఆత్మహత్య చేసుకోవాలనే స్థితిలో ఉంటాడు , మూడవది మానని గాయాలు కాళ్లలో అవడం , కాళ్లలో ఒక భాగం నల్లగా మారడం , కుళ్ళిపోవడం , దుర్వాసన రావడం వంటి లక్షణాలు ఉంటాయి . అలా ఉన్నప్పుడు వెంటనే వాస్కులర్ సర్జన్ డాక్టర్ ను కలిసి సలహా సూచనలు తీసుకోవాలన్నారు . వ్యాధి లక్షణాలను పరిగణనలోకి తీసుకుని అవసరాన్ని బట్టి డాప్లర్ టెస్ట్ , సిటీ యాంజియోగ్రామ్ టెస్ట్ లు చేపించుకోవడం ద్వారా వ్యాధి తీవ్రత బయటపడుతుందన్నారు . ఈ వ్యాధిని సీరియస్గా తీసుకుని వీళ్ళైంతవరకు చికిత్స చేయించుకోవాలని సూచించారు . ఒకేసారి రెండు కాళ్ళకు కూడా వచ్చే అవకాశం ఉందన్నారు . ఇది ఎక్కువగా తంబాకు , సిగరెటు , మద్యపానం తీసుకునే వారికి మరియు ఉబకాయం ఉన్న వారికి ఈ లక్షణాలు ఎక్కువగా ఉంటాయి అన్నారు . ఇది వచ్చినప్పుడు నిర్లక్ష్యం చేస్తే ప్రాణాలు పోయే అవకాశం ఉంటుంది లేదా కాళ్లు గాని వేలు తొలగించాల్సిన పరిస్థితి ఏర్పడుతుందన్నారు . దీనిని లెగ్ ఎటాక్ అంటారని పేర్కొన్నారు . హార్ట్ బైపాస్ సర్జరీ లేదా స్టెంట్ ఎలా వేస్తామో అదేవిధంగా కాళ్లలో బ్లాక్ అయినా రక్తనాళాలకు బైపాస్ సర్జరీ లేదా స్టెంట్ వేస్తారన్నారు . దాన్ని గుర్తించి తగిన వైద్యం అందించి కాళ్లలో తగిన రక్త సరఫరా పెంచడం ద్వారా వారి యొక్క ప్రాణాలు , కాళ్లు , వేళ్ళు కాపాడుకోగలుగుతాం . ఎక్కువ శాతం షుగర్ పేషెంట్ కు కాళ్లకు ఒకచోట పుండు అయి దాన్ని నిర్లక్ష్యం చేయడం వల్ల ఈ సమస్యలు ఏర్పడుతుందన్నారు . ఎవరైనా హాట్ కు ఇంపార్టెంట్ ఇస్తారు గానీ కాళ్లకు ఇవ్వలేకపోతున్నారు అని అన్నారు . ఈ కార్యక్రమంలో యశోద హాస్పిటల్స్ హై టెక్ సిటీ మార్కెటింగ్ మేనేజర్ డి . బాలరాజు , టీం లీడర్ కే . మహేష్ తదితరులు పాల్గొన్నారు

## దేవాలయాలఅభివృద్ధికిశక్తి వంచన లేకుండాకృషిచేస్తా.

డాక్టర్ మధుసూదన్ రెడ్డి



నారాయణపేట ఫిబ్రవరి 18:లోకల్ గైడ్: దేవాలయాల అభివృద్ధికి శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని నారాయణపేట కిడ్స్ ఆస్పత్రి డాక్టర్ గవినోల్ల మధుసూదన్ రెడ్డిఅన్నారు. బుధవారం నారాయణపేట మండల పరిధిలోని జాజా పూర్ గ్రామంలోని దేవాలయా ల అభివృద్ధికి రూ. 1.16 లక్షల విరాళం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూదేవాలయాల అభివృద్ధి కోసం గవినోల్ల రాములమ్మ కుటుంబ సభ్యులు డాక్టర్ మధు సూదన్ రెడ్డి తమ వంతు సహకారం చేస్తామన్నారు. అభివృద్ధి కోసం తన శక్తివంచన లేకుండా ఆర్థిక సహాయాన్ని అందించి ఆలయాల అభివృద్ధి కోసం కృషి చేయడం తనకు ఎంతో సంతోషాన్ని ఇస్తుందని అన్నారు. గతంలో గ్రామం లోని మెయిన్ చౌరస్తాలో ఉన్న శ్రీ చౌడేశ్వరి మాత దేవాలయానికి లక్ష రూపా యల ఆర్థిక సహాయాన్ని అందించి ఆలయ అభివృద్ధి కోసం కృషి చేయడం జరిగిం దని గుర్తు చేశారు. గ్రామంలో ని హనుమాన్ దేవాలయానికి మూడు లక్షల రూపాయలతో ఆలయం ముందు ధజస్తంభా నికి ఆర్థిక సాయం చేయడం జరిగిందని తెలిపారు.గతంలో మండల పరిధిలోని అప్పిరె డ్డిపల్లి గ్రామంలో రామాలయ దేవాలయానికి లక్ష రూపా యలు ఆర్థిక సాయం చేయ డంతో ఆలయ కమిటీ సభ్యులు కుటుంబ సభ్యుల కు కృతజ్ఞతలు తెలిపారు. గ్రామంలో ఆయా దేవాలయా ల అభివృద్ధి చేయడంలో తన వంతు కృషి చేయడం జరుగుతుందన్నారు. రాబో యే రోజుల్లో దేవాలయాల అభివృద్ధికి తన వంతుగా కృషి చేస్తానని ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో లక్ష్మమ్మ దేవాలయ కమిటీ సభ్యులు, గవినోల్ల కుటుంబ సభ్యులు వార్డు సభ్యులు శ్రీధర్ రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి లతోపాటు గ్రామస్తులు పాల్గొన్నారు.

## అసంపూర్తి ఇళ్లకు తీపి కబురు ఇందిరమ్మ ఇళ్లలో పూర్తి



ఖమ్మం :లోకల్ గైడ్ : ఉమ్మడి ఏపీ & గత ప్రభుత్వ కాలంలో మంజూరై మధ్యలో ఆగిపోయిన ఇళ్ల పూర్తి నిర్ణయం రాష్ట్రవ్యాప్తంగా పునాది స్థాయి వరకు ఆగిపోయిన ఇళ్లు సుమారు 9,000 గుర్తింపు

**ఆర్థిక సాయం వివరాలు:**

కొత్త ఇందిరమ్మ ఇళ్లకు మొత్తం సాయం 5 లక్షలు పునాది ఖర్చు 1 లక్షగా పరిగణించి మినహాయింపు మిగిలిన పనులకు 4 లక్షలు విడతల వారీగా చెల్లింపు క్షేత్రస్థాయి పరిశీలనతో నిజమైన లబ్ధిదారుల గుర్తింపు బ్యాంక్ ఖాతాలకు నేరుగా నగదు బదిలీ- పదేళ్లుగా ఆగిపోయిన ఇళ్ల పూర్తి అవకాశం రావడంతో వేలాది కుటుంబాల్లో ఆనందం.

## బకలవడా స్కూల్ విద్యార్థి రాష్ట్ర స్థాయి బాక్సింగ్ క్రీడకు ఎంపిక.



మిర్యాలగూడ ఫిబ్రవరి 18 (లోకల్ గైడ్ తెలంగాణ)జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బఖలవాడి యందు చదువుతున్న 9వ తరగతి విద్యార్థి భాను ప్రకాష్ రెడ్డి నల్లగొండలో జరిగిన జిల్లా స్థాయి బాక్సింగ్ పోటీలో విజయం సాధించి, మహబూబ్ నగర్ లో జరిగే రాష్ట్రస్థాయి బాక్సింగ్ పోటీల యందు పాల్గొనడం జరుగుతుందని పాఠశాల ప్రధానోపాధ్యాయులు అలుగుబెల్లి కరుణాకర్ రెడ్డి తెలియజేశారు తనంతరం విద్యార్థి సాధించిన గోల్డ్ మెడల్ ను అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ సైదులు,శ్రీనివాస్ రెడ్డి, ఉపాధ్యాయులు మాధవి, శ్రీనివాసరావు, అజ్మత్ ఖాన్, నీలియా, చిన్నయ్య, నల్ల మేకల వెంకయ్య, దనావత్ శ్రీనివాస్,మక్ల,ఉదయ్, కుమారి, శ్రీదేవి,గిరిజ,భాను, సునీత, శ్రీనివాస్ రెడ్డి, జయరాజు,దాసు,బాలు, నెహ్రూ తదితరులు పాల్గొన్నారు

## కె ఎన్ ఎం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో నేషనల్ వర్క్ షాప్.

మిర్యాలగూడ ఫిబ్రవరి 18( లోకల్ గైడ్,తెలంగాణ) మిర్యాలగూడ పట్టణంలోని కేఎన్ఎం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఫిబ్రవరి 19 నుండి 21 వరకు నేషనల్ వర్క్ షాప్ సంబంధించిన కార్యక్రమం నిర్వహించబడుతుంది కావున ఆసక్తి ఉన్న ప్రతి ఒక్కరూ ఈ కార్యక్రమంలో పాల్గొనవలసిందిగా ప్రిన్సిపల్ భీమార్జున్ రెడ్డి, డైరెక్టర్ గుమ్మడి నరేష్ కోరడమైనది.

## ప్రధాని, రాష్ట్రపతి నుంచి ఖమ్మం ఎంపీ రఘురాం రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు

రామసహాయంకు అత్యున్నత స్థాయి గౌరవం



ఖమ్మం :లోకల్ గైడ్ :ఖమ్మం: పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాం రెడ్డికి భారత ప్రధాని నరేంద్ర మోదీ, రాష్ట్రపతి శ్రీమతి ద్రౌపది ముర్ము జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఫిబ్రవరి 19న ఆయన జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని ముందస్తుగానే ప్రత్యేకంగా లేఖలు పంపి అభినందనలు తెలియజేశారు. ప్రధాని శ్రీ నరేంద్ర మోదీ తన సందేశంలో దేశ అభివృద్ధి, సమగ్ర పురోగతికి రఘురాం రెడ్డి సేవలు కీలకమని పేర్కొన్నారు. ఆయన మంచి ఆరోగ్యంతో, దీర్ఘాయుష్షుతో ప్రజలకు సేవ చేస్తూ ముందుకు సాగాలని ఆకాంక్షించారు.లి రాష్ట్రపతి శ్రీమతి ద్రౌపది ముర్ము కూడా తన సందేశంలో జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తూ, దేశానికి అంకితభావంతో కొనసాగుతున్న సేవలు అభినందనీయమని అన్నారు.ఈ సందర్భంగా ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి ప్రధాని, రాష్ట్రపతిలకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. దేశ అత్యున్నత నాయకుల ఆశీర్వాదాలు తనపై ఇంకా బాధ్యతను పెంచాయని, ప్రజాసేవలో మరింత అంకితభావంతో ముందుకు సాగుతానని అన్నారు.

## బీసీ సింహ గర్జన పోస్టర్ ఆవిష్కరణ.

పాల్గొన్న బీసీవై పార్టీ పీఏసీ మెంబర్ బొడ్డు వెంకన్న యాదవ్.

వివిధ సంఘాల నాయకులు



మిర్యాలగూడ ఫిబ్రవరి 18 (లోకల్ గైడ్,తెలంగాణ )తెలుగు రాష్ట్రాల్లోని బీసీల ఐక్యత, ఆత్మగౌరవం, అధికారమే ధ్యేయంగా భారత చైతన్య యువజన పార్టీ బీసీవైపీ అధినేత రామచంద్ర యాదవ్ ఆధ్వర్యంలో ఫిబ్రవరి 22న అమరావతిలోని నాగార్జున యూనివర్సిటీ ఎదురుగా ఉన్న పూలే, అంబేడ్కర్-మండల్, కర్పూరీ ప్రాంగణంలో బీసీ సింహ గర్జన నిర్వహించనున్నట్లు పార్టీ పొలిటికల్ అఫైర్స్ కమిటీ సభ్యులు బొడ్డు వెంకన్న యాదవ్ ప్రకటించారు. ఈ సందర్భంగా స్థానిక జ్యోతిరావు పూలే భవన్ లో ఈ సభకు సంబంధించిన పోస్టర్లను ఆవిష్కరించారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ స్వాతంత్ర్యం వచ్చి 79 ఏళ్ళు అయిన బీసీలు సామాజికంగా, ఆర్థికంగా వెనుకబడి ఉన్నారని తెలిపారు. బీసీలు సామాజిక వివక్షకు గురికావడమే కాకుండా, వారిపై దాడులు కూడా జరుగుతున్నాయని, ఈ నేపథ్యంలో బీసీలకు రక్షణ చట్టం తేవాలన్నారు. బీసీ కులాల కార్పొరేషన్లకు నిధులు కేటాయించాలని వారి అభివృద్ధికి ఖర్చు చేయాలని కోరారు. బీసీలకు విద్యా, ఉద్యోగాలు, స్థానిక సంస్థల్లో చట్టసభల్లో 44శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని కోరారు. రాజధాని ప్రాంతంలో బీసీ కులాలకు వెయ్యి ఎకరాలు కేటాయించాలని తెలుగు రాష్ట్రాల ప్రభుత్వాలను వారు డిమాండ్ చేశారు. బీసీ సింహ గర్జనకు ప్రజలు లక్షలాదిగా తరలివచ్చి, జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మురళి,సామాజికవేత్త డాక్టర్ రాజు, రాపోలు సత్యనారాయణ, కొండా రాంబాబు, సురేష్ యాదవ్, బీసీ సంక్షేమ సంఘం నాయకుడు బోయపల్లి రవీంద్ర గౌడ్, అనిల్ కుమార్ గౌడ్, దాసరాజు జయరాజ్ ముదిరాజ్, విద్యార్థి నాయకులు వేణుమాధవ్, నవీన్ పాల్గొన్నారు.

## ట్రైని అధికారులకు గ్రామ సర్పంచ్ ఆధ్వర్యంలో సన్మానం.




మిర్యాలగూడ ఫిబ్రవరి 18 (లోకల్ గైడ్,తెలంగాణ) మిర్యాలగూడ మండలంలోని యాద్గర్ పల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఈ మధ్యకాలంలో గ్రూపు 1 లో సెలెక్ట్ కాబడి ఫీల్డ్ విజిట్ లో భాగంగా యాద్గార్ పల్లి గ్రామాన్ని నలుగురు ట్రైని డిఎస్పీలు ఒక మున్సిపల్ కమిషనర్ ఒక కమర్షియల్ ట్యాక్స్ ఆఫీసర్ మొత్తం ఆరుగురు రెండు రోజులు సందర్శించడం జరిగింది గ్రామంలో ప్రతి డిపార్ట్మెంట్ వారిగా పేదవారికి అందవలసిన వివిధ సంక్షేమ పథకాల గురించి వివరాలు తెలుసుకున్నారు వారిని బుధవారం గ్రామ సర్పంచ్ ఆధ్వర్యంలో పాఠశాలలో ఘనంగా సన్మానం చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి, తాసిల్దార్ శ్రీనివాస్, ఎంపీ ఓ రమేష్ గ్రామ కార్యదర్శి విజయ్ వార్డు సభ్యులు పాఠశాల ప్రధానోపాధ్యాయులు లావూరి బాలు నాయక్ పాఠశాల ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# కుష్టి వ్యాధి నివారణకు పటిష్ట చర్యలు చేపట్టాలి - ఎన్ హెచ్ ఆర్ సీ లెప్రసీ స్పెషల్ మానిటర్ ప్రదీప్తా కుమార్.

రంగారెడ్డి జిల్లా బ్యూరో 18, ( లోకల్ గైడ్ ): రోగులకు మెరుగైన వైద్యం అందించటమే మన ముందున్న లక్ష్యమని ఎన్ హెచ్ ఆర్ సి లెప్రసీ స్పెషల్ మానిటర్ ప్రదీప్తా కుమార్ నాయక్ అన్నారు. తెలంగాణ రాష్ట్ర పర్యటనలో భాగంగా రెండు రోజుల పర్యటన నిమిత్తం బుధవారం రంగారెడ్డి జిల్లాకు విచ్చేశారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ భవనానికి చేరుకున్న ఎన్ హెచ్ ఆర్ సి లెప్రసీ స్పెషల్ మానిటర్ ప్రదీప్తా కుమార్ నాయక్ కు అదనపు జిల్లా కలెక్టర్ శ్రీ శ్రీనివాస్ రావు, జిల్లా వైద్య, ఆరోగ్య అధికారి, డా. లలితా దేవి, అదనపు జిల్లా వైద్య, ఆరోగ్య అధికారి, డా. పాపారావులకు పుష్పగుచ్ఛంతో స్వాగతం పలికారు.జిల్లా కలెక్టరేట్ మినీ కాన్ఫరెన్స్ హాల్లో వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో జిల్లా స్థాయి సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ...కుష్టు వ్యాధి నివారణకు చర్యలు చేపట్టడంతో పాటు కుష్టు వ్యాధి బారిన పడిన వ్యక్తుల హక్కులు, గౌరవం అలాగే సామాజిక సమానత్వాన్ని రక్షించడం ఎన్‌హెచ్ఆర్‌సి యొక్క ముఖ్య బాధ్యత అన్నారు. కుష్టు వ్యాధి అనేది ప్రాచీనకాలం నుంచి వస్తున్న






వ్యాధి అని, ఇది పూర్తిగా నయం చేయగలిగిన వ్యాధి అని తెలిపారు. సమయానికి మెరుగైన ఔషధ చికిత్స (ఎం డి టి ) అందిస్తే పూర్తిస్థాయిలో నివారణ సాధ్యమని తెలిపారు. అయితే ఆలస్యంగా గుర్తించబడితే శాశ్వత వికలాంగతకు దారితీయవచ్చునన్నారు. కుష్టు వ్యాధిని కేవలం వైద్య సమస్యగా కాకుండా, అపోహలు, సామాజిక వివక్షతో ముడిపడిన సామాజిక సమస్యగా కూడా పరిగణించాల్సిన అవసరం ఉందని సూచించారు. ప్రజల్లో అవగాహన పెంపు, తొందరగా గుర్తింపు, ఆరోగ్య సేవలకు సులభ ప్రాప్తి, సామాజిక భద్రతా పథకాలు అలాగే విభాగాల మధ్య సమన్వయంతో హక్కుల ఆధారిత సమగ్ర దృక్పథం అవలంబించాలని అన్నారు. అలాగే జిల్లాలో వివిధ శాఖల ద్వారా లెప్రసీ బాధితులకు అందుతున్న వసతులపై హర్షం వ్యక్తం చేశారు.అనంతరం జిల్లా వైద్య, ఆరోగ్య అధికారి జిల్లాలో కుష్ఠు నియంత్రణ కార్యక్రమంకు సంబంధించిన వివరాలను పవర్ పాయింట్ ప్రెసెంటేషన్ ద్వారా వివరించారు. తరువాత జిల్లా కుష్ఠు వ్యాధి గ్రస్తుల వివరాలు వారికి అందుతున్న వివిధ ప్రభుత్వ పథకాలు, మానవ హక్కుల ప్రతినిధి, డా. నాయక్, శాఖల వారీగా సమీక్షించారు. అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేస్తేనే, కుష్ఠు వ్యాధిని పూర్తిగా నిర్మూలించడం సాధ్యమవుతుందని, కుష్ఠు వ్యాధిగ్రస్థులకు అన్ని ప్రభుత్వ పథకాలు అందేలా, అందరు అధికారులు మానవత్వంతో పని చేయాలని సూచించారు. కుష్ఠు వ్యాధి కార్యక్రమం జాయింట్ డైరెక్టర్, డా. జాన్ బాబు కుష్ఠు వ్యాధి వ్యాప్తి జరిగే విధానం, లక్షణాలు, చికిత్స, కుష్ఠు వ్యాధి నియంత్రణ లో అందరి పాత్రను పూర్తిగా విశదీకరించారు. చివరగా అదనపు జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డా. పాపారావు వందన సమర్పణ చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి సంగీత, జిల్లా సంక్షేమ శాఖ అధికారులు, ఇతర శాఖల జిల్లా అధికారులు, జిల్లా ప్రాజెక్ట్ అధికారి, డా. అంబికా, ఇబ్రహీంపట్నం ఉప జిల్లా వైద్య మరియు ఆరోగ్య అధికారి డా. లక్ష్మి ప్రసన్న, జిల్లా పారా మెడికల్ అధికారి, శ్రీమతి సులోచన, డిప్యూటీ పారా మెడికల్ అధికారులు పాల్గొన్నారు

## సద్గురు సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతి వేడుకల్లో పాల్గొన్న.

ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి, ఎమ్మెల్సీ శంకర్ నాయక్



మిర్యాలగూడ ఫిబ్రవరి 18 (లోకల్ గైడ్ తెలంగాణ)దామరచర్ల మండలం వీర్లపాలెం గ్రామంలో యధాద్రి థర్మల్ పవర్ స్టేషన్ ఉద్యోగుల సంక్షేమ సంఘంలి ఆధ్వర్యంలో నిర్వహించిన సద్గురు సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతి వేడుకల్లో శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి, ఎమ్మెల్సీ శంకర్ నాయక్, సర్పంచ్ నేనావత్ శ్రావణి నాగు నాయక్ గిరిజన నాయకులు పాల్గొని .. ప్రత్యేక పూజలు నిర్వహించి భోగ్ బండార్ కార్యక్రమం నిర్వహించి.. అనంతరం వైటీపీఎస్ ఉద్యోగుల సంక్షేమ సంఘం క్యాలెండర్ డైరీ ఆవిష్కరణ చేసారు.. ఈ కార్యక్రమంలో వై టి పి ఎస్ ఉద్యోగులు, గిరిజన నాయకులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు..



## పీఎం విశ్వకర్మ లబ్ధిదారులకు అవగాహన కార్యక్రమం




గద్వాల,లోకల్ గైడ్:ఎంఎస్ ఎంఈ, డీఎఫ్ఓ: ఆధ్వర్యంలో బుధవారం గద్వాల అక్షయ గ్రాండ్ బంకెట్ హాల్ లో పీఎం విశ్వ కర్మ లబ్ధిదారులకు డిజిటల్ మార్కెటింగ్, ఆర్థిక అక్షరాస్యతపై ఆగాహన సదస్సు నిర్వహించారు. ఇందులో భాగంగా జిఎం డిఐసి రామలింగేశ్వర గౌడ్ ఎమ్మెస్ ఎం ఇ స్కీమ్స్, ఇతర ప్రభుత్వ స్కీమ్స్ గురించి వివరించారు. సదస్సులో రామలింగేశ్వర గౌడ్, బీసీ వెల్ఫేర్ అధికారి అక్బర్ భాష , సజ్జన్ సీనియర్ మేనేజర్ ఇండియా పోస్ట్ పేమెంట్, బ్యాంక్ ఎల్డీఎం శ్రీనివాస్ రావు, నుసిత, జిల్లా ఎస్సీ వెల్ఫేర్ ఆఫీసర్, శ్రీనివాస్ అడిషనల్ రూరల్ డెవలప్మెంట్ ఆఫీసర్, డి ఎం శ్రీనివాస్ నాయక్ ఆర్ సి టి, గురుస్వామి, రాజేశ్ యాదవ్ అసిస్టెంట్ డైరెక్టర్ లు ఎమ్మెస్ ఎం ఇ డీఎఫ్ఓ,హైద్రాబాద్, ఆనిమి రెడ్డి, పీఎం విశ్వ కర్మ మేనేజర్,వినీత్ పీఎం వి కన్సల్టెంట్, దయాకర్ ఈ డి సి మేనేజర్, శ్యామల ఈ డి సి అసిస్టెంట్ మేనేజర్ తదితరులు పాల్గొన్నారు.

## ధ్రువపత్రాలు అందుకున్న బి ఆర్ ఎస్ కౌన్సిలర్లు



నారాయణపేట ఫిబ్రవరి 18లోకల్ గైడ్:నారాయణపేట మున్సిపల్ ఎన్నికల్లో వి8జయం సాధించిన ఇద్దరు బి ఆర్ ఎస్ కౌన్సిలర్లు బుధవారం మున్సిపల్ కమిషనర్ జి.నర్సయ్య చేతుల మీదిగా ఎన్నిక ధ్రువపత్రాలు అందుకున్నారు.3 వ వార్డు నుంచి బి ఆర్ ఎస్ అభ్యర్థిగా విజయం సాధించిన కాకర్ల నారాయణమ్మ భీమయ్య,7వ వార్డు బి ఆర్ ఎస్ అభ్యర్థి భరత్ విజయం సాధించారు.అయితే ఫలితాలు వెలువడిన రోజు ఆ ఇద్దరు అందుబాటులో లేనందున ఆరోజు ఎన్నిక ధ్రువపత్రాలు అనుకోక పోవడంతో బుధవారం వారు కమిషనర్ ద్వారా ధ్రువ పత్రాలను అందుకున్నారు.

## పేట జిల్లా టి యన్ జీవో కార్యవర్గం ఏకగ్రీవం



నారాయణపేట ఫిబ్రవరి 18లోకల్ గైడ్:నారాయణపేట జిల్లా టి ఎం జి ఓ కార్యవర్గం ఎన్నిక బుధవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.టియన్ జీవో స్ జిల్లా అధ్యక్షులుగా యం నర్సింహా రెడ్డి ప్రధాన కార్య దర్శి దామోదర్ ఉపాధ్యక్షులు ఉదయబాను, మహిళా ఉపా ధ్యక్షురాలు శశికళ, కోశాధి కారి చిన్న బాల్ రాజ్ కార్యద ర్శి అజయ్ కుమార్లతోపాటు 30మంది సభ్యులను బుధ వారం అన్ని శాఖల ఉద్యో గులు ఎన్నికల అధికారి రాజేష్ ఉమ్మడి జిల్లా టి యన్ జి వో అధ్యక్షులు రాజీవ్ రెడ్డి కార్యదర్శి చంద్రు నాయక్ సమక్షంలో ఏక గ్రీవంగాఎన్నుకు న్నారు ఈసందర్భంగాజిల్లా టి యన్ జివో అధ్యక్షులు యం నర్సిం హా రెడ్డి మాట్లాడుతు తనపై నమ్మకంఉంచి టి యన్ జీవో అధ్యక్షులుగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నందుకు అన్ని శాఖల ఉద్యోగులకు కృతజ్ఞతలు తెలుపుతూ టి యన్ జీవో ఉద్యోగుల సమస్యల పరిస్కరానికి నిరంతరం కృషి చేస్తానని ఎల్లవేళలా వారికి అందుబా టులో ఉంటానని నారాయణ పేట్ జిల్లా 17 తేది పిబ్రవరి 2019లో ఏర్పాటు చేయడం జరిగిందని 7సంవత్సరాల అనంతరం యద చ్చికంగా 18పిబ్రవరి 2026రోజున టి యన్ జి వో జిల్లా కమిటి ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు అనంతరం జిల్లా కమిటి సభ్యులను పూల మాల శాలువలతో సత్కారించి నియామక పత్రం అందించారు

## ప్రతిభ కనబరిచిన విద్యార్థులను అభినందించన జిల్లా కలెక్టర్

గద్వాల, లోకల్ గైడ్:రాష్ట్రస్థాయి క్రీడల్లో ప్రతిభ కనబరిచిన ప్రత్యేక అవసరాల గల విద్యార్థులను జిల్లా కలెక్టర్ బి.యం సంతోష్ అభినందించారు. బుధవారం ఐడీఓసీ కలెక్టర్ ఛాంబర్ నందు రాష్ట్ర స్థాయిలో ప్రతిభ చాటిన జిల్లాకు చెందిన విద్యార్థులను అభినందించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్రస్థాయి క్రీడా పోటీలలో జిల్లాకు చెందిన ప్రత్యేక అవసరాలు గల విద్యార్థులు ప్రతిభ కనబరిచి పతకాలు సాధించడం గర్వకారణమని తెలిపారు. హైదరాబాద్ లోని దోమలగూడ ప్రభుత్వ ఫిజికల్ ఎడ్యుకేషన్ కళాశాలలో ఈనెల 17న సమగ్ర శిక్ష ఆధ్వర్యంలో ప్రత్యేక అవసరాలు గల పిల్లల కోసం రాష్ట్రస్థాయి క్రీడా పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో జిల్లాకు చెందిన విష్ణు లాంగ్ జంప్‌లో మొదటి స్థానం, షాట్‌పుట్‌లో రెండో స్థానం సాధించి విశేష ప్రతిభ చూపించారు. నిఖిత క్యారమ్స్‌లో, షాట్‌పుట్‌లో రెండో స్థానం సాధించింది. వినయ్ కుమార్, విజయేంద్ర రన్నింగ్ విభాగంలో రెండో స్థానం సాధించి జిల్లాకు పేరు తెచ్చారు. విద్యార్థులు తమ శారీరక పరిమితులను అధిగమిస్తూ ధైర్యంగా పోటీల్లో పాల్గొని విజయాలు సాధించడం ప్రతి ఒక్కరికీ ఆదర్శంగా నిలుస్తుందన్నారు.ప్రత్యేక అవసరాలు గల పిల్లల్లో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించడానికి క్రీడలు ఎంతో దోహదపడతాయని, ఇటువంటి రాష్ట్రస్థాయి పోటీలు వారికి మరింత ప్రోత్సాహాన్ని ఇస్తాయని పేర్కొన్నారు. విద్యతో పాటు క్రీడల్లోనూ రాణించేందుకు ప్రభుత్వం అందిస్తున్న అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని విద్యార్థులకు సూచించారు. విజేతలకు శుభాకాంక్షలు తెలియజేస్తూ, భవిష్యత్తులో జాతీయ స్థాయిలో మెరుగైన ప్రతిభ కనబరచాలని ఈ సందర్భంగా కలెక్టర్ ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యా శాఖ అధికారి విజయ లక్ష్మి, సెక్టోరియల్ అధికారులు కర్రెప్ప, మైఖేల్, శ్రీనివాసులు, శిక్షకులు, విద్యార్థులు, తల్లిదండ్రులు, తదితరులు పాల్గొన్నారు.

## బాల్య వివాహాల నిర్మూలన ప్రతి ఒక్కరి బాధ్యత.



గద్వాల, లోకల్ గైడ్:బాల్య వివాహాలు నిర్మూలించేందుకు స్వచ్ఛంద సేవా సంస్థలు, సంబంధిత శాఖల అధికారులేకాక ప్రతి ఒక్కరు బాధ్యత తీసుకోవాలని జిల్లా కలెక్టర్ బి. ఎం. సంతోష్ పిలుపునిచ్చారు. జిల్లా మహిళా, శిశు సంక్షేమ శాఖ సౌజన్యంతో రూరల్ డెవలప్మెంట్ సొసైటీ జస్ట్ రైట్స్ ప్రాజెక్టు ఆధ్వర్యంలో బాల్యవివాహాల నిర్మూలన పై అవగాహన కల్పించేందుకు బాల్య వివాహ ముక్త్ భారత్ వంద రోజుల కార్యక్రమంలో భాగంగా రూపొందించిన రథయాత్ర వాహనాన్ని బుధవారం ఐడిఓసి ఆవరణలో జిల్లా కలెక్టర్ సంబంధిత శాఖల అధికారులతో కలిసి జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ బి. ఎం. సంతోష్ మాట్లాడుతూ దేశానికి స్వాతంత్రం వచ్చి 75 ఏళ్లు దాటినప్పటికీ అక్కడక్కడ బాల్యవివాహాలు జరుగుతుండడం బాధాకరమన్నారు. జోగులాంబ గద్వాల జిల్లాలోని గట్టు, కేటీ దొడ్డి మండలాల్లోని కొన్ని గ్రామాల్లో బాల్యవివాహాలు ఎక్కువగా జరుగుతున్నాయని, వీటిని నిర్మూలించేందుకు ప్రజలందరూ సామాజిక బాధ్యతతో ముందుకెళ్లాల్సిన అవసరం ఉందన్నారు. ఎక్కడైనా బాల్యవివాహాలకు సన్నాహాలు చేస్తుంటే ముందుగానే తెలుసుకొని ఆపివేసేందుకు చిత్తశుద్ధితో కృషి చేయాలని, చైల్డ్ హెల్ప్ లైన్ నెంబర్ 1098 కు ఫోన్ చేసి సమాచారం ఇవ్వాలని కోరారు. అమ్మాయిలకు 18 ఏళ్లలోపే పెళ్లి చేయడం వలన వారి చదువు మధ్యలోనే ఆగిపోతుందని, ఆరోగ్యపరంగానూ ఇబ్బంది పడాల్సి వస్తుందన్నారు. చిన్న వయసులోనే గర్భం దాల్చడం వలన తల్లితోపాటు శిశువు ఆరోగ్యం దెబ్బతినే ప్రమాదం ఉందని ఫలితంగా రెండు, మూడు తరాలు వివిధ సమస్యలు ఎదుర్కోవాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. బాల్య వివాహాల్లో పాలుపంచుకునే వారందరికీ చట్టపరంగా వివిధ శిక్షలు వేయడం జరుగుతుందని ప్రజలకు పూర్తిస్థాయిలో అర్థమయ్యేలా అవగాహన కార్యక్రమాలను పెద్ద ఎత్తున నిర్వహించాలన్నారు. పౌరులందరూ బాల్యవివాహాల నిర్మూలనను సామాజిక బాధ్యతగా భావించి ప్రభుత్వానికి సహకరించాలని పేర్కొన్నారు. 2030వ సంవత్సరం నాటికి దేశంలో బాల్యవివాహాలను పూర్తిగా నిర్మూలించేందుకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం, బాల్య వివాహ ముక్త్ భారత్ ఈ రథయాత్ర ముఖ్య ఉద్దేశమన్నారు. ఈ సందేశం ప్రతి మండలానికి, గ్రామానికి, ప్రతి ఒక్క ఇంటికి చేరేలా సంబంధిత శాఖల అధికారులందరూ సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ సూచించారు. అనంతరం బాల్యవివాహాల నిర్మూలనపై ముద్రించిన కరపత్రాలను జిల్లా కలెక్టర్ సంబంధిత శాఖల అధికారులతో కలిసి విడుదల చేశారు. బాల్య వివాహాలు లేని భారతదేశము నినాదంతో రూపొందించిన సిగ్నేచర్ క్యాంపెయిన్ బోర్డుపై కలెక్టర్ తో పాటు పలువురు అధికారులు తమ సంతకాలు చేశారు. బాల్యవివాహాల నిర్మూలన ప్రతిజ్ఞను చేయించారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ శంకర్, డిడబ్ల్యుఓ సునంద, డీఈవో విజయలక్ష్మి, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ నుషిత, డీసీపీఓ నరసింహ, రూరల్ డెవలప్మెంట్ సొసైటీ అధ్యక్షురాలు చిన్నమ్మ థామస్, జిల్లా లీగల్ సర్వీస్ అథారిటీ ప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు, జస్ట్ రైట్స్ సమన్వయకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## పాలకుర్తి శ్రీ సోమేశ్వర లక్ష్మీ నరసింహాస్వామి ని దర్శించుకున్న ఎమ్మెల్యే యశస్విని రెడ్డి,ఝాన్సీ రెడ్డి



పాలకుర్తి(లోకల్ గైడ్) నియోజకవర్గపరిధిలోని తొర్రూరు మున్సిపాలిటీ ఎన్నికల్లో ఇటీవల విజయం సాధించిన నూతన మున్సిపల్ చైర్మన్,వైస్ చైర్మన్,వార్డు కౌన్సిలర్లు,అలాగే పోటీ చేసిన అభ్యర్థులతో కలిసి పాలకుర్తి శాసన సభ్యురాలు మామిడాల యశస్విని రెడ్డి,టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ హనుమాండ్ల ఝాన్సీ రెడ్డి పాలకుర్తి మండలకేంద్రంలోని శ్రీ సోమేశ్వర లక్ష్మి నరసింహా స్వామి ని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు వారికి వేద మంత్రోచ్చారణల మధ్య పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు అందజేశారు.అనంతరం వారు మాట్లాడుతూ ప్రజల ఆశీర్వాదంతో అలాగే దైవనుగ్రహంతో సాధించిన ఈ విజయం బాధ్యతను మరింతగా పెంచిందని,ప్రజలకు నాణ్యమైన సేవలు అందిస్తూ అభివృద్ధి దిశగా ముందుకు సాగుతామని,మున్సిపాలిటీ అభివృద్ధి కోసం సమిష్టిగా కృషి చేస్తామని,ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టుకుంటామని వారు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ప్రజాప్రతినిధులు,నియోజకవర్గ పార్టీ నాయకులు,కార్యకర్తలు,స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## ఎర్రబెల్లి ఛారిటబుల్ ట్రస్ట్ చైర్పర్సన్ ఉషా దయాకర్ రావు జన్మదిన వేడుకలు



దేవరుప్పుల(లోకల్ గైడ్) మండలకేంద్రంలోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు తీగల దయాకర్ ఆధ్వర్యంలో మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు సతీమణి ఎర్రబెల్లి చారిటబుల్ ట్రస్ట్ ఛైర్పర్సన్ ఎర్రబెల్లి ఉషా దయాకర్ రావు జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించిన బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కేక్ కట్ చేసి వేడుకలను జరుపుకున్నారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల మాజీ అధ్యక్షుడు బస్వ మల్లేశం,కామరెడ్డి గూడెం సర్పంచ్ చింత రవి, మండల నాయకులు సుడిగెల హనుమంతు,కారుపోతుల బిక్షపతి,తోటకూరి కిష్టయ్య, అనంతోజు కృష్ణమూర్తి,చిలుపురం సోమయ్య,దేవరుప్పుల గ్రామ పార్టీ అధ్యక్షుడు లోడంగి వెంకటేశ్వర్లు, కారుపోతుల యాదగిరి,భాషిపాక అబ్బయ్య,మరాఠి కృష్ణ, మరాఠి కొండయ్య,బిఆర్ఎస్ పార్టీ నాయకులు, యువజన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## విద్యార్థులలో డాక్టర్లు, ఇంజనీర్లు, ఐఏఎస్ లుగా తీర్చిదిద్దాలి.

రాష్ట్ర రోడ్డు భవనాల సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి.





నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి .ఫిబ్రవరి 18.( లోకల్ గైడ్)విద్యార్థులను డాక్టర్లు, ఇంజనీర్లు, ఐఏఎస్లు గా తీర్చిదిద్దాలని రాష్ట్ర రోడ్డు భవనాల &. సినిమాటోగ్రఫీ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి అధ్యాపకులకు సూచించారు. అవసరమైతే ప్రతిరోజూ అదనంగా రెండు గంటలు ఎక్స్ట్రా క్లాసులు తీసుకుని విద్యార్థులను ఉన్నత స్థానాలకు తీసుకెళ్లండని అన్నారు.బుధవారం నల్లగొండ కేంద్రంలో ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల వార్షికోత్సవ కార్యక్రమంలో మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి మాట్లాడుతూ ప్రతి విద్యార్థి లక్ష్యాన్ని ఏర్పాటు చేసుకొని లక్ష్యసాధనకు ఆలోచించాలన్నారు. ఇంటర్మీడియట్ జీవితంలో టర్నింగ్ పాయింటని,ఈ దశలోనే భవిష్యత్ నిర్ణయమవుతుందని చెప్పారు.విద్యార్థినులు సెల్ ఫోన్లకు దూరంగా ఉండి పుస్తకాలపై దృష్టి పెట్టాలని సూచించారు.లక్ష్యాన్ని స్పష్టంగా నిర్ణయించుకుని కష్టపడి చదివితే తప్పకుండా విజయం సాధించగలరన్నారు.భవిష్యత్ లో ఏ × (కృత్రిమ మేధస్సు) రంగంలో కూడా అవకాశాలు విస్తృతంగా ఉంటాయని, ఆ దిశగా ఆలోచించాలని చెప్పారు.బాగా చదివి తల్లిదండ్రులకు, గురువులకు, స్వంత ఊరికి మంచి పేరు తీసుకురావాలని పిలుపునిచ్చారు.ఎంత మంది విద్యార్థినులు డాక్టర్లు కావాలని లక్ష్యంగా పెట్టుకుంటారో, అంతమందిని చదివించేందుకు తాను సహకరిస్తానని హామీ ఇచ్చారు.ఐఏఎస్ ,ఐపీఎస్, డాక్టర్, ఇంజనీర్ కావాలనే లక్ష్యాల కోసం నాపూర్తి మద్దతు ఉంటుందని స్పష్టం చేశారు.విద్యార్థినులందరికీ ఎంసెట్ కోచింగ్ మెటీరియల్ సదుపాయం ఇస్తామని తెలిపారు.ప్రతిరోజు రెండు గంటలు అదనపు తరగతులు నిర్వహించాలని అధ్యాపకులను ఆదేశించారు.విద్యార్థులు ప్రతిరోజు 10 గంటలుకష్టపడి చదువుకోవాలనివిద్యార్థులు లక్ష్యసాధన కోసం క్రమశిక్షణతో చదవాలి.కళాశాలకు నూతన భవనాలు నిర్మించేందుకు చర్యలు తీసుకుంటామని హామీనిచ్చారు.ఆదివారం లోపు పాత బిల్డింగ్ ను కూల్చి నూతన బిల్డింగులకు కట్టడానికి ప్లాన్ చేయండని కమిషనర్ కు చెప్పారు. తిప్పర్తి ,కనగల్లు మండలంలో ఇప్పటికే జూనియర్ కళాశాల ఏర్పాటు చేశామని వెల్లడించారు.ఈ కార్యక్రమంలో ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య, నగర మేయర్ బుర్రి చైతన్య శ్రీనివాస్ రెడ్డి, జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్, జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవర్ లు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో వై అశోక్ రెడ్డి, డిప్యూటీ మేయర్ అశ్రప్ అమిర్ అలీ. కళాశాల ప్రిన్సిపల్ ఎం పద్మ పాల్గొన్నారు

## కబడ్డీ క్రీడాకారులకు దుస్తులు పంపిణీ చేసిన పెంబర్తి సర్పంచ్ చిన్న పోయిన రేఖరాజు



జనగామ జిల్లా( లోకల్ గైడ్) జనగామ మండలం పెంబర్తి గ్రామంలో బుధవారం గ్రామ సర్పంచ్ చిన్నబోయిన రేఖ-రాజు తన స్వంత ఖర్చులతో కబడ్డీ క్రీడాకారులకు దుస్తులు పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యువత క్రీడల్లో పాల్గొని గ్రామానికి మంచి పేరు తీసుకురావాలి అని



అన్నారు. మన గ్రామం మిగతా గ్రామాలకు ఆదర్శంగా నిలవాలని కోరారు. క్రీడల్లో పాల్గొనడం ద్వారా యువత మానసికంగా శారీరకంగా ఉల్లాసంగా ఉంటారని అన్నారు.

# రానున్న రెండేళ్లలో నల్లగొండ పట్టణాన్ని స్మార్ట్ సిటీగా చర్చిదిద్దుతా .

రాష్ట్ర రోడ్డు భవనాల సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి.



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి .ఫిబ్రవరి 18. (లోకల్ గైడ్)రానున్న రెండేళ్లలో నల్గొండ పట్టణాన్ని స్మార్ట్ సిటీగా తీర్చిదిద్దుతామని రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి తెలిపారు. బుధవారం ఆయన నల్గొండ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 38వ డివిజన్, 41 వ డివిజన్ లలో సుమారు కోటి 30 లక్షల రూపాయల వ్యయంతో అభివృద్ధి చేయనున్న పార్కుల పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశాలలో మంత్రి మాట్లాడుతూ నల్గొండ పట్టణంలోని పార్కులన్నీటిని మోడల్ పార్కులుగా తీర్చిదిద్దుతామని, రాష్ట్ర రాజధాని హైదరాబాదులో ఉన్నట్లుగా అన్ని రకాలుగా అభివృద్ధి చేస్తామన్నారు. మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో శానిటేషన్, తాగునీటికి అత్యంత ప్రాధన్యత ఇవ్వడం జరుగుతుందని,పట్టణానికి 24 గంటలు మంచినీటి సరఫరా ఉండేలా లతీఫ్ షాబ్ గుట్ట వద్ద ఇదివరకే తాగునీటి సరఫరాకు శంకుస్థాపన చేయడం జరిగిందని , శానిటేషన్ విషయమైఇక పై పట్టణంలో ఆకస్మిఖ తనిఖీలు నిర్వహించడం జరుగుతుందని, మేయర్, డిప్యూటీ మేయర్ తో సహా కార్పొరేటర్లు కూడా ఈ విషయంపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాలన్నారు. లో వోల్టేజ్ సమస్యను తొలగించేందుకు పట్టణం చుట్టూ సబ్స్టేషన్ల నిర్మాణంతో పాటు, లైన్ల షిఫ్టింగు వంటివి చేపట్టామని ,900 కోట్ల రూపాయలతో ఔటర్ రింగ్ రోడ్డు పనులు జరుగుతున్నాయని, అంగన్వాడీ కేంద్రాలను అభివృద్ధి చేసేందుకు ప్రణాళిక రూపొందిస్తున్నామని, బొట్టుగూడ మాదిరిగానే మరికొన్ని పాఠశాలలను అభివృద్ధి చేస్తామని, 20 కోట్ల రూపాయలతో చేపట్టిన న్యాక్ భవనం నిర్మాణంలో ఉందని, 84 కోట్ల రూపాయలతో అడ్వాన్స్ ట్రైనింగ్ కేంద్రాన్ని పూర్తి చేయడం జరిగిందని, ఎస్ఎల్బీసీ సొరంగం లైనింగ్ పనులు నిన్నటి నుండి ప్రారంభమయ్యాయని, బ్రాహ్మణ వెల్లెముల ద్వారా సాగునీటిని అందిస్తున్నామని, లతీఫ్ షాబ్ గుట్ట ,బ్రహ్మంగారి గుట్టకు ఘాట్రోడ్ల నిర్మాణం ,ఔటర్ రింగ్ రోడ్డు, 8 సబ్ స్టేషన్ల నిర్మాణం చేపట్టడం జరిగిందని, పట్టణాన్ని రాజకీయాలకతీతంగా అభివృద్ధి చేస్తామని, రాబోయే రెండు సంవత్సరాలలో స్మార్ట్ సిటీ ఎలా ఉంటుందో చూపిస్తామని తెలిపారు. అంతేకాక పారిశ్రామికంగా నల్గొండ ను అభివృద్ధి చేసి పారిశ్రామిక హబ్ గా తీర్చిదిద్దామని, అన్ని కాలనీలలో పార్కులు, రోడ్లు, డ్రైనేజీ అన్ని వసతులతో అభివృద్ధి చేస్తామని, సమస్యలను ప్రజలు సమస్యలను మేయర్ లేదా తన దృష్టికి తీసుకురావాలని కోరారు. ఇకపై నల్గొండ పట్టణం ప్రశాంతతకు మారుపేరుగా ఉండేలా రౌడీయిజం, గంజాయిజల పై ఉక్కు పాదం మోపుతామని , పేదవాడి అభివృద్ధే లక్ష్యంగా పనిచేస్తామని, పట్టణాన్ని మరింత అభివృద్ధి చేసేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. ప్రభుత్వ విప్,శాసన సభ్యులు బీర్ల ఐలయ్య మాట్లాడుతూ నల్గొండ మున్సిపల్ కార్పొరేషన్ లో పార్కుల అభివృద్ధికి పెద్ద ఎత్తున చర్యలు చేపట్టడం అభినందనీయమని అన్నారు. పార్కుల్లో ప్రజలకు ఉపయోగపడే విధంగా ఆహ్లాదంతో పాటు, వాకింగ్ ట్రాక్లు ఏర్పాటు చేయడం సంతోషమని, దీనిని ఆదర్శంగా తీసుకొని ఇతర మున్సిపాలిటీలో సైతం అభివృద్ధి కార్యక్రమాలను చేయాలని ,అలాగే నల్గొండలో తాగునీరు, శానిటేషన్ ,డ్రైనేజీ, సిసి రోడ్ల నిర్మాణం బాగున్నాయని తెలిపారు. కార్యక్రమానికి హాజరైన జిల్లా కలెక్టర్ బి .చంద్రశేఖర్ మాట్లాడుతూ పట్టణవాసులు సేదదీరేందుకు పార్కులు ఉపయోగపడతాయని, రాష్ట్ర రోడ్లు, భవనాల శాఖ మంత్రి ఆదేశాల మేరకు పట్టణంలోని అన్ని పార్కులు అభివృద్ధి చేసేందుకు ప్రణాళిక రూపొందిస్తున్నట్లు తెలిపారు. ప్రజలు పార్కుల నిర్వహణలో భాగస్వాములు కావాలని, బొట్టుగూడ ప్రభుత్వ పాఠశాల అంతర్జాతీయ ప్రమాణాలతో కూడుకొని ఉందని, నాణ్యమైన విద్య ,అహ్లాదకరమైన వాతావరణంలో అందించడంలో ప్రజలు సహకరించాలని కోరారు. మున్సిపల్ కార్పొరేషన్ లో శానిటేషన్ హై జీన్ ముఖ్యమని, అందువలన ప్రజలు బయట ఎక్కడపడితే అక్కడ చెత్త వేయవద్దని ,వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు, పరిసరాల పరిశుభ్రత పాటించాలని, నల్గొండలో ఉష్ణోగ్రతల ను దృష్టిలో ఉంచుకుని ఎండ వేడిని తగ్గించేందుకు పచ్చదనాన్ని పెంపొందించేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని, నల్గొండను రాష్ట్రంలోనే ఉన్నత కార్పొరేషన్ గా తీర్చిదిద్దేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని పిలుపునిచ్చారు .మేయర్ బుర్రి చైతన్య శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ పట్టణంలో పార్కుల్లో అహ్లాదకరమైన వాతావరణాన్ని కల్పించడమే కాకుండా, ప్లేగ్రౌండ్ ఆట వస్తువులు, సుందరీ కరణ, పార్కులకు వచ్చిన వారు సేద తీరేందుకు అన్ని ఏర్పాటు చేయడం జరుగుతుందని, చెత్త రహిత కార్పొరేషన్ గా నల్గొండ ను అభివృద్ధి చేయాలన్నదే మంత్రి ఉద్దేశమని, దీనికి అందరూ సహకరించాలని కోరారు. డిప్యూటీ మేయర్ అశ్రఫ్ అలీ మహమ్మద్,కార్పొరేటర్లు వేదశ్రీ, సాయి ,కేసాని వేణుగోపాల్ రెడ్డి తదితరులు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ శరత్చంద్ర పవర్, స్థానిక సంస్థల ఇంచార్జ్ అదనపు కలెక్టర్, నల్గొండ ఆర్డీవో అశోక్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ శరత్చంద్ర ,మాజీ మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి, తహసిల్దార్ పరశురాం, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గుమ్ముల మోహన్ రెడ్డి, మాజీ కౌన్సిలర్ శ్రీనివాస్, స్థానికులు నేతి రఘుపతి, ఏడుదొడ్ల వెంకటరామిరెడ్డి తదితరులు ఉన్నారు.

# తొర్రూర్ పట్టణంలో అంబరానంటిన కాంగ్రెస్ సంబరాలు.

## భారీ ర్యాలీతో విజయోత్సాహం



తొర్రూర్ (లోకల్ గైడ్)పాలకుర్తిఎమ్మెల్యే యశస్విని రెడ్డి ని, టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ ఝాన్సీ రాజేందర్ రెడ్డి ని గజమాలతో సత్కరించిన మున్సిపల్ చైర్మన్ తూనం శ్రవణ్ కుమార్, వైస్ చైర్మన్ సోమా రజిని రాజశేఖర్, మరియు వార్డు కౌన్సిలర్లు.తొర్రూర్ పట్టణంలో మున్సిపల్ ఎన్నికల్లో చైర్మన్, వైస్ చైర్మన్ పదవులను కైవసం చేసుకున్న సందర్భంగా కాంగ్రెస్ పార్టీ శ్రేణులు భారీ స్థాయిలో విజయోత్సవ సంబరాలు నిర్వహించాయి. ఈ సందర్భంగా పట్టణంలోని ప్రధాన వీధుల గుండా జరిగిన విజయోత్సవ ర్యాలీ ఉత్సాహభరితంగా సాగింది. కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని పార్టీ జెండాలు ఊపుతూ నినాదాలతో సంబరాలు జరుపుకున్నారు.ఈ ర్యాలీని కాంగ్రెస్ పార్టీ సీపీఐ అనుబంధ సంఘాల నాయకుల ఆధ్వర్యంలో నిర్వహించారు. ర్యాలీ సందర్భంగా "జై యశస్విని రెడ్డి", "జై ఝాన్సి రెడ్డి" అంటూ మార్మోగిన నినాదాలు పట్టణమంతా రాజకీయ ఉత్సాహాన్ని రేకెత్తించాయి.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పాలకుర్తి శాసన సభ్యురాలు యశస్విని రెడ్డి , టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ ఝాన్సీ రాజేందర్ రెడ్డి హాజరై ర్యాలీలో పాల్గొన్నారు.కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటా - ఎవరికి ఏ కష్టం వచ్చినా ముందుండి చూసుకుంటా అని ఎమ్మెల్యే యశస్విని రెడ్డి అన్నారు.నియోజకవర్గం మా కుటుంబం - ప్రజలు సంతోషంగా ఉండలనేదే మా సంకల్పం టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ ఝాన్సీ రాజేందర్ రెడ్డి అన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మాట్లాడుతూ తొర్రూర్ ప్రజలు కాంగ్రెస్ పార్టీపై ఉంచిన విశ్వాసం గెలుపుగా మారిందని, ఇది ప్రజాస్వామ్య విజయమని పేర్కొన్నారు. పట్టణ అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తూ మౌలిక వసతుల అభివృద్ధి, పారిశుద్ధ్యం, తాగునీరు, రహదారులు వంటి అంశాల్లో వేగంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ప్రజల ఆశలను నెరవేర్చడంలో కాంగ్రెస్ ఎప్పుడూ ముందుంటుందని అన్నారు.టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ ఝాన్సీ రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ ఈ విజయం కార్యకర్తల అంకితభావం, నాయకత్వం, ప్రజా దైవ మద్దతు వల్లే సాధ్యమైందని అన్నారు. స్థానిక సమస్యల పరిష్కారానికి కట్టుబడి పనిచేయాలని నాయకులకు సూచిస్తూ ప్రజలకు అందుబాటులో ఉండాలని పిలుపునిచ్చారు.ర్యాలీ అనంతరం పార్టీ నాయకులు కార్యకర్తలను అభినందించి, పట్టణ ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. మొత్తం మీద ఈ విజయోత్సవ కార్యక్రమం తొర్రూర్ పట్టణంలో రాజకీయ ఉత్సాహాన్ని రెట్టింపు చేసి, కాంగ్రెస్ శ్రేణుల్లో నూతన ఉత్సాహాన్ని నింపింది.



## అంత్యక్రియలకు ఆర్థిక సహాయం



మిడ్జిల్ ఫిబ్రవరి 18: (లోకల్ గైడ్ ):మిడ్జిల్ మండలం రాణిపేట గ్రామానికి చెందిన బోయ చిన్న అంజయ్య కుమారుడు శివ (26) బైక్ ప్రమాదంలో దుర్మరణం పాలయ్యాడు. విషయం తెలుసుకున్న గ్రామపంచాయతీ విషాదం చోటుచేసుకుంది. గ్రామానికి చెందిన బోయ చిన్న అంజయ్య కుమారుడు శివ (26) బైక్ ప్రమాదంలో దుర్మరణం పాలయ్యాడుగ్రామ సర్పంచ్ మాధవి మల్లేష్ సానుభూతి వ్యక్తం చేశారు. మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించిన గ్రామ సర్పంచ్ మాధవి మల్లేష్ సానుభూతి వ్యక్తం చేశారు. అంత్యక్రియల ఖర్చుల నిమిత్తం రూ.5,000 ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, కుటుంబానికి గ్రామపంచాయతీ తరఫున అవసరమైన సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో వార్డ్ మెంబర్ శ్రీకాంత్, గ్రామ పెద్దలు జగన్, మహమూద్, మల్లేష్, ఇషాక్, పాండు, పెంటయ్య తదితరులు పాల్గొన్నారు.

## పెండింగ్ లో ఉన్న స్కాలర్ షిప్స్ రియాంబర్స్ మెంట్ విడుదల చేయాలి.




నల్గొండ ఫిబ్రవరి 18.లోకల్ గైడ్:భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ ఎఫ్ ఐ రాష్ట్ర స్థాయి విద్యా వైజ్ఞానిక శిక్షణ తరగతులు యుటిఎఫ్ జిల్లా కార్యాలయం లో నేటి నుండి రెండు రోజులు జరగనున్నాయి అని ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు ఎస్ రజినీకాంత్, టి.నాగరాజు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో విద్యార్థులు మార్పు కావాలి అని కోరుకున్నారు మార్పు తో కాంగ్రెస్ ప్రభుత్వం నీ ఎన్నికలో గెలిపించి అధికారం కట్టబెట్టి రెండు సంవత్సరాలు పూర్తి ఐన ఇప్పటి విద్యాశాఖకి మంత్రి లేక ప్రవైట్ కార్పొరేట్ విద్యాసంస్థ ల యాజమాన్యం ఇష్టం వచ్చినట్లు ఫీజు దోపిడి చేస్తున్నారు. విద్యార్థుల నుండి ఫీజు వసూలు చేస్తూనే మీ స్కాలర్ షిప్స్ ఫీజు రియాంబర్స్ మెంట్ విడుదల కాలేదు అని విద్యార్థులు మెన్ పరీక్షలకి హాల్ టికెట్స్ మంజూరు చేయటం లేదు ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులకు పై చదువులకి వెళ్ళటం కోసం సర్టిఫికెట్స్ మంజూరు చేయటం లేదు అని వారు ఆవేదన వ్యక్తం చేయటం జరిగింది. రాష్ట్ర ప్రభుత్వం మాత్రం విద్యార్థులకి ఇవ్వాల్సిన స్కాలర్ షిప్స్ ఫీజు రియాంబర్స్ మెంట్ విడుదల చేయకుండా పేద విద్యార్థుల జీవితాలతో ఆడుకుంది . ప్రజా ప్రభుత్వం అని గొప్పలు చెపుతున్న ముఖ్యమంత్రి గారు తను చూసే శాఖ లో విద్యార్థులకు ఇవ్వాల్సిన పెండింగ్ బకాయిలు విడుదల చేయాలీ అని నిరసన వ్యక్తం చేస్తే అక్రమ కేసులు పెడుతూ విద్యార్థులను విద్యాసంస్థల యాజమాన్యం నీ బెదిరింపులకు గురిచేస్తున్నారు అని వారు ఆందోళన వ్యక్తం చేశారు తక్షణమే పెండింగ్ లో ఉన్న స్కాలర్ షిప్స్ ఫీజు రియాంబర్స్ మెంట్ విడుదల చేయాలి అని వారు ప్రభుత్వం డిమాండ్ చేశారు.. ఈ కారుక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు శంకర్ మమత కిరణ్ అశోక్ రెడ్డి రాష్ట్ర కమిటి సభ్యులు నరేష్ తారాసింగ్ రమ్య శ్రీకాంత్, అక్బర్, అజయ్, భరత్, విఘ్నేష్,జిల్లా ఆఫీస్ బేరర్స్ కుర్ర సైదా నాయక్,కుంచం కావ్య, కోరే రమేష్ ,బుడిగ వేంకటేష్, మారుపాక కిరణ్, స్పందన రియాజ్,తదితరులు పాల్గొన్నారు.

## నేషనల్ ఐకాన్ అవార్డు అందుకున్న డా. పల్లె కిషోర్ కుమార్.




నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 18. (లోకల్ గైడ్)తెలుగు నాటక రంగ పద్యాల కళాకారుడిగా, తబలిస్ట్గా, స్టేషన్ సింగర్గా సంగీతాన్ని ప్రాణంగా భావిస్తూ ముందుకు సాగుతున్న డాక్టర్ పల్లె కిషోర్ కుమార్ కి నేషనల్ ఐకాన్ అవార్డు లభించడం గర్వకారణంగా నిలిచింది. సంగీతం సామాజిక సేవల రంగాల్లో ఆయన చూపుతున్న చురుకైన సేవలను గుర్తిస్తూ ఈ ప్రతిష్టాత్మక అవార్డు ప్రదానం చేశారు.డా. పల్లె కిషోర్ కుమార్ ప్రస్తుతం జనమైత్రి ఫౌండేషన్ నల్గొండ జిల్లా అధ్యక్షుడిగా పనిచేస్తూ సామాజిక కార్యక్రమాల్లో విశేష సేవలు అందిస్తున్నారు. ఇప్పటివరకు ఆయన దాదాపు 175కు పైగా జాతీయ స్థాయి అవార్డులు అందుకోవడం విశేషం. చెన్నై, బెంగళూరు, మైసూరు సహా పలు రాష్ట్రాల్లో జరిగిన కార్యక్రమాల్లో ఆయన ప్రతిభకు ప్రశంసలు దక్కాయి.ఈ విజయాలకు ప్రోత్సాహం అందించిన వారిలో ఐఏఎస్ అధికారి రెహ్మాన్, ఇన్ కామ్ టాక్స్ ఆఫీసర్ నాగేశ్వరావు, హైదరాబాదుకు చెందిన సినీ దర్శకుడు డాక్టర్ మాగంటి ప్రసాద్ బాబు, జన మైత్రి ఫౌండేషన్ వ్యవస్థాపకులు డాక్టర్ మునీర్ ఆధ్వర్యంలో మరియు ప్రముఖుల సహకారంతో డా. కిషోర్ కుమార్ తెలుగు నాటక రంగంలో మరింత గుర్తింపు తెచ్చుకుంటున్నారు.ఈ అవార్డు కార్యక్రమం ఫిబ్రవరి 17, 2026న చెన్నైలో ఘనంగా నిర్వహించబడింది. అమెరికా యూనివర్సిటీ ప్రెస్ మరియు ప్రపంచ శాంతి కోత సంస్థల ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమం కళా, సామాజిక సేవలకు అంకితమైన వ్యక్తులను సత్కరించింది.డా. పల్లె కిషోర్ కుమార్ భవిష్యత్తులో మరిన్ని అవార్డులు అందుకుంటూ, సంగీతం సామాజిక సేవల ద్వారా సమాజానికి సేవ చేయాలని అభిమానులు ఆకాంక్షిస్తున్నారు.

## 40వ డివిజన్లో అత్యధిక మెజార్టీతో గెలుపొందిన కార్పొరేటర్కు ఘన సన్మానం.



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి.ఫిబ్రవరి 18 (లోకల్ గైడ్)మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో 40వ డివిజన్ కార్పొరేటర్గా అత్యధిక మెజార్టీతో విజయం సాధించిన బొడ్డుపల్లి లక్ష్మీ శ్రీనివాస్ గారిని సావర్కర్ నగర్ కాలనీవాసులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా కాలనీ ప్రజలు పూలమాలలు, శాలువాలతో సత్కరించి తమ హర్షం వ్యక్తం చేశారు.కాలనీ అభివృద్ధి, మౌలిక సదుపాయాల పెంపు, పారిశుద్ధ్య నిర్వహణ, తాగునీటి సమస్యల పరిష్కారం వంటి అంశాల్లో చురుకుగా పనిచేయాలని స్థానికులు కోరారు. ప్రజల విశ్వాసానికి తగిన విధంగా సేవలందిస్తానని కార్పొరేటర్ బొడ్డుపల్లి లక్ష్మీ శ్రీనివాస్ హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో రవీందర్ రెడ్డి శ్రీకాంత్ శంకర్ అనంతరెడ్డి సైదులు రమేష్ బత్తుల శ్రీనివాస్ గౌడ్ కాలనీ పెద్దలు, మహిళలు, యువజన సంఘ సభ్యులు పాల్గొని శుభాకాంక్షలు తెలియజేశారు.కార్యక్రమం ఆనందోత్సాహాల మధ్య ముగిసింది.

## బంజారాల ఆరాధ్య దైవం సంత్ సేవలాల్ మహరాజ్ 287వ జయంతి వేడుకలలో మాజీమంత్రి



వనపర్తి ఫిబ్రవరి 18(లోకల్ గ్రేడ్ ):సామాజిక రుగ్మతలనుండి బంజారా జాతిని చైతన్యపరిచిన మహనీయుడు సంత్ సేవలాల్ మహరాజ్ జయంతి సందర్భంగా నివాళులు అర్పించారు. బంజారా జాతికి ప్రత్యేక గుర్తింపు తీసుకువచ్చిన సంస్కర్తగా ఆయనను స్మరించుకున్నారు.287వ జయంతి సందర్భంగా మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి జిల్లా బంజారా భవన్‌లో ఆయన చిత్రపటానికి పూలమాలలు సమర్పించి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా బంజారా నాయకులు ఆయనకు స్వాగతం పలికి సంప్రదాయ దుస్తులు బహుకరించారు.ఈ సందర్భంగా నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ, సంత్ సేవలాల్ మహరాజ్ బంజారాలను అహింస మార్గంలో చైతన్యపరిచి, సామాజిక మార్పు దిశగా నడిపించారని పేర్కొన్నారు. బంజారాలకు స్థిర నివాసాల ఏర్పాటు, సంస్కృతిసంప్రదాయాల పరిరక్షణలో ఆయన చేసిన కృషిని కొనియాడారు.బంజారా సోదరులకు ప్రత్యేక స్థలం కేటాయించి భవనం నిర్మించినట్లు తెలిపారు. భవిష్యత్తులో కూడా బంజారా సమాజానికి అండగా ఉంటానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో జిల్లా మీడియా కన్వీనర్ నందిమల్ల అశోక్, దేవర్ల నరసింహ, చిట్యాల రాము, చంద్రశేఖర్ నాయక్, జాత్రు నాయక్, ధర్మా నాయక్, నారాయణ నాయక్, టీక్యా నాయక్, రాజ్ కుమార్ నాయక్, కౌన్సిలర్ బాబు శంకరమ్మ నాయక్, జంప్ల నాయక్, భూచ్యా నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## ఓడిపోయామని అధైర్యం వద్దు కౌన్సిలర్లతో సమానంగా ప్రాధాన్యత ఉంటుంది

ఎమ్మెల్యే మేఘారెడ్డి, డిసిసి శివసేన రెడ్డి



వనపర్తి పెబ్బేరు ఫిబ్రవరి 18 (లోకల్ గ్రేడ్): మున్సిపల్ ఎన్నికల్లో ఓటమిపాలైన కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థులు ఎవరు అధైర్య పడకూడదు అని, ప్రస్తుతం గెలిచిన కౌన్సిలర్లతో పాటే మీకు ప్రాధాన్యత ఉంటుందని వనపర్తి శాసనసభ్యులు శ్రీ తూడి మేఘారెడ్డి డిసిసి అధ్యక్షులు శివసేనరెడ్డి పేర్కొన్నారు బుధవారం పెబ్బేరు మున్సిపాలిటీ చైర్మన్గా బాధ్యత లు చేపట్టిన అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్ ఉపాధ్యక్షులు సుమిత్ర ఎల్లారెడ్డి వారు పెబ్బేరు మున్సిపల్ కార్యాలయంలో సన్మానించి అభినందించారులిచైర్మన్ వైస్ చైర్మన్ బాధ్యత స్వీకరణ కార్యక్రమంలో భాగంగా పట్టణంలో అన్ని వార్డుల నుంచి కాంగ్రెస్ పార్టీ శ్రేణులు పెద్ద ఊరేగింపును నిర్వహించారు మొదట ఊరేగింపునకు హాజరైన ఎమ్మెల్యే మేఘారెడ్డి డిసిసి శివసేన రెడ్డి గ వారు గజమాలతో సత్కరించి పూల వర్షం కురిపిస్తూ బాణాసంచా కాల్చుతూ డప్పు వాయిద్యాల మధ్యన నృత్యాలు చేస్తూ ఘనంగా స్వాగతం పలికారు ఈ సందర్భంగా సుభాష్ చౌరస్తా నుంచి మున్సిపల్ కార్యాలయం వరకు చేపట్టిన భారీ ర్యాలీలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ఎంతో ఉత్సాహంగా పాల్గొని కోలాహలంగా బయలుదేరారు మహిళలు ఉత్సాహంగా నృత్యాలు చేశారుఈ సందర్భంగా వారు మాట్లాడుతూకాంగ్రెస్ పార్టీ తరపున ఎన్నికల బరిలో నిలిచిన అభ్యర్థులందరిని పెబ్బేరు పట్టణ ప్రజలు ఎంతగానో ఆదరించారనీ దాంతో పెబ్బేరు మున్సిపాలిటీ చైర్మన్గా అక్కి శ్రీనివాస్ గౌడ్, వైస్ చైర్మన్ గా సుమిత్ర ఎల్లారెడ్డి పదవి బాధ్యతలు చేపట్టారని వారు పేర్కొన్నారులిబికాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక ఎన్నో సంక్షేమ పథకాలు చేపట్టి పల్లెలను పట్టణాలను పూర్తిస్థాయిలో అభివృద్ధి చేస్తుందని వారు అన్నారులిబిపెబ్బేరు పట్టడానికి సంబంధించిన 30 పడకల ఆసుపత్రి, రోడ్డు విస్తరణ, సంత స్థల వివాదం, సీసీ రోడ్లు, వీధిలైట్లు, లాంటి అనేక మౌలిక వసతులపై దృష్టి సారించి కేవలం సంవత్సరంలో పట్టణాన్ని పూర్తిస్థాయిలో అభివృద్ధి చేస్తామన్నారు కార్యక్రమంలో నూతనంగా ఎన్నికైన కౌన్సిలర్, మాజీ కౌన్సిలర్లు, పెబ్బేరు పట్టణ కాంగ్రెస్ పార్టీ నాయకులు, మండల నాయకులు, మహిళలు, కార్యకర్తలు యువకులు, పెద్దలు పార్టీ శ్రేణులు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

## బంజారాల ఆరాధ్య దైవం సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్ చూపిన సన్మార్గాలు ప్రతి ఒక్కరికీ ఆచరణీయమని

వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘా రెడ్డి



వనపర్తి జిల్లా (లోకల్ గ్రేడ్) ఫిబ్రవరి 18సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్ 287 వ జయంతి ఉత్సవాలను బుధవారం జిల్లా గిరిజన అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో నాగవరం గ్రామ శివారులోని సేవా లాల్ బంజారా భవన్ లో సాంప్రదాయ బద్ధంగా ఘనంగా నిర్వహించారు. జిల్లాలోని నలుమూలల ఉన్న తాండాల నుండి గిరిజనులు హాజరు కాగా లంబాడి మహిళలు తమ సాంప్రదాయ దుస్తులతో వేడుకలకు హాజరయ్యారు.ముందుగా సేవాలాల్ మహారాజ్, మేరమ యాడి దేవతకు మహాబోగ్ (హోమం) కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి, వనపర్తి శాసన సభ్యులు తూడి మేఘా రెడ్డి, రాష్ట్ర క్రీడా ప్రాధికార సంస్థ చైర్మన్ శివసేనారెడ్డి, అదనపు కలెక్టర్ రెవెన్యూ ఖీమ్యా నాయక్, లంబాడి పూజారులు రాజ్ పవార్, బిక్ష్యా నాయక్ తో కలిసి సాంప్రదాయ బద్దంగా హోమంలో నెయ్యి, కడావ్ ప్రసాదం వేసి నైవేద్యం సమర్పించారు. జిల్లాలోని సమస్త ప్రజలు ఆయురారోగ్యాలు, ధన ధాన్యాలతో వర్ధిల్లె విధంగా ఆశీర్వదించాలని ప్రార్థించారు.అనంతరం జరిగిన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ సంత్ సేవాలాల్ మహారాజ్ అందరికీ ఆదర్శప్రాయుడని, జీవ హింస చేయరాదని, అబద్ధం మాట్లాడవద్దు, దొంగతనాలు చేయవద్దు, మాంసాహారం చేయవద్దని బోధించారని గుర్తు చేశారు.



బంజారాల ఆరాధ్య దైవం సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్ చూపిన సన్మార్గాలు ప్రతి ఒక్కరికీ ఆచరణీయమని చెప్పారు.శాసన సభ్యులు మేఘా రెడ్డి మాట్లాడుతూ సేవాలాల్ 287వ జయంతి వేడుకలను రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహిస్తుందన్నారు. వనపర్తి నియోజకవర్గానికి రూ.2.68 లక్షలు మంజూరు చేయడం జరిగిందని తెలిపారు. దౌర్జన్యానికి వ్యతిరేకంగా బ్రిటిష్ వారితో పోరాటం చేసిన యోధుడని అన్నారు. దొంగతనాలు చేయొద్దు, మాంసాహారం తినొద్దు అని బోధించారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ ఆఫీసర్ పి. సీతారాం నాయక్, గిరిజన అభివృద్ధి అధికారి అధికారులు, వనపర్తి మున్సిపల్ చైర్ పర్సన్ మిడిదొడ్డి మాధవి, వైస్ చైర్మన్ మధుసూదన్ గౌడ్, మార్కెట్ యార్డు చైర్మన్ శ్రీనివాస్ గౌడ్, గిరిజన సంఘాల నాయకులు, ప్రజా ప్రతినిధులు, గిరిజన ఉద్యోగులు, గిరిజన మహిళలు, విద్యార్థులు, యువత తదితరులు పాల్గొన్నారు.

## పోలీసులలో నూతనోత్సాహం, ఘనంగా ప్రారంభమైన

### -4వ తెలంగాణ రాష్ట్ర పోలీస్ స్పోర్ట్స్ మీట్-2026



సైబరాబాద్, లోకల్ గైడ్ (ప్రతినిధి కృష్ణ): తెలంగాణ రాష్ట్ర పోలీస్ విభాగం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న 4వ తెలంగాణ రాష్ట్ర పోలీస్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ మీట్-2026 శుక్రవారం తెలంగాణ రాష్ట్ర పోలీస్ ఆధ్వర్యంలో సైబరాబాద్ పోలీస్ పరేడ్ గ్రౌండ్‌లో ఘనంగా ప్రారంభమైంది. రాష్ట్ర డీజీపీ బి. శివధర్ రెడ్డి ముఖ్య అతిథిగా విచ్చేసి పోలీసుల గౌరవ వందనం స్వీకరించి క్రీడా జ్యోతిని వెలిగించి పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా 33 జిల్లాల నుండి మొత్తం 2,532 మంది క్రీడాకారులు, అందులో 300 మంది మహిళా సిబ్బంది పాల్గొనడం విశేషం. మొత్తం 31 క్రీడా విభాగాలలో పోటీలు నిర్వహించబడు తున్నాయి. మహిళలకు ప్రత్యేకంగా 14 ఈవెంట్లు కేటాయించారు. ఈ సందర్భంగా డీజీపీ మాట్లాడుతూ..గ్లోబల్ సమ్మిట్‌లు, అంతర్జాతీయ క్రీడా పోటీలు, ఎన్నికల బందోబస్తు వంటి కీలక బాధ్యతలను పోలీసులు సమర్థవంతంగా నిర్వహిస్తున్నారని అభినందించారు. క్రీడలు శారీరక, మానసిక దృఢత్వాన్ని పెంపొందించడమే కాకుండా నాయకత్వ లక్షణాలు, టీమ్ స్పిరిట్‌ను పెంచుతాయని పేర్కొన్నారు. గెలుపోటముల కంటే క్రీడాస్ఫూర్తి ముఖ్యమని, అదే స్ఫూర్తిని విధులలోను ప్రదర్శించాలని సూచించారు. సైబరాబాద్ సీపీ డాక్టర్ ఎం.రమేష్ మాట్లాడుతూ..వచ్చే నెల సైబరాబాద్ వేదికగా అఖిల భారత పోలీస్ ఫుట్‌బాల్ పోటీలకు తెలంగాణ ఆతిథ్యం ఇవ్వనుందని తెలిపారు. జాతీయ స్థాయి విజేతలకు గోల్డ్ మెడల్‌కు రూ.3 లక్షలు, సిల్వర్‌కు రూ.2 లక్షలు, బ్రాంజ్‌కు రూ.1 లక్ష నగదు ప్రోత్సాహకాలు అందజేస్తున్నట్లు వెల్లడించారు. ఈ సందర్భంగా అంతర్జాతీయ వేదికలపై రాణించిన క్రీడాకారులను పతకాలతో సన్మానించారు. డీజీపీ వాలీబాల్ మ్యాచ్‌ను వీక్షించి యంగ్ ఇండియా పోలీస్ స్కూల్ విద్యార్థులతో ముచ్చటించారు. పత్యేక ఆకర్షణగా పోలీస్ ఎక్స్‌పో పోలీస్ వెల్ఫేర్ అండ్ వెల్నెస్ కార్యక్రమాలలో భాగంగా ఏర్పాటు చేసిన ఎక్స్‌పోను డీజీపీ సతీమణి హేమ శివధర్ రెడ్డి ప్రారంభించారు. ఆరోగ్య సంరక్షణ, పౌష్టికాహారం, వ్యాయామ పరికరాలు, మిల్లెట్స్, ఆర్గానిక్ ఉత్పత్తులు, ట్రాఫిక్ సాంకేతిక పరికరాలు, డ్రగ్ టెస్టింగ్ కిట్లు తదితర స్టాళ్లు ఆకట్టుకున్నాయి. జైళ్ల శాఖ తయారు చేసిన హస్తకళా ఉత్పత్తులు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఈ కార్యక్రమంలో జైళ్లు, అగ్నిమాపక శాఖ, లా అండ్ ఆర్డర్, గ్రేహౌండ్స్, ఇంటెలిజెన్స్ తదితర ఉన్నతాధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## జేఎన్ టి యూహెచ్ సౌత్ జోన్ చెస్ పురుషుల జట్టు ఎంపిక..

### ఎంపికైన క్రీడాకారులను అభినందించిన ప్రొఫెసర్ ఎన్.ఎస్. దిలీప్ , అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ నల్లగొండ అశోక్



కుత్బుల్లాపూర్ ఫిబ్రవరి 18 (లోకల్ గైడ్ ప్రతినిధి)జేఎన్ టి యూ యూనివర్సిటీ ఇండోర్ స్టేడియం లోని సౌత్ జోన్ ఇంటర్ యూనివర్సిటీ చెస్ పురుషుల జట్టును ఎంపిక చేయడం జరిగింది. ఈ ఎంపిక ప్రక్రియ సెక్రటరీ స్పోర్ట్స్ కౌన్సిల్ ప్రొఫెసర్ ఎన్.ఎస్. దిలీప్ అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ నల్లగొండ అశోక్ ఆధ్వర్యంలో సెలక్షన్ ప్రక్రియ నిర్వహించడం జరిగింది.ఈ సెలక్షన్ ప్రక్రియలో చీఫ్ సెలెక్టర్ గా చెస్ ఆర్బిటర్ సుబ్బరాజు వ్యవహరించడం జరిగింది.ఇక్కడ ఎంపికైన క్రీడాకారులు భారతి దాసన్ యూనివర్సిటీ చెన్నైలో మార్చి 2 వ తారీకు నుండి 6 వ తారీకు వరకు జరిగే సౌత్ జోన్ ఇంటర్ యూనివర్సిటీ ఛాంపియన్ షిప్ లో ఈ జట్టు పాల్గొననున్నట్లు ప్రొఫెసర్ దిలీప్ తెలిపారు.ఈ సెలక్షన్ ప్రక్రియలో వివిధ కళాశాలల ఫిజికల్ డైరెక్టర్లు క్రీడాకారులు పాల్గొనడం జరిగింది.

## మలిదశ తెలంగాణ ఉద్యమకారుడు కీర్తిశేషులు పాపకంటి శేఖర్ 11వ వర్ధంతి

### ప్రజా కళాకారుడు, తెలంగాణ కళామతల్లి ముద్దుబిడ్డ పాప కంటి శేఖర్

### షాద్ నగర్ జేఏసీ ఆధ్వర్యంలో ఘనంగా నివాళులు

( లోకల్ గైడ్ షాద్ నగర్)రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ లో ఎంపీడీవో కార్యాలయం ఆవరణలోని అమరవీరుల స్థూపం దగ్గర తెలంగాణ మలిదశ ఉద్యమంలో కీలక పాత్ర పోషించిన ప్రజా కళాకారుడు తెలంగాణ కళామతల్లి ముద్దుబిడ్డ పాప కంటి శేఖర్ 11వ వర్ధంతి కార్యక్రమాన్ని ఘనంగా షాద్ నగర్ తాలూకా జేఏసీ నాయకులు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించడం,ఆయన ఉద్యమ సేవలను స్మరించుకోవడం వంటి కార్యక్రమాలు చేపట్టినట్లు పేర్కొన్నారు. తెలంగాణ సాధన కోసం అహర్నిశలు శ్రమించిన పాపకంటి శేఖర్ త్యాగస్ఫూర్తి, ఉద్యమ నిబద్ధత యువతకు మార్గదర్శకమని ఉద్యమ నాయకులు పేర్కొన్నారు. ఆయన ఆశయాలను కొనసాగించడం ప్రతి తెలంగాణవాసి బాధ్యత అని అన్నారు. ఈ వర్ధంతి కార్యక్రమానికి ఉద్యమకారులు, ప్రజా ప్రతినిధులు, అభిమానులు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేసి పాప కంటి శేఖర్ కు జోహార్లు అర్పించారు. ఇట్టి కార్యక్రమంలో తాలూకా చైర్మన్ ఏం జనార్ధన్,వైస్ చైర్మన్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ టీ కరుణాకర్, తాలూకా కన్వీనర్ గ్రంథాలయ కమిటీ వైస్ చైర్మన్ నక్క బాల్ రాజ్ యాదవ్, హెల్త్ సూపర్వైజర్ జక్కుల శ్రీనివాస్, కొందుర్గు మండల మాజీ వైస్ ఎంపీపీ మంగులాల్ నాయక్, సిఐటియు రాజు నాయక్, పాప కంటి శేఖర్ తమ్ముడు. పాపగంటి కృష్ణ, మాణిక్యం సీతారాం, భీష్వ కృష్ణయ్య, మందారం నర్సింలు, ఏఐఎస్ఎఫ్ పవన్, రవీంద్రనాథ్, ఆర్టీసీ అర్జున్ కుమార్, కేశంపేట్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గూడ వీరేశం, గాయకుడు శివ,చౌదరి గూడెం మండలం ఎలుకగూడెం సర్పంచ్ చాకలి బందయ్య,పద్మారం మాజీ సర్పంచ్ చెన్ని గారి నర్సింలు, మార్కెట్ కమిటీ డైరెక్టర్ చెన్నవరం వెంకట్ నర్సింహారెడ్డి, పద్మారం వెంకటేష్ యాదవ్,ఎస్సీ సెల్ కన్వీనర్ అశోక్, భీమయ్య, వెంకటేష్ కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షుడు నవీన్, కృష్ణకుమార్ లు ఘనంగా నివాళులర్పించడం జరిగింది..

## బూర్గుల లో అంగడి (సంత )నిర్వహణకు శ్రీకారం మార్చ్ 5. 2026 గురువారం నుంచి ప్రారంభం

### ప్రతి గురువారం బూర్గుల గ్రామ అంగడి ప్రారంభించనున్న సర్పంచ్ రాజగోపాల్ రెడ్డి



( లోకల్ గైడ్ షాద్ నగర్)రంగారెడ్డి జిల్లా ఫరూక్నగర్ మండల పరిధిలోని బూర్గుల గ్రామంలో మార్చ్ 5 గురువారం నాడు బూరుగుల సర్పంచ్ చిలుకమర్రి రాజగోపాల్ రెడ్డి ఆధ్వర్యంలో అంగడి (సంత) ను ఘనంగా ప్రారంభించనున్నారు. మార్చి నుంచి ఏర్పాటు చేసే అంగడి బూరుగుల్ల చుట్టుప్రక్కల ఉన్న తాండలు మరియు గ్రామాల ప్రజలు పాల్గొని ఈ అంగడి ను విజయవంతం చేయాలని మరియు బూర్గుల గ్రామపంచాయతీ అభివృద్ధికి సహకారం అందించాలని సర్పంచ్ రాజగోపాల్ రెడ్డి మీడియా ద్వారా తెలిపారు. అంగడికి కావలసిన అన్ని సౌకర్యాలు కల్పిస్తామని ప్రజలకు ఏ అవసరం ఉన్న తమ దృష్టికి తీసుకురావాలని సర్పంచ్ రాజగోపాల్ రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో బూర్గుల పంచాయతీ కార్యదర్శి వాసవ చారి, సర్పంచ్ రాజగోపాల్ రెడ్డి మరియు ఉప సర్పంచ్ శివలీల మరియు వార్డ్ సభ్యులు కవిత, సత్యనారాయణ, పవన్ కుమార్, సంతోష్ కుమార్ గౌడ్, హరిస్వర్, శేఖర్, జంగయ్య, రాము తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ జనసేన పార్టీ లో భారీగా చేరికలు:

### కండువా కప్పి పార్టీ లోకి ఆహ్వానించిన ఇంచార్జి నేమూరి శంకర్ గౌడ్




కుత్బుల్లాపూర్ ఫిబ్రవరి 18 (లోకల్ గైడ్ ప్రతినిధి)మేడ్చల్ నియోజకవర్గం, రంగారెడ్డి జిల్లా, కీసర మండలం పరిధిలోని న్యూ హనుమాన్ నగర్ కాలనీ, రోడ్ నెం.2 నుండి సుమారు 50 కుటుంబాలు కూకట్ పల్లి జనసేన పార్టీ కార్యాలయంలో ఘనంగా జనసేన పార్టీలో చేరారు. ఈ చేరిక కార్యక్రమం తెలంగాణ జనసేన పార్టీ ఇంచార్జి నేమూరి శంకర్ గౌడ్ చేతుల మీదుగా, బొర్రా వెంకట అప్పారావు ఆధ్వర్యంలో జరిగింది. సామాజిక సేవకురాలు బి. వనజ , అలాగే జహంగీర్ , హరి ప్రసాద్ , శివ , రాజు , వంశీ , అభి , దినేష్ , వాసు, సత్య , తేజు , సాయి , భాగ్య , కుమారి , వాణి, జ్యోతి , వరప్రసాద్ , కృష్ణ , డేవిడ్ , నవీన్ , అడ్డగుట్ట ( సికింద్రాబాద్) నుండి బి. సంపత్, పి. శ్రీనివాస్ తదితరులు జనసేన అధినేత ఆంధ్రరాష్ట్రఉపముఖ్యమంత్రివర్యులు పవన్ కళ్యాణ్ ఆశయాలు, సిద్ధాంతాల పట్ల నమ్మకంతో పార్టీ కండువాలు కప్పుకొని జనసేన పార్టీ లో చేరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర యువ నాయకులు యడమ రాజేష్, జీహెచ్ ఏం సి అడ్ హాక్ కమిటీ సభ్యులు కొల్లా శంకర్, వెంకటేశ్వరరావు, మహేష్, జనసైనికులు, వీర మహిళల ఆధ్వర్యంలో కార్యక్రమం విజయవంతంగా నిర్వహించబడింది.

# వీధి కుక్కల నియంత్రణకు చర్యలు తీసుకోవాలి జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్




నారాయణపేట ఫిబ్రవరి 18:( లోకల్ గైడ్ :వీధి కుక్కల నియంత్రణకు సుప్రీంకోర్టు మార్గదర్శకాల ప్రకారం కార్యాచరణ జంతు జనన నియంత్రణ, రేబిస్ టీకాలపై ప్రత్యేక దృష్టి పెట్టి స్టెరిలైజేషన్ వేగవంతం చేస్తూనే, ప్రమాదకరమైన కుక్కల కోసం ప్రత్యేక షెల్టర్లు ఏర్పాటు చేయాలని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ సూచించారు. ప్రజలు భయాందోళనలకు గురికా కుండా ఉండటానికి, వీధి కుక్కలకు ఆహారం పెట్టే ప్రదేశాలను నియంత్రిస్తూ కీలక నిర్ణయాలు తీసుకోవాలన్నారు.బుధవారం జిల్లా కలెక్టరేట్ లోని వీసీ హాల్ లో జిల్లా పశు సంవర్ధక శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూఎ బి సి ,టీకాలు: 2023 నియమా ల ప్రకారం కుక్కలకు స్టెరిలైజేషన్, రేబిస్ టీకాలు వేసి, పట్టుకున్న చోటే వదిలివేయాలని,ప్రత్యేక ఆహార జోన్లు: రోడ్లపై, నడిచే దారుల్లో కుక్కలకు ఆహారం పెట్టడం నిషేధించి, ప్రత్యేక ప్రాంతాలు ఏర్పాటు చేయాలన్నారు.

సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు కుక్కల జనాభా నియంత్రణలో నిర్లక్ష్యం వహించవద్దని, శాస్త్రీయ పద్ధతులు పాటించాలని హైకోర్టు ఆదేశాలు జారీ చేయడం జరిగిందని తెలిపారు.వీధి కుక్కల నియంత్రణకు జంతు సంక్షేమ చట్టాలను పాటిస్తూనే, ప్రజా భద్రతను కూడా దృష్టిలో ఉంచుకోవాలన్నారు. జిల్లాలో వీధి కుక్కల బెడద చాలా ఉందని తెలిపారు. వీధి కుక్కల విషయంలో సుప్రీంకోర్టు జారీచేసిన మార్గదర్శకాలను అనుసరిస్తూ వాటిని ప్రతీ గ్రామంలో ఊరి బయట ఒక సెల్టర్ ఏర్పాటు చేసి, వీధి కుక్కలను అక్కడికి తరలించి అక్కడే వాటికి ఫుడ్, తాగునీటి వసతి కల్పించాలన్నారు. అలాగే జిల్లాలోని ప్రభుత్వ, ప్రైవేట్ కార్యాలయాలు, పాఠశాలలు, ఇతర సముదాయాలలో ఇక పై వీధి కుక్కల సంచారం ఉండకుండా చుట్టూ కట్టుదిట్టమైన ప్రహరీలను ఏర్పాటు చేయాలని కలెక్టర్ సూచించారు. సమావేశంలో జిల్లా పశు సంవర్ధక శాఖ అధికారి ఈశ్వర్ రెడ్డి మాట్లాడుతూ ప్రతీ మున్సిపాలిటీ కేంద్రంలో, ప్రతి మండల కేంద్రంలో తప్పనిసరిగా ఒక ఎనిమల్ కేర్ సెంటర్ ను ఏర్పాటు చేయాలని, గ్రామాల వారీగా ఉన్న కుక్కల సంఖ్య లెక్కించి వాటిని ఎనిమల్ కేర్ సెంటర్ కు తరలించి, వ్యాక్సినేషన్, స్టెరిలైజేషన్ చేయించి, ఎక్కడి నుంచి వాటిని తీసుకువచ్చామో తిరిగి అక్కడే వదిలి పెట్టాలని ఆయన తెలిపారు. ప్రస్తుతం నారాయణపేట మున్సిపాలిటీ పరిధిలో ఒకే ఒక్క ఎనిమల్ కేర్ సెంటర్ ( డంపింగ్ యార్డ్ వద్ద) ఉందని, బ్లూ క్రాస్ సహకారంతో ఎన్ జీ ఓ తో ఒప్పందం చేసుకుని పట్టణంలోని వీధి కుక్కలను అక్కడికి తరలించి స్టెరిలైజేషన్ ( సంతాన నిరోధక శస్త్ర చికిత్స) చేసి తిరిగి వాటిని ఎక్కడి నుంచి తీసుకువచ్చామో అక్కడే వదిలి పెట్టాల్సి ఉంటుందన్నారు. కేవలం వీధి కుక్కలే కాకుండా జాతీయ రహదారులు, రోడ్లపై తిరిగే ఆవులు, ఎద్దులను గో శాల కు తరలించాలన్నారు. జిల్లా లోని మక్తల్, కోస్గి, మద్దూరు మున్సిపాలిటీలలో ఎనిమల్ కేర్ సెంటర్ లను వీలైనంత త్వరగా ఏర్పాటు చేయాలని ఆయన సూచించారు. అప్పటి వరకు నారాయణపేట లో ఉన్న ఎనిమల్ కేర్ సెంటర్ కు జిల్లాలోని అన్ని గ్రామాలలోని వీధి కుక్కలను తీసుకువచ్చి స్టెరిలైజేషన్ చేయించి, తిరిగి ఆయా గ్రామాలకు వాటిని తరలించే విధంగా తగిన చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. అనంతరం జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్.. జిల్లాలో ఉపాధి హామీ పథకం పనులు మందకొడిగా సాగుతున్నాయని, వేగవంతం చేయాలని ఆదేశించారు. గ్రామాలు, మండలాలకు ఇచ్చిన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలలో టార్గెట్లను అచీవ్ చేయాలన్నారు. ఈ సమావేశంలో నారాయణపేట మక్తల్ మద్దూర్ మున్సిపాలిటీల కమీషనర్లు నర్సయ్య, శ్రీ రాములు,శ్రీకాంత్, అగ్ని మండలాల ఎంపీడీవోలు పాల్గొన్నారు.

# వెంకమ్మగూడలో భ్రమరాంబిక మల్లికార్జున స్వామి కళ్యాణోత్సవం

పాల్గొన్న ఎమ్మెల్సీ నాగరకుంట నవీన్ రెడ్డి



( లోకల్ గైడ్ షాద్ నగర్) నందిగామ మండల పరిధిలోని వెంకమ్మగూడ గ్రామంలో మహాశివరాత్రి సందర్భంగా నాలుగవ రోజు భ్రమరాంబిక మల్లికార్జున స్వామి కళ్యాణోత్సవం అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ వేడుకలకు ఎమ్మెల్సీ నవీన్ కుమార్ రెడ్డి హాజరై ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. ఆలయ పూజారులు వీరేశం, శివానందం కర్ణాకర్ మల్లికార్జున్ వేదమంత్రోచ్చారణల మధ్య స్వామివారికి అనంతరం కళ్యాణ మహోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ నవీన్ కుమార్ రెడ్డి గ్రామ ప్రజల సంక్షేమం, శాంతి సౌభాగ్యాలు కలగాలని ప్రార్థించారు. మహాశివరాత్రి వేడుకలు గ్రామంలో భక్తి శ్రద్ధలతో కొనసాగుతున్నాయని తెలిపారు. కార్యక్రమంలో వెంకమ్మగూడ సర్పంచ్ గొర్లపల్లి అశోక్, వీర్లపల్లి సర్పంచ్ చిందం పాండు, మామిడి పల్లి సర్పంచ్ హన్మంత్ రెడ్డి, మొదల్లగూడ సర్పంచ్ పెంద్యాల అరుణ రాజు, బీఆర్ఎస్ నాయకులు జంగిలి కుమార్, శ్రీశైలం, వార్డు మెంబెర్స్ గుండాల శ్రీనివాస్ ఎర్రమోళ్ల జగన్ గుండాల రవి, మరియు గొరిగే వెంకటేష్, భగవాన్ రాజు, చేగు శ్రవణ్, కుమ్మరి సురేష్, భరత్ గ్రామ పెద్దలు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## ఎస్ ఎస్ సి, ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలకు పకడ్బందీగా ఏర్పాట్లు పూర్తి చేయాలి

హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్



హనుమకొండ జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 18 (లోకల్ గైడ్ న్యూస్):పదో తరగతి, ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలు సజావుగా నిర్వహించేందుకు సంబంధిత శాఖలు సమన్వయంతో పకడ్బందీగా ఏర్పాట్లను పూర్తిచేయాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ అన్నారు. బుధవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ లో ఏర్పాటు చేసిన ఇంటర్మీడియట్, పదో తరగతి వార్షిక పరీక్షలకు సంబంధించిన ఏర్పాట్లు, నిర్వహణ అంశాలపై వివిధ శాఖల అధికారులతో సమన్వయ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ మాట్లాడుతూ పరీక్షా సమయానికి ముందే విద్యార్థులు పరీక్షా కేంద్రాల్లో ఉండే విధంగా చర్యలు చేపట్టాలని, అందుకు విద్యార్థులకు అవగాహన కల్పించాలని అన్నారు. పరీక్షా సమయంలో విద్యార్థులకు ఇబ్బందులు కలగకుండా ఆర్టీసీ బస్సులు ఏర్పాటు చేయాలని, అవసరమైన చోట్ల ప్రత్యేక బస్సులు ఏర్పాటు చేయాలని ఆర్టీసీ అధికారులను ఆదేశించారు. జిల్లాలో 52 సెంటర్లలో మొదటి సంవత్సరం విద్యార్థులు 18,590 మంది పరీక్షలు రాయడం జరుగుతుందని, అదేవిధంగా20004 మంది విద్యార్థులు రెండవ సంవత్సరం పరీక్షలు రాయడం జరుగుతుందని పేర్కొన్నారు. అందుకుగాను పరీక్షా కేంద్రాలలో శానిటేషన్,, త్రాగునీరు, తదితర సదుపాయాలు కల్పించడంతోపాటు ప్రతి సెంటర్లో రెండు నుంచి మూడు సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. పరీక్షా కేంద్రాల్లో ఎటువంటి సెల్ ఫోన్లు అనుమతించబడవని అంతేకాకుండా ఎటువంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా నిరంతరం ఫ్లయింగ్ స్క్వాడ్ పర్యవేక్షణలో పరీక్షలు సజావుగా సాగేందుకు చర్యలు చేపట్టడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. పరీక్ష సమయానికి ముందు కస్టోడియన్ అధికారులు పోలీసు వారి సహకారంతో పరీక్షా కేంద్రాలకు ప్రశ్న పత్రాలు పంపడం జరుగుతుందని అన్నారు. మార్చి 14 నుండి నిర్వహించే ఎస్ ఎస్ సి వార్షిక పరీక్షలకు జిల్లాలో 64 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని చెప్పారు. 12 079 మంది విద్యార్థులు పరీక్షలు రాయనున్నారని తెలిపారు. ఆయా పరీక్ష కేంద్రాలు మౌలిక వసతులు పూర్తి చేయాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు.

## షాద్ నగర్ మున్సిపాలిటీ చైర్మన్గా ఎన్నికైన అగనూరు బసవేశ్వరప్పకు ఘన సన్మానం



( లోకల్ గైడ్ షాద్ నగర్)షాద్‌నగర్ మున్సిపల్ చైర్మన్ పదవిని చేపట్టిన అగనూరు బసవేశ్వరప్పను బుధవారం సామాజిక కార్యకర్త నీల రవీందర్ మరియు గంతల శివరాజు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వారు ఆయనకు శాలువాతో ఘనంగా సన్మానించి ప్రత్యేక శు భాకాంక్షలు తెలియజేశారు. అభివృద్ధిపై ఆకాంక్ష: షాద్‌నగర్ పట్టణ అభివృద్ధిలో అగనూరు బసవేశ్వరప్ప తనదైన ముద్ర వేస్తారని, ప్రజల సమస్యల పరిష్కారమే ధ్యేయంగా పనిచేస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. నీల రవీందర్ మరియు గంతల శివరాజు మాట్లాడుతూ.. మున్సిపాలిటీ పరిధిలోని పేద ప్రజలకు ప్రభుత్వ పథకాలు అందేలా చూడాలని, మౌలిక సదుపాయాల కల్పనకు ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు. అందరి సహకారంతో షాద్‌నగర్‌ను ఆదర్శవంతమైన మున్సిపాలిటీగా తీర్చిదిద్దుతానని, ప్రజా సమస్యల పరిష్కారానికి ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని బసవేశ్వరప్ప అన్నారు

## భూత్పూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని అకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ విజయేందీర బోయి.

– వైద్యులతో నేరుగా మాట్లాడి వైద్యం అందుతున్న తీరును తెలుసుకున్న కలెక్టర్




మహబూబ్ నగర్ ఫిబ్రవరి 18 (లోకల్ గైడ్ ప్రతినిధి జీవి గౌడ్)మహబూబ్నగర్ జిల్లా భూత్పూర్ మండలంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని బుధవారం మహబూబ్నగర్ జిల్లా కలెక్టర్ విజయేందీర బోయి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆసుపత్రికి వచ్చిన రోగులతో మాట్లాడుతూ వృద్ధురాల్ని వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఓ.పి.లో వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఇన్ పేషంట్ వార్డ్, ల్యాబ్, ఔషధాలను, ప్రసూతి తదితర విభాగాలను పరిశీలించారు. ఆసుపత్రిలో డెలివరీల గురించి తెలుసుకున్నారు ప్రతి నెల గర్భిణీల జాబితా ప్రకారం వారికి చెకప్ లు వైద్య సేవలు అందించాలని అన్నారు. ఈనెల ఎన్ని డెలివరీ అయ్యాయి? 4 డెలివరీలు అయినట్లు మెడికల్ ఆఫీసర్ తెలిపారు ఆసుపత్రి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఆదేశించారు.

## భూత్పూర్ కె.జి.బి.వి లను తనిఖీ చేసిన కలెక్టర్

- ఆసుపత్రి పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలనీ ఆదేశం



మహబూబ్నగర్ ఫిబ్రవరి 18 (లోకల్ గైడ్ ప్రతినిధి జీ.వి గౌడ్)మహబూబ్నగర్ జిల్లా భూత్పూర్ మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం ను బుధవారం జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి ఆకస్మికంగా తనిఖీ చేశారు. కలెక్టర్ ముందుగా పాఠశాలలో పదవ తరగతి విద్యార్థులు ప్రీ ఫైనల్ ఎగ్జామ్ రాసిన హిందీ పేపర్ పరిశీలించారు. విద్యార్థులను ఈరోజు హిందీ ఎగ్జామ్ ఎలా రాశారు అని అడిగారు? అక్కడున్న విద్యార్థులతో ముఖాముఖిగా మాట్లాడుతూ అక్కడున్న విద్యార్థులతో హిందీ ఎగ్జామ్ పేపర్ ను చదివించింది. కేజీబీవీలో మధ్యాహ్న భోజనం కూడా పరిశీలించారు. విద్యార్థులతో కలిసి భోజనం చేస్తున్న సందర్భంలో విద్యార్థులతో మాట్లాడుతూ ప్రతి విద్యార్థి లక్ష్యం నిర్దేశించుకొని ఉన్నత విద్య అభ్యసించాలని అన్నారు ప్రతిరోజు విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనం అందుతుందా, ఆహార నాణ్యత ఎలా ఉంది విద్యార్థులని అడిగి తెలుసుకున్నారు పాఠశాల ఆవరణ లో ఆడుకోడానికి ప్లై గ్రౌండ్, షెడ్డు నిర్మాణం కు అంచనాలు రూపొందించి ప్రతిపాదనలు పంపాలని పంచాయతీ రాజ్ ఇంజనీరింగ్ అధికారిని ఆదేశించారు. ఉపాధ్యాయులు విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని సూచించారు

## పట్టణద్వారకాపురి కాలనీ- సత్తుపల్లి ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో



సత్తుపల్లి :లోకల్ గైడ్ :పట్టణద్వారకాపురి కాలనీ- సత్తుపల్లి ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో - వేంసూరు మండలం కు చెందిన 55 మంది కీ కళ్యాణ లక్ష్మి మరియు షాదీ ముబారక్ చెక్కులు 55,06,380 రూపాయలు విలువ గల చెక్కులను లబ్ధిదారులకు అందించారు మరియు వేంసూరు మండలం కు చెందిన 38 మంది సిఎంర్ఫ్ లబ్ధిదారులకు 12,58,500 రూపాయలు విలువ గల చెక్కులను లబ్ధిదారులకు అందించిన.... సత్తుపల్లి నియోజకవర్గం శాసన సభ్యురాలు శ్రీమతి డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ గారు... ఈ కార్యక్రమంలో సత్తుపల్లి మున్సిపల్ చైర్మన్ రెహానా బేగం కమల్ పాషా, మున్సిపల్ వైస్ చైర్మన్ బొంతు సుమలత వేణు, సత్తుపల్లి ఏఎంసి చైర్మన్ దోమ ఆనంద్ , వేంసూరు ఎమ్మార్వో సత్తుపల్లి ఎమ్మార్వో ప్రభుత్వ అధికారులు, సత్తుపల్లి మున్సిపల్ కౌన్సిలర్స్, సత్తుపల్లి కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శివా వేణు, వేంసూరు మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చంద్రశేఖర్ రెడ్డి , సీనియర్ నాయకులు చల్లగుళ్ల నరసింహ రావు, సోమిరెడ్డి సత్తుపల్లి మరియు వేంసూరు మండల పట్టణ కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు, మహిళ, యూత్, నాయకులు, లబ్ధిదారులు పాల్గొన్నారు..

## ఉపాధి హామీ పనులను పరిశీలించిన జిల్లా పాలనాధికారి ఆశిష్ సాంగ్వాన్.



లోకల్ గైడ్ తెలంగాణ కామరెడ్డి ప్రతినిధి:సదాశివ నగర్ మండలం తిర్మన్ పల్లి పరిధిలో భూగర్భ జలాల సంరక్షణ లక్ష్యంగా ఉపాధి హామీ పథకం ద్వారా చేపడుతున్న కాంటూరు కందకాల నిర్మాణ పనులను జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ బుధవారం .ప్రత్యక్షంగా పరిశీలించారు. గ్రామ శివారులో సాగుతున్న కాంటూరు కందకాల తవ్వకాలు భూగర్భ జలాల నిల్వలను పెంపొందించడంలో కీలక పాత్ర పోషిస్తాయని కలెక్టర్ పేర్కొన్నారు. పనుల నాణ్యత, కొలతలు, సాంకేతిక ప్రమాణాల అమలు వంటి అంశాలపై సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. నిర్దేశిత ప్రమాణాల ప్రకారం పనులు పూర్తిచేయాలని ఆదేశించారు. ఈ సందర్భంగా ఉపాధి హామీ పనులు నిర్వహిస్తున్న కార్మికులకు తాగునీరు, నీడ, ప్రాథమిక వైద్య సదుపాయాలు తదితర వసతుల పై ఆరా తీశారు. కార్మికులకు అవసరమైన అన్ని సౌకర్యాలు కల్పించాలనే దిశగా అధికారులకు సూచనలు ఇచ్చారు. ఉపాధి హామీ పథకం ద్వారా చేపట్టే పనులు గ్రామీణ ప్రాంతాల్లో నీటి వనరుల అభివృద్ధికి తోడ్పడటమే కాకుండా, స్థానికులకు ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నాయని కలెక్టర్ తెలిపారు. అధికారులు సమన్వయంతో పనిచేసి పనులను వేగవంతంగా, నాణ్యతతో పూర్తి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డి ఆర్ డి ఆర్ ఓ సురేందర్, ప్రత్యేక అధికారి సతీష్, డిపిఆర్ఓ. మండల స్థాయి అధికారులు, సాంకేతిక సిబ్బంది గ్రామ సర్పంచ్ లాల్ సింగ్, తదితరులు పాల్గొన్నారు.

## వేసవిలో నీటి ఎద్దడి రానివ్వం మున్సిపల్ చైర్‌పర్సన్ ఇప్ప ఉమారాణి శ్రీనివాస్

ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ సూచనలతో తాగునీటి నివారణకు ప్రణాళిక.



లోకల్ గైడ్ తెలంగాణ కామారెడ్డి ప్రతినిధి :రాబోయే వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకుని కామారెడ్డి పట్టణ ప్రజలకు తాగునీటి ఇబ్బందులు కలగకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని మున్సిపల్ చైర్‌పర్సన్ ఇప్ప ఉమారాణి శ్రీనివాస్ అధికారులను ఆదేశించారు. ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ షబ్బీర్ అలీ సూచన మేరకు బుధవారం ఆమె పట్టణంలోని బుర్ర మత్తడి, ఫిల్టర్ బెడ్లను మున్సిపల్ అధికారులతో కలిసి క్షేత్రస్థాయిలో సందర్శించారు. ఈ సందర్భంగా ఫిల్టర్ బెడ్ల పనితీరును పరిశీలించిన అనంతరం ఆమె మాట్లాడుతూ.. పట్టణంలో రాబోయే వేసవిలో తాగునీటి ఎద్దడి తలెత్తకుండా యుద్ధ ప్రాతిపదికన చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. బుర్ర మత్తడి వద్ద ప్రస్తుతం ఉన్న వనరులకు అదనంగా మరో మూడు కొత్త బోర్లు వేయించాలని, వీటికి అంతరాయం లేని విద్యుత్ సరఫరా కోసం ప్రత్యేకంగా ట్రాన్స్‌ఫార్మర్ల ఏర్పాటు చేయాలని మున్సిపల్ కమిషనర్ రాజేందర్ రెడ్డి, ఏఈ వేణు ప్రసాద్‌లకు ఆదేశాలు జారీ చేశారు. ముఖ్యంగా ఫిల్టర్ బెడ్ల వద్ద పరిశుభ్రత విషయంలో రాజీ పడకూడదని, ప్రజలకు స్వచ్ఛమైన నీటిని అందించాలని సూచించారు. ప్రతి ఇంటికి తాగునీరు సక్రమంగా అందేలా అధికారులు నిరంతరం పర్యవేక్షించాలని కోరారు. వేసవి ప్రణాళికలో ఏవైనా లోపాలు ఉంటే సహించేది లేదని ఆమె హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ రాజేందర్ రెడ్డి, ఏఈ వేణు ప్రసాద్‌లతో పాటు మున్సిపల్ కౌన్సిలర్లు అన్వర్, కాల్ల గణేష్, భాస్కర్ గౌడ్, గడ్డమీద మహేష్, అంజద్, లడ్డు, భూపతి, గంగాధర్, వాజిద్, లోలం శ్రీనివాస్, జెర్సీ నర్సింహులు, మామిడి లక్ష్మణ్, కె. లలిత, బబ్లు, మాజీద్, జావేద్, యూనుస్, సిద్దిఖ్, గ్యార సాయిలు, మన్సూర్, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సమాజ సేవలో రక్తదాతల సేవాసమితి అత్యవసరంగా రక్తదానం చేసిన సంపంగే రావు

జిల్లా రక్తదాతల సేవా సమితి

నిర్వాహకులు బోనగిరి శివకుమార్



తెలంగాణ కామారెడ్డి ప్రతినిధి లోకల్ గైడ్:కామారెడ్డి:అత్యవసరంగా కామారెడ్డి లోని ఓ ప్రైవేట్ హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న ముత్యంపేట గ్రామానికి చెందిన రాజు అనే పేషెంట్ కు ఆపరేషన్ నిమిత్తం అత్యవసరంగా ఏ పాజిటివ్ గ్రూప్ గల రక్తం అవసరం ఉండగా ఒక్క ఫోన్ కాల్ తో రక్తదానానికి ముందుకు వచ్చిన మన కామారెడ్డికి చెందిన సంపంగే రావు హుటాహుటిన వచ్చి రక్తదానం చేయడం జరిగింది. ఈ సందర్భంగా అత్యవసరంగా రక్తదానం చేసిన రక్తదాతకు కామారెడ్డి జిల్లా రక్తదాతల సేవా సమితి నిర్వాహకులు బోనగిరి శివకుమార్, ముదాం శ్రీధర్ పటేల్‌లి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పేషంట్ కుటుంబసభ్యులు, బ్లడ్ బ్యాంక్ ప్రతినిధులు పాల్గొన్నారు.

## చెరుకు లోడుతో వెళ్తున్న ఎడ్ల బండ్లను ఢీకొన్న కంటైనర్.. రెండు ఎడ్లు మృతి




లోకల్ గైడ్ తెలంగాణ కామారెడ్డి ప్రతినిధి:కామారెడ్డి : జాతీయ రహదారిపై నుంచి గాయత్రి షుగర్‌ఫ్యాక్టరీకు చెరుకు లోడుతో వెళ్తున్న ఎడ్ల బండిని కంటైనర్ ఢీకొనడంతో రెండు ఎడ్లు మృతి చెందగా, మరో రెండు ఎడ్లు, ఓ వ్యక్తికి గాయాలయ్యాయి. ఈ ఘటన సదాశివనగర్ మండలంలోని అడ్లూర్ ఎల్లారెడ్డి శివారులో బుధవారం తెల్లవారుజామున చోటుచేసుకుంది. పోలీసుల కథనం ప్రకారం నారాయణఖేడ్ కు చెందిన చెరుకు కొట్టే కూలీలు ప్రతి ఏడాది మాదిరిగానే ఈ సంవత్సరం కూడా చెరుకు కొట్టడానికి వచ్చారు. ఈ క్రమంలో నాలుగు ఎడ్ల బండ్ల పై చెరకు లోడ్ చేసి బుధవారం తెల్లవారుజామున అడ్లూర్ ఎల్లారెడ్డి వద్దనున్న గాయత్రి షుగర్ ఫ్యాక్టరీ కి బయలుదేరారు. అడ్లూర్ ఎల్లారెడ్డి శివారులో కి రాగానే కర్ణాటకకు చెందిన కంటైనర్ వేగంగా దూసుకు వచ్చి ఎడ్ల బండ్లను ఢీకొడుతూ ముందుకు వెళ్లింది. ఈ ఘటనలో రెండు ఎడ్లు అక్కడికక్కడే మృతి చెందగా, మరో రెండు ఎడ్లకు తీవ్ర గాయాలయ్యాయి. అలాగే ఓ వ్యక్తికి కూడా గాయాలయ్యాయి. గాయపడిన వ్యక్తిని చికిత్స నిమిత్తం నిజామాబాద్ ప్రభుత్వ ఆస్పత్రికి తరలించినట్లు సమాచారం. పోలీసులు ఘటనాస్థలికి చేరుకుని వివరాలు సేకరించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేసి షబ్బీర్ అలీపై గెలవాలి : కాంగ్రెస్ నాయకులు డిమాండ్



లోకల్ గైడ్ తెలంగాణ కామారెడ్డి ప్రతినిధి:ఎమ్మెల్యేకు దమ్ముంటే తన పదవికి రాజీనామా చేసి తమ నాయకుడు షబ్బీర్ అలీపై గెలవాలని కాంగ్రెస్ నాయకులు సవాల్ విసిరారు. నియోజకవర్గ కాంగ్రెస్ కార్యాలయంలో బుధవారం మీడియాతో మాట్లాడారు. షబ్బీర్ అలీని దూషిస్తే ఎమ్మెల్యే తన తండ్రిని దూషించినట్టేనన్నారు. ఎమ్మెల్యేకు రాజకీయ భిక్ష పెట్టింది షబ్బీర్ అలీనే అని పేర్కొన్నారు. జెడ్పీ చైర్మన్‌గా ఉన్నప్పుడు కామారెడ్డికి కేవీఆర్ చేసిందేమిటో చెప్పాలని నాయకులు డిమాండ్ చేశారు. ఊరూరా ఏర్పాటు చేసిన ఫిర్యాదు పెట్టెల ద్వారా ఎన్ని సమస్యలు పరిష్కరించారో చెప్పాలన్నారు. ఎన్నికల అఫిడవిట్‌లో ఒక బెంజ్ కారు, ప్రతినెలా రూ.4.91 లక్షల ఐటీ రిటర్న్ చూపిన ఎమ్మెల్యే రూ.150 కోట్లు ఎక్కడినుంచి తెస్తారని ప్రశ్నించారు. కత్తిపోట్ల ఘటనపై నాడు రాష్ట్రంలో పదేళ్లు బీఆర్ఎస్, కేంద్రంలో బీజేపీ ఉందని అప్పుడేం చేశారని ప్రశ్నించారు. కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం ఉందని, దమ్ముంటే సీబీఐతో విచారణ జరిపించాలని డిమాండ్ శారు. కత్తిపోట్ల ఘటనపై మరోసారి మాట్లాడితే ఉరికిస్తామని హెచ్చరించారు. ప్రెస్ మీట్ పెట్టి వ్యక్తిగత ఆరోపణలు చేసింది వాళ్లేనని, తేదీ సమయం చెప్తే చర్చకు వస్తామన్నారు. సమావేశంలో పట్టణ అధ్యక్షుడు పండ్ల రాజు, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు గుడుగుల శ్రీనివాస్, భిక్కనూరు మార్కెట్ కమిటీ చైర్మన్ పాత రాజు, మాచారెడ్డి, బీబీపేట మండల అధ్యక్షులు నౌశిలాల్, రమేష్ పాల్గొన్నారు.

## కేసుల దర్యాప్తులో పారదర్శకతను పెంచాలి: ఎస్పీ రాజేష్ చంద్ర



లోకల్ గైడ్ తెలంగాణా కామారెడ్డి ప్రతినిధి :కేసుల దర్యాప్తులో పారదర్శకతను పెంచాలని ఎస్పీ రాజేష్ చంద్ర పోలీసు అధికారులను ఆదేశించారు. బుధవారం జిల్లా పోలీసు కార్యాలయంలో పోలీసు అధికారులతో నెలవారీ సమీక్ష నిర్వహించారు.. ఈ సందర్భంగా పెండింగ్‌లో ఉన్న కేసుల పురోగతిని డీఎస్పీలు, సీఐలు, ఎస్సైలతో కలిసి సమీక్షించారు. కేసు ఫైళ్లను పరిశీలించి తీవ్రమైన నేరాల్లో దర్యాప్తును వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. ప్రతి కేసులో పారదర్శకమైన విచారణ జరిపి బాధితులకు పోలీసులు కొండంత అండగా నిలవాలని, సత్వర న్యాయం అందేలా చూడాలని సూచించారు. జిల్లాలో రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 'అరైవ్ అలైవ్' కార్యక్రమంపై ఎస్పీ ప్రత్యేక దృష్టి సారిస్తూ పీపీటీ ప్రజెంటేషన్ ద్వారా ప్రమాద పరిస్థితులను సమీక్షించి, ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్న బ్లాక్ స్పాట్‌లను గుర్తించి అక్కడ సైన్ బోర్డులు, హెచ్చరిక బోర్డులను తక్షణమే ఏర్పాటు చేయాలని ఆదేశించారహదారులకు అడ్డుగా ఉన్న పొదలను తొలగించడమే కాకుండా, రోడ్డు ఇంజినీరింగ్ లోపాలను గుర్తించి హైవే అథారిటీ, పంచాయతీరాజ్ అధికారులతో సమన్వయం చేసుకుని సరిదిద్దాలని ఎస్పీ తెలిపారు. ప్రతిరోజూ డ్రంకన్ డ్రైవ్ తనిఖీలు నిర్వహించాలని, అతివేగం, ట్రిపుల్ రైడింగ్, మైనర్ డ్రైవింగ్‌పై ప్రత్యేక నిఘా ఉంచాలని అధికారులకు సూచించారు. శాంతిభద్రతల పరిరక్షణలో భాగంగా పోలీసులు క్షేత్రస్థాయిలో నిరంతరం అప్రమత్తంగా ఉండాలని దిశానిర్దేశం చేశారు. ఎస్‌హెచ్‌వోలు తమ పరిధిలోని ప్రతి గ్రామాన్ని సందర్శించి స్థానిక సమస్యలను నేరుగా తెలుసుకోవాలని, విలేజ్ పోలీస్ అధికారులు ముందస్తు సమాచార సేకరణలో క్రియాశీలకంగా వ్యవహరించాలని సూచించారు. రౌడీ షీటర్లు, పాత నేరస్థుల కదలికలపై నిఘా ఉంచాలని, బ్లూకోల్ట్స్, నైట్ పెట్రోలింగ్ సిబ్బంది పాపిలోన్ డివైస్ ద్వారా అనుమానితుల వేలిముద్రలను సేకరించాలని ఆదేశించారు. వేసవి కాలం ప్రారంభమవుతున్న నేపథ్యంలో ప్రజల ఆస్తి రక్షణే లక్ష్యంగా చోరీలు జరగకుండా రాత్రిగస్తీని, బీట్లను ముమ్మరం చేయాలని, ప్రజలకు చోరీల నివారణ అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. నేరాల ఛేదనలో ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని సమర్థవంతంగా వినియోగించుకోవాలని సూచించారు. మహిళా భద్రత, ఆర్థిక నేరాలు, సైబర్ మోసాలపై ప్రజల్లో పెద్దఎత్తున అవగాహన కార్యక్రమాలు నిర్వహించి వారిని చైతన్యపర్చాలన్నారు. రానున్న రంజాన్ పండుగను మతసామరస్యంతో, శాంతియుతంగా జరుపుకోవాలని ఎస్పీ ప్రజలకు సూచించారు. సమావేశంలో అదనపు ఎస్పీ నరసింహారెడ్డి, ఏఎస్పీ చైతన్య రెడ్డి, డీఎస్పీలు శ్రీనివాసరావు, విఠల్ రెడ్డి, స్పెషల్ బ్రాంచ్ ఇన్‌స్పెక్టర్ మధుసూదన్, డీసీఆర్‌బీ ఇన్‌స్పెక్టర్ మురళి, సీసీయస్ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాస్, జిల్లాలోని సీఐలు, ఎస్సైలు పాల్గొన్నారు.

## మంత్రి కోమటిరెడ్డిని కలిసిన ఎమ్మెల్యే నాయిని..

పశ్చిమ రోడ్ల అభివృద్ధికి నిధులు విడుదల చేయాలని వినతి..

సానుకూలంగా స్పందించిన మంత్రి కోమటిరెడ్డి..



హైదరాబాద్/ హనుమకొండ జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 18 (లోకల్ గైడ్ న్యూస్):తెలంగాణ రాష్ట్రంలో రోడ్ల అభివృద్ధి పనులను వేగవంతం చేయడానికి చర్యలు చేపట్టాలని కోరుతూ వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి, తెలంగాణ రాష్ట్ర రోడ్లు మరియు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట రెడ్డి ని బుధవారం రోజున హైదరాబాద్ లోమర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వరంగల్ పశ్చిమ నియోజకవర్గ పరిధిలో చాలా కాలంగా పెండింగ్‌లో ఉన్న రహదారి పనులు, నూతన రోడ్ల నిర్మాణం, ప్రభుత్వ భవనాల నిర్మాణానికి సంబంధించిన ప్రతిపాదనలు మంత్రికి సమర్పించారు. నియోజకవర్గంలో పలు కాలనీలు, ప్రధాన మార్గాలు దెబ్బతిన్న పరిస్థితిలో ఉన్నాయని, ప్రజలకు రాకపోకలు కష్టతరంగా మారుతున్నాయని ఎమ్మెల్యే వివరించారు. పెండింగ్‌లో ఉన్న పనులను త్వరితగతిన పూర్తి చేయడానికి తగిన నిధులు విడుదల చేసి సహకరించాలని ఆయన వినతి పత్రం అందజేశారు. మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ప్రతిపాదనలను శ్రద్ధగా పరిశీలించి, సమస్యలను దశలవారీగా పరిష్కరించేందుకు సానుకూలంగా స్పందించినట్లు సమాచారం. అభివృద్ధి పనులకు అవసరమైన నిధుల విషయాన్ని సంబంధిత అధికారులతో చర్చించి తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు తెలిసింది. ఈ సమావేశంలో పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి, గ్రేటర్ వరంగల్ మేయర్ గుండు సుధారాణి , రోడ్లు మరియు భవనాల శాఖ ప్రధాన కార్యదర్శి వికాస్ రాజ్ కూడా పాల్గొన్నారు.

## రాష్ట్ర ప్రభుత్వాల స్వయంప్రతిపత్తి కోసం రాజ్యాంగాన్ని మార్చాలి



చెన్నై : కేంద్రం అధికారాలన్నీ తన వద్దే ఉంచుకుని.. రాష్ట్రాలను ఏమాత్రం గౌరవించడంలేదు. అందుకే రాష్ట్ర ప్రభుత్వాలను స్వయంప్రతిపత్తి సంస్థలుగా మార్చడానికి రాజ్యాంగాన్ని సవరించాలని తమిళనాడు ముఖ్యమంత్రి ఎం.కె స్టాలిన్ బుధవారం అసెంబ్లీలో డిమాండ్ చేశారు. 'ప్రతి నిధి కోసం కేంద్ర ప్రభుత్వంతో పోరాడాల్సిన పరిస్థితిలో మనం ఉన్నాము. వాళ్లు ఇచ్చే, మనం తీసుకునే స్థితిలో మనం ఎంతకాలం ఉండాలి? అని నేడు అసెంబ్లీలో ఆయన ప్రశ్నించారు. కేంద్ర- రాష్ట్ర సంబంధాలను అధ్యయనం చేయడానికి ఏర్పాటు చేసిన ఉన్నతస్థాయి కమిటీ నివేదికలోని మొదటి భాగాన్ని అసెంబ్లీలో నేడు ఆయన ప్రవేశపెట్టారు. రాష్ట్ర ప్రభుత్వాలను పూర్తి అధికార ప్రభుత్వాలుగా మార్చడానికి రాజ్యాంగాన్ని సవరించాలి. అన్ని రాష్ట్రాలకు స్వయం ప్రతిపత్తి ఉండాలి. భూమి, ఆర్థిక అధికారాలపై హక్కులను పొందేందుకు మనం ఇంకా కష్టపడాలి అని అని స్టాలిన్ ప్రశ్నించారు. అన్ని అధికారాలను తనవద్దే ఉంచుకున్న కేంద్ర ప్రభుత్వం.. రాష్ట్ర ప్రభుత్వాలను గౌరవించదు. వాళ్లు ఇచ్చి, మనం తీసుకున స్థితిలో ఇంకెన్ని రోజులు కొనసాగాలి? వైవిధ్యభరితమైన భారతదేశానికి సమాఖ్యవాదమే పునాది. అన్ని రాష్ట్రాలకు స్వయంప్రతిపత్తి ఉండాలి. మనం పదేపదే తలవంచుకునే వ్యక్తులం కాదు. మనకు రాష్ట్ర స్వయంప్రతిపత్తి, కేంద్రంలో సమాఖ్యవాదం అవసరం. అప్పుడే మనం మంచి పాలనను పునరుద్ధరించగలం. ఇది కేవలం ఒక్క రాజకీయ పార్టీ డిమాండ్ కాదు. రాజకీయాలకతీతంగా ప్రతి ఒక్కరూ స్వయంప్రతిపత్తి డిమాండ్‌ను గుర్తించాలని స్టాలిన్ నొక్కి చెప్పారు.

## ఒక్కరోజే 75 ఫైల్స్ క్లియర్.. అజిత్ చనిపోయిన రోజు ఏం జరిగింది?



ముంబై: మహారాష్ట్రలో కొత్త వివాదం తెరపైకి వచ్చింది. డిప్యూటీ సీఎం అజిత్ పవార్ మృతి చెందిన రోజున మహారాష్ట్ర మైనారిటీ శాఖ మైనారిటీ పాఠశాలలకు సంబంధించిన 75 ఫైళ్లను క్లియర్ చేయడం పలు అనుమానాలకు తావిస్తోంది. అయితే, మైనార్టీ శాఖ అజిత్ పవార్ వద్దే ఉండటం గమనార్హం. దీంతో, ఈ వ్యవహారంలో మహారాష్ట్రలో తీవ్ర చర్చనీయాంశంగా మారింది. ఒకేరోజు ఇలా ఫైల్స్ క్లియర్ చేయడంపై అటు ప్రతిపక్ష నేతలు ప్రభుత్వంపై తీవ్ర ఆరోపణలు చేస్తున్నారు. కాగా, మహారాష్ట్ర డిప్యూటీ సీఎం అజిత్ పవార్ జనవరి 28న విమాన ప్రమాదంలో మృతి చెందిన విషయం తెలిసిందే. అయితే, అదే రోజున మహారాష్ట్ర మైనారిటీ శాఖలో మైనారిటీ పాఠశాలలకు సంబంధించిన 75 ఫైళ్లను క్లియర్ అయ్యాయి. ఈ ఫైళ్లలో మైనారిటీ విద్యా సంస్థలకు గుర్తింపు, ఆమోదాలకు సంబంధించిన ప్రతిపాదనలు ఉన్నాయని తెలుస్తోంది. అయితే, అజిత్ పవార్ వద్దే మైనార్టీ శాఖ ఉంది. ఆయన చార్జ్ తీసుకున్న తర్వాత దాదాపు రెండేళ్ల కాలంలో మైనార్టీ శాఖకు సంబంధించిన కొన్ని నిర్ణయాలను ఆయన పక్కన పెట్టినట్టు సమాచారం. ముఖ్యంగా మైనార్టీ విద్యా సంస్థలకు సంబంధించి సర్టిఫికెట్లు ఇవ్వలేదనే ఆరోపణలు ఉన్నాయి. దీంతో, తాజాగా ఈ పరిణామం రాజకీయంగా, పరిపాలనా వర్గాల్లో తీవ్ర ప్రశ్నలను లేవనెత్తింది. ఒకే రోజులో ఇంత పెద్ద సంఖ్యలో ఫైళ్లను అకస్మాత్తుగా క్లియర్ చేయడంలో అవకతవకలు జరిగాయని ప్రతిపక్ష పార్టీలు ఆరోపించాయి. రాష్ట్ర పరిపాలన అజిత్ పవార్ చుట్టూ ఉన్న బ్రేకింగ్ న్యూస్‌తో బిజీగా ఉన్న రోజున తక్కువ వ్యవధిలో 75 ఫైళ్లను ఎలా ప్రాసెస్ చేసి సంతకం చేశారని ప్రతిపక్ష నాయకులు ప్రశ్నించారు. మరోవైపు.. ఈ సమస్య పరిపాలనా చర్యకు కూడా దారితీసింది. ఈ వివాదం కొనసాగుతున్న సమయంలోనే మహారాష్ట్ర మైనారిటీ శాఖ డిప్యూటీ సెక్రటరీ మిలింద్ షెనాయ్‌ను బదిలీ చేశారు. దీంతో, ఈ వ్యవహారంపై మరిన్ని అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. కాగా, ఒక ప్రముఖ రాజకీయ ఘటన(అజిత్ పవార్ మృతి) చర్చగా ఉన్న రోజున ఇంత పెద్ద పరిపాలనా కార్యక్రమం జరగడం సహజంగానే సందేహాన్ని రేకెత్తిస్తుందని రాజకీయ విశ్లేషకులు అంటున్నారు. అయితే, తుది నిర్ణయాలు ప్రభుత్వ విచారణ ఫలితంపై ఆధారపడి ఉంటాయని చెబుతున్నారు. ఈ విషయం ఇప్పుడు మహారాష్ట్రలో రాజకీయ చర్చనీయాంశంగా మారింది. అయితే, ఈ విషయంపై ప్రభుత్వం విచారణ ప్రారంభించిందని, తదుపరి చర్యలు కూడా జరుగుతున్నాయని అధికార వర్గాలు తెలిపాయి. ఇక, ప్రస్తుతం మైనార్టీ శాఖ ఆయన భార్య సునేత్రా పవార్ వద్ద ఉంది. ఆమె ఈ అనుమానాస్పద సర్టిఫికెట్లపై విచారణ ఆదేశించారు. ఇదిలా ఉండగా.. అజిత్ పవార్ ప్రయాణిస్తున్న విమానం బారామతిలో కూలిపోవడంతో ప్రాణాలు విడిచారు.. అయితే, ఈ ప్రమాదంపై ఆది నుంచి ఎన్నో అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి.. ఆ ప్రాణాంతక ప్రమాదానికి కారణం ఏమిటనే ప్రశ్నలు తలెత్తాయి. ఈ ఘటనపై స్పందించిన మహారాష్ట్ర ఉప ముఖ్యమంత్రి సునేత్రా పవార్ మరియు నేషనలిస్ట్ కాంగ్రెస్ పార్టీ (ఎన్‌సిపి) రాష్ట్ర అధ్యక్షుడు, ఎంపీ సునీల్ తత్కరే.. అజిత్ పవార్ మరణంపై సీబీఐ దర్యాప్తు చేయాలని డిమాండ్ చేశారు. ఈ ఘటన వెనుక ఉన్న నిజాన్ని వెలికి తీయాల్సిన అవసరాన్ని ఇద్దరూ ప్రత్యేకంగా పేర్కొన్నారు.

## 'అదంతా ఫేక్ న్యూస్'.. కీలక విషయం చెప్పిన మాయావతి



లక్నో: రాబోయే 2027 ఉత్తరప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికల్లో బహుజన్ సమాజ్ పార్టీ (బీఎస్పీ) ఇతర పార్టీలతో పొత్తు పెట్టుకోబోతోందంటూ వస్తున్న వార్తలను ఆ పార్టీ అధినేత్రి మాయావతి ఖండించారు. బుధవారం లక్నోలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ తమ పార్టీ ఏ ఇతర పార్టీతోనూ జతకట్టదని, ఒంటరిగానే బరిలోకి దిగుతుందని స్పష్టం చేశారు. పొత్తులపై వస్తున్న కథనాలన్నీ కేవలం ఫేక్ న్యూస్ మాత్రమే అని, ప్రజలను తప్పుదోవ పట్టించేందుకే ఇటువంటి వదంతులను పుట్టిస్తున్నారని ఆరోపించారు. ఓటర్లను గందరగోళానికి గురిచేయడానికి ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ వంటి ఆధునిక సాంకేతికతను దుర్వినియోగం చేస్తున్నారని మాయావతి ఆరోపించారు. 2025, అక్టోబర్ 9న కాన్షీరాం వర్ధంతి సందర్భంగా లక్నోలో నిర్వహించిన భారీ ర్యాలీలోనే తాను ఈ విషయాన్ని స్పష్టం చేశానని ఆమె గుర్తుచేశారు. ఆ ప్రకటన తర్వాత కూడా కొందరు ఉద్దేశపూర్వకంగానే తప్పుడు ప్రచారం సాగిస్తున్నారని, ఇది బీఎస్పీకి వ్యతిరేకంగా సాగుతున్న కుట్ర అని ఆమె విమర్శించారు. కాంగ్రెస్, సమాజ్ వాదీ పార్టీ, భారతీయ జనతా పార్టీలు సంకుచిత మనస్తత్వంతో వ్యవహరిస్తున్నాయని, అవి డాక్టర్ అంబేద్కర్ భావజాలానికి వ్యతిరేకమని మాయావతి ధ్వజమెత్తారు. గతంలో ఇతర పార్టీలతో పొత్తుల వల్ల బీఎస్పీకి నష్టం తప్ప లాభం చేకూరలేదని ఆమె అభిప్రాయపడ్డారు. ప్రస్తుతం ఆయా పార్టీలు తమ రాజకీయ స్వార్థం కోసమే పొత్తుల గురించి మాట్లాడుతున్నాయని, వాటి ట్రాప్‌లో పడవద్దని పార్టీ శ్రేణులకు మాయావతి పిలుపునిచ్చారు. 2027 ఎన్నికల్లో పూర్తి అంకితభావంతో ఒంటరిగా పోరాడాలని కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు. 2007 తరహాలో ఉత్తరప్రదేశ్‌లో పూర్తి మెజారిటీతో ప్రభుత్వం ఏర్పాటు చేయడమే లక్ష్యంగా ముందుకు సాగాలని మాయావతి పిలుపునిచ్చారు. ఇదే సమయంలో ఢిల్లీలో తనకు కేటాయించిన టైప్-8 బంగ్లాపై జరుగుతున్న వివాదాన్ని ఆమె తోసిపుచ్చారు. ఎన్నికలు సమీపిస్తున్న కొద్దీ ఇలాంటి అనవసర వివాదాలు సృష్టించి బీఎస్పీని అధికారం నుండి దూరం చేయాలని చూస్తున్నారని, కార్యకర్తలు అప్రమత్తంగా ఉండి ఎన్నికల సన్నద్ధతపై దృష్టి సారించాలని మాయావతి కోరారు.

# అరుణాచల్ సమీపంలో చైనా అణ్వస్త్ర ప్లాంట్లు!

### సిచువాన్ ప్రావిన్స్‌లో ఏర్పాటు
### ముమ్మరంగా వార్‌హెడ్ల తయారీ
### 2030 కల్లా 1,000 వార్‌హెడ్లే లక్ష్యం?




అణ్వస్త్రాల విషయంలో కొంతకాలంగా దూకుడు కనబరుస్తున్న చైనా, మన సరిహద్దులకు సమీపంలోనే వాటిని భారీ సంఖ్యలో తయారు చేస్తోంది! అరుణాచల్‌ప్రదేశ్‌కు 800 కి.మీ. దూరంలో సిచువాన్ ప్రావిన్స్‌లో అత్యంత రహస్యంగా నిర్మించిన జిటాంగ్, పింగ్‌టాంగ్ ప్లాంట్లలో అణ్వాయుధాల తయారీని వేగవంతం చేస్తోంది!! అత్యున్నత స్థాయి నిఘా వర్గాలను, ఉపగ్రహ చిత్రాలను ఉటంకిస్తూ న్యూయార్క్ టైమ్స్ వార్తా పత్రిక ఈ మేరకు వెలువరించిన కథనం కలకలం రేపుతోంది. 2030 నాటికి కనీసం 1,000 పై చిలుకు అణు వార్‌హెడ్ల సామర్థ్యం సంతరించుకోవడమే చైనా లక్ష్యమని ఆ కథనం పేర్కొంది! అరుణాచల్ సమీపంలో చైనా కొన్నేళ్ళుగా సైనిక మౌలిక సదుపాయాలను పెంచుకుంటూ, జనావాసాలను ఏర్పాటు చేస్తూ భారత్‌ను కవి?వస్తున్న విషయం తెలిసిందే. వాస్తవానికి వాయవ్య చైనాలోని సిచువాన్ పర్వత ప్రాంతాల్లో చైనా అణు ప్లాంట్లు కొత్తవేమీ కాదు. అమెరికా, నాటి సోవియట్ యూనియన్‌లకు దీటుగా ఎదిగే ఉద్దేశంతో 60 ఏళ్ల కిందట నిర్మించినవే. అప్పట్లోనే వాటిలో వేలాదిగా సైంటిస్టులు, ఇంజనీర్లు, కార్మికులను నియోగించింది. జిటాంగ్, పింగ్‌టాంగ్ ప్లాంట్లలో అణు కార్యక్రమాలను దూకుడుగా కొనసాగించింది. అయితే 1980ల నాటికి అంతర్జాతీయంగా ఉద్రిక్తతలు తగ్గిపోవడంతో అక్కడ సిబ్బందిని భారీగా తగ్గించేసింది. కానీ 20 ఏళ్లుగా ఆ రెండు ప్లాంట్లపై చైనా బాగా దృష్టి పెట్టినట్టు చెబుతున్నారు. అంతేగాక అణు వార్‌హెడ్ల తయారీకి వాటికి పూర్తిస్థాయిలో సన్నద్ధం చేసిందట! ఆ క్రమంలో ఆ రహస్య అణు కేంద్రాలను జిన్‌పింగ్ సర్కారు నానాటికీ విస్తరిస్తూ వస్తున్నట్టు ఉపగ్రహ చిత్రాలు కూడా తాజాగా తేల్చాయి. అక్కడ అణు వార్‌హెడ్ల తయారీ పనులు ముమ్మరంగా సాగుతున్నట్టు వెల్లడైంది. ముఖ్యంగా 2019 నుంచి అక్కడ కార్యకలాపాలు అనూహ్య రీతిలో వేగం పుంజుకున్నట్టు శాటిలైట్ నిఘా నిపుణుడు రెనీ బాబియార్జ్‌ను ఉటంకిస్తూ న్యూయార్క్ టైమ్స్ పేర్కొంది. "జిటాంగ్ ప్లాంటు వద్ద కొత్త బంకర్లు, అత్యంత దృఢమైన గోడలు పుట్టుకొచ్చాయి. పైపుల వ్యవస్థను బాగా విస్తృతపరిచారు. అక్కడ ప్రమాదకర అణువ్యర్థాల పరిమాణం భారీగా పెరుగుతోందనేందుకు ఇది నిదర్శనం. అత్యంత తీవ్రమైన పేలుడుతో కూడిన ప్రయోగాలను తరచూ నిర్వహిస్తున్నట్టు పలు ఆధారాలున్నాయి"అని రెనీ పేర్కొన్నారు. వీటిని హార్వర్డ్ వర్సిటీకి చెందిన భౌతిక శాస్త్రవేత్త హుయ్ జాంగ్ కూడా ధ్రువీకరించారు. ఇక పింగ్‌టాంగ్ ప్లాంటులో యురేనియం శుద్ధి కార్యకలాపాలు సాగుతున్నట్టు న్యూయార్క్ టైమ్స్ పేర్కొంది. అక్కడ ఏకంగా 360 అడుగుల ఎత్తైన నిర్మాణాలున్నట్టు తెలిపింది. ప్రధాన భవనం పరిసరాల్లో పలు కొత్త నిర్మాణాలు జోరుగా సాగుతున్నట్టు వెల్లడించింది.

### మూడో స్థానంలో చైనా

అణ్వాయుధాల విషయంలో రష్యా, అమెరికా తర్వాత చైనా ప్రస్తుతం ప్రపంచంలో మూడో స్థానంలో ఉంది. దాని వద్ద ప్రస్తుతం కనీసం 600 అణు వార్‌హెడ్లు ఉన్నట్టు అమెరికా రక్షణ విభాగం పెంటగాన్ అంచనా వేసింది. 2030 నాటికి దాన్ని కనీసం 1,000కి పెంచుకోవాలని చైనా లక్ష్యంగా పెట్టుకున్నట్టు న్యూయార్క్ టైమ్స్ పేర్కొంది. ప్రస్తుతం రష్యా వద్ద ఏకంగా 5,400 అణు వార్‌హెడ్లు ఉండగా అమెరికా వద్ద 5,200 దాకా ఉన్నాయి. వాటితో పోలిస్తే చైనా అణు సంపత్తి తక్కువే అయినా, వాటి సంఖ్యను అది శరవేగంగా పెంచుకుంటున్న తీరు ఆందోళన కలిగించేదేనని నిపుణులు అంటున్నారు. అమెరికా, రష్యా నడుమ అమల్లో ఉన్న వ్యూహాత్మక అణు నిరాయ్యుదీకరణ ఒప్పందం ఇటీవలే ముగియడం తెలిసిందే. దాన్ని పునరుద్ధరించే క్రమంలో చైనాను కూడా ఒప్పందం పరిధిలోకి తేవాల్సిన తరుణం ఆసన్నమైందని నిపుణులు అభిప్రాయపడుతున్నారు.

# ఛాందసవాదులకు చావుదెబ్బ



తరాలు మారినంత మాత్రాన గాయాలు తొలగిపోవు. నెత్తుటి చరిత్రను అంత సులభంగా చెరిపేయడం సాధ్యపడదు. బంగ్లాదేశ్ తాజా ఎన్నికల ఫలితాలు దీన్నే బలంగా చాటుతున్నాయి. బంగ్లాదేశ్‌లో అవినీతికీ, ఆశ్రిత పక్షపాతానికీ, అణచివేతకూ వ్యతిరేకంగా ఉద్యమించిన జెన్--జీ తరాన్ని అడ్డుపెట్టుకుని దేశాన్ని ఛాందసవాదం ఊబిలోకి నెట్టాలని, యాభై అయిదేళ్ల క్రితం బంగ్లా ప్రజానీకాన్ని ఊచకోత కోసిన పాక్‌తో అంట కాగాలని తహతహలాడిన మతతత్వ శక్తులు గురువారం నాటి సార్వత్రిక ఎన్నికల్లో ఓటమిపాలయ్యాయి. ఫలితాలు ఇంకా అధికారికంగా వెలువడాల్సే ఉన్నా 300 స్థానా లున్న పార్లమెంటులో బంగ్లాదేశ్ నేషనలిస్టు పార్టీ (బీఎన్‌పీ) ఆధ్వర్యంలోని కూటమి 216 స్థానాలు గెల్చుకుందని వార్తలు వస్తున్నాయి. జమాతే ఇస్లామీ నేతృత్వంలోని కూటమికి 76 స్థానాలు లభించాయి. ఇంకా కౌంటింగ్ కొనసాగుతున్న చాలా స్థానాల్లో బీఎన్‌పీ కూటమి ఆధిక్యతలో ఉన్నదని సమాచారం. పెద్ద మనిషిలా కనబడే ఆర్థిక నిపుణుడు మహ్మద్ యూనస్‌ను తాత్కాలిక ప్రభుత్వా నికి ప్రధాన సలహాదారుగా నియమిస్తే, ఆయన కాస్తా మతోన్మాదాన్ని రెచ్చగొట్టడమే ధ్యేయమన్నట్టు ప్రవర్తించారు. మైనారిటీ హిందూ పౌరులపైనా, అవామీ లీగ్ నేతల పైనా, ఆ పార్టీ అనుబంధ సంఘాల నేతలపైనా ఉన్మాద గుంపులు దాడులు చేస్తుంటే, హతమారుస్తుంటే పట్టనట్టు ప్రవర్తించారు. మతాచారాలు పాటించటం లేదంటూ నడి రోడ్లపై మహిళలను హింసిస్తుంటే కళ్లు మూసుకున్నారు. వాటిని అతిగా చిత్రిస్తున్నారని మీడియాపై విరుచుకుపడ్డారు. హసీనా వ్యతిరేక ఉద్యమానికి నాయకత్వం వహించిన వారిని చేరదీసి, నేషనల్ సిటిజన్ పార్టీ(ఎన్‌సీపీ)ని ఏర్పాటు చేయించిందీ, జమాతేతో సర్దుబాటు చేయించిందీ ఆయనే. దేశంలో కొత్త పొద్దు పొడవబోతోందని గురువారం నాటి యూనస్ హుషారు మాటల అర్థం వేరు. జమాతే, ఎన్‌సీపీ మెజారిటీ స్థానాలు సాధిస్తాయని ఆయన విశ్వసించారు. అవామీ లీగ్‌పై ఎటూ నిషేధం ఉంది. బీఎన్‌పీ గత చరిత్ర సైతం అవినీతిమయమే. కనుక రెండు పార్టీల కథ ముగిసినట్టేనని అంచనా కొచ్చారు. కానీ బంగ్లా ప్రజలు వివేకవంతమైన తీర్పునిచ్చి ఆయనకూ, ఆ బాపతు శక్తు లకూ చెంప ఛెళ్లుమనిపించారు. దేశంలో సుస్థిరమైన, స్వతంత్రమైన ప్రజాస్వామిక ప్రభుత్వం ఏర్పడాలని జనం కోరుకుంటున్నట్టు రాజకీయ నిపుణులు ముందే చెప్పారు. అయితే ఎన్నికలతోపాటు రాజ్యాంగ సంస్కరణలపై నిర్వహించిన రిఫరెండమ్ విషయంలో ప్రజాస్వామిక శక్తులు అప్రమత్తంగా ఉండకతప్పదు. వాటిల్లో అవాంఛనీయమైన అంశాలు చొరబడే ప్రమాదం లేకపోలేదు. చూడటానికి వాటి సారాంశం మెరుగ్గానే ఉంది. ప్రధాని పదవికి రెండు దఫాల పరిమితి, స్వతంత్ర న్యాయవ్యవస్థ, మహిళలకూ, యువతకూ పటిష్టమైన ప్రాధాన్యత, పార్లమెంటుకు రెండు సభల ఏర్పాటు అందులో ఉన్నాయి. ఈ సంస్కరణల అమలు బాధ్యత జనం బీఎన్‌పీకి కట్టబెట్టారు. భావోద్వేగాలతో ముడిపడే ఎన్నికలతో, ఎంతో ఆలోచించి ఓటేయాల్సిన రిఫరెండమ్‌ను జత చేయటం సరికాదు. పైగా బీఎన్‌పీ గత చరిత్ర ఘనమైనదేమీ కాదు. కాబోయే ప్రధాని తారిఖ్ రెహ్మాన్ తల్లి ఖలీదా జియా రెండు దఫాల ఏలుబడిలో మతతత్వ, భారత వ్యతిరేక శక్తులకు ప్రోత్సాహాన్నందించారు. ఇప్పటికైతే రెహ్మాన్ ఆలోచనా ధోరణి భిన్నంగా ఉన్నట్టు ఆయన ప్రసంగాలు చెబుతున్నాయి. బంగ్లా విముక్తి యుద్ధానికి కొత్త భాష్యాలు చెప్పినవారికీ, పాక్ పాలకులను నెత్తి నెక్కించుకున్నవారికీ ఈ ఎన్నికల్లో ఓటమి ఎదురైంది. నిషేధంలోవున్న అవామీలీగ్ కార్యకర్తలు ఈ ఎన్నికల్లో పోటీచేయలేదన్న మాటేగానీ, ఆనాటి పాక్ దుష్కృత్యాలను ప్రజానీకానికి గుర్తుచేయటంలో విజయం సాధించారు. హసీనా అవినీతి పాలన పుణ్యమా అని జెన్--జీ తరానికి దేశ చరిత్ర గురించి తెలియకుండా పోయింది. భారత్ అనుకూలతకు దూరంగా ఉండాలని, హసీనాను వెనక్కి రప్పించే యత్నం చేయాలని, నీటి వాటాలపై రాజీ పడొద్దని రెహ్మాన్‌పై జమాతే పార్టీ ఒత్తిళ్లు తెస్తుంది. వ్యర్థ వివాదా లతో కాలక్షేపం చేయకుండా, నిజాయితీగా పాలిస్తే రెహ్మాన్ రాజకీయంగా నిలదొక్కుకుంటారు. లేనట్టయితే ఇప్పుడు ఓటమిపాలైన శక్తులు మున్ముందు బలపడే ప్రమాదంఉంటుంది.

# గజేంద్ర 'మోక్షం'

'ఎవ్వనిచే జనించు, జగమెవ్వని లోపలనుండు లీనమై' అనే పోతన గారి పద్యం సుప్రసిద్ధం. ఇప్పటి సంగతేమో కానీ, ఇటీవలి వరకూ ఈ పద్యం విననివారు ఉండరు. దాని వెనక కథేమిటంటే, ఓ ఏనుగు మడుగులోకి దిగింది. ఓ మొసలి దాని కాలు పట్టు కుంది. విడిపించుకోడానికి ఏనుగు హోరాహోరీ పోరాడింది. ఆ పోరాటం ఏళ్ళ తరబడి సాగింది. ప్రాణం కడతేరే దశలో ఏనుగు ఈశ్వరునికి మొర పెట్టుకుంది. ఆ క్రమంలో ఏకంగా విశ్వమూలాల్లోకి వెళ్ళిపోయింది; ఈ జగత్తు ఎవరివల్ల పుట్టిందో, ఎవరిలో ఉంటుందో, ఎవరిలో లయమైపోతుందో, పరమేశ్వరుడెవరో, అనాది మధ్య లయుడెవరో, అంతా తనే అయినవాడెవరో-- అతని నుంచి పుట్టిన ఈశ్వరుని శరణువేడుకుంటు న్నానంటుంది. అప్పుడు ఈశ్వరుడు వచ్చి మొసలిని చంపి ఏనుగును రక్షిస్తాడు! ఈ క్షణాన ఛత్తీస్‌గఢ్ అడవుల్లో ఏనుగులు ఇలాగే మొరపెట్టుకుంటున్నాయి; ఈసారి అక్కడి అటవీ గ్రామాల వాళ్ళు కూడా ఆ మొరలో గొంతు కలుపుతున్నారు. మనుషులకీ, ఏనుగులకీ మధ్య అక్కడ పతాక స్థాయిలో జీవన సమరం జరుగుతోంది. ఉభయులనూ రక్షించగల ఈశ్వరుడే కనుచూపు మేరలో కానరావడం లేదు. గత పన్నెండేళ్ళలోనే 68 ఏనుగులతోపాటు, 698 మంది మనుషులు మరణించారు. కొద్దిరోజుల క్రితమే ఓ 70 ఏళ్ళ వృద్ధుని ఏనుగులు తొక్కి చంపేశాయి. భారత వన్యప్రాణి సంస్థవారూ, జంతు సంక్షేమ సంఘం వారూ రంగంలోకి దిగి చేస్తున్న రోదనలు అక్షరాలా అరణ్యరోదనే అయి నట్టు కనిపిస్తున్నాయి. మరీ క్రూర జంతువులను మినహాయిస్తే, ఏనుగులు సహా వన్యప్రాణులతో మనిషి సహజీవనం చేయని దశ చరిత్రలో కనిపించదు. ఇప్పుడు సహజీవనం చేయలేని దశకు చేరుకున్నాడు. అందుకు తనే బాధ్యుడు తప్ప వన్యప్రాణులు కావు. ఈ భూమండలం మీద జీవించే హక్కు అన్ని ప్రాణులకూ ఉన్న సంగతి మరచిపోయి తన సర్వం సహాధిప త్యాన్ని స్థాపించుకోడానికి పూనుకున్నాడు. అభివృద్ధి పేరిట విచ్చలవిడిగా అడవుల్ని నరికేసి జనావాసాలను సృష్టిస్తున్నాడు, గనులు తవ్వేస్తున్నాడు, అడవుల్లో ఎక్కడబడితే అక్కడ విద్యుత్తంత్రులను వేలాడదీస్తున్నాడు. దాంతో వన్యప్రాణులకు సంచార భూమి కుదించుకుపోయి ఊళ్ళమీద పడుతున్నాయి. ఇటీవలి వరకూ ఛత్తీస్‌గఢ్ అడవుల్లో ఏనుగుల సంఖ్య నామమాత్రం. ఇప్పుడు మూడు వంతుల మేరకు, అంటే దాదాపు 400కు వాటి సంఖ్య పెరిగిపోయింది. అభివృద్ధి పేరిట జరుగుతున్న తవ్వకాల వల్ల అలవాటుపడిన దారులు మరచిపోయి అవి జనావాసాల్లోకి వచ్చిపడుతున్నాయి. 90 శాతం ఏనుగుల మరణానికి విద్యుదాఘాతాలే కారణమంటున్నారు. ఆ పైన గోతులు, బురద నేలలు వాటి ప్రాణాలు హరిస్తున్నాయి. అడవి జంతువులను మచ్చిక చేసుకుని వాడుకోవడంలో ఎంతో తెలివి కనబరచిన మనిషి, చివరికి వాటితోనే పోరాడి ప్రాణాల మీదికి తెచ్చుకునే తెలివి హీనతకు దిగ జారడం ఆశ్చర్యం కలిగిస్తుంది. స్వార్థం వికటించి ప్రకృతి విధించిన అన్ని రకాల హద్దులనూ,



సహజీవన ధర్మాన్నీ ఉల్లంఘించడమే అందుకు కారణం. పురాణ, ఇతిహాస కాలంతో మొదలుపెట్టి, చరిత్ర కాలం వరకూ మనిషికీ, ఏనుగుకీ ఉన్న అనుబంధం అనేక రూపాల్లో అక్షరబద్ధమైంది. ఏనుగు ముఖంతో ఉన్న గణపతిని కొలవడం సరేసరి; 'ఏనుగు మీద రాముడు, ఎంతో చక్కని దేవు'డని పిల్లలు పాడుకోవడం మనకు తెలుసు. ధర్మరాజు వాకిట్లో ఏనుగుల నుంచి స్రవించే మదం బురద కట్టగా, కిక్కిరిసిన సామంత రాజులు ధరించిన ఆభరణాల నుంచి జారిన రజం ఆ బురదను కప్పేసిందంటూ ధర్మరాజు గజ సంపదనూ, సామంత రాజుల బలగాన్నీ కూడా -- 'ఎవ్వాని వాకిట నిభమద పంకంబు రాజభూషణ రజోరాజి నడగు' అనే పద్యంలో అద్భుతంగా వర్ణిస్తాడు తిక్కన. యుద్ధంలో ఓడిన తర్వాత, ఏనుగునెక్కి, రెండు వైపులా అనేక ఏనుగులు వెంట రాగా పురవీథుల్లో ఎలా విహరించగలవంటూ, చక్కని మరో తిక్కన పద్యంలో అర్జునుడు దుర్యోధనుని ఆక్షేపిస్తాడు. 'ఏనుగునెక్కినాము ధరణీంద్రులు మొక్కగ నిక్కినాము' అంటూ తిరుపతి వెంకటకవులు సగర్వంగా చెప్పుకుంటారు. ఏనుగునెక్కి యుద్ధాలు చేసిన మనిషి ఏనుగుతో యుద్ధం చేయవలసి రావడమే అతని వివేక భ్రష్టతకు పరాకాష్ఠ. ఛత్తీస్‌గఢ్ అడవులు ఘోషిస్తున్న సత్యం అదే!

# ఏఐ.. మనిషికి సూపర్ పవర్!




భారత్‌లోని ఢిల్లీ వేదికగా జరుగుతున్న ఇండియా ఏఐ ఇంపాక్ట్ సమ్మిట్ 2026లో కృత్రిమ మేధ ప్రభావంపై తీవ్రంగా చర్చ సాగుతోంది. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్(ఏఐ) అనేది ఎన్నటికీ మానవ మేధస్సుకు ప్రత్యామ్నాయం కాబోదని కొందరు నిపుణులు చెబుతున్నారు. అయితే, ఈ మార్పు క్రమంలో సాంప్రదాయ ఉద్యోగాలకు మాత్రం ముప్పు పొంచి ఉందన్నది కాదనలేని వాస్తవమని ఇంకొందరు వాదిస్తున్నారు. ఈ నేపథ్యంలో అసలు ఏఐ ప్రభావం ఉద్యోగాలపై ఎలా ఉంటుందో, నిపుణులు ఏం అంటున్నారో చూద్దాం.

### సాంప్రదాయ ఉద్యోగాలకు పొంచి ఉన్న ముప్పు

ఏఐ వల్ల పునరావృతమయ్యే పనులు చేసే విభాగాల్లో భారీ మార్పులు వస్తున్నాయి. డేటా ఎంట్రీ, అడ్మినిస్ట్రేషన్ విభాగాల్లో ఆటోమేటెడ్ సాఫ్ట్‌వేర్ల వల్ల క్లరికల్ పనుల అవసరం తగ్గుతోంది. కస్టమర్ సర్వీసులో చాట్‌బాట్స్, ఏఐ వాయిస్ అసిస్టెంట్లు ప్రాథమిక కస్టమర్ సమస్యలను సెకన్లలో పరిష్కరిస్తున్నాయి. ప్రాథమిక స్థాయి సాఫ్ట్‌వేర్ కోడింగ్‌ను ఏఐ మోడల్స్ సమర్థవంతంగా చేస్తున్నాయి. ఫ్యాక్టరీల్లో రోబోటిక్స్ ఏఐ ఏకీకరణ వల్ల మానవ ఆధారిత లేబర్ అవసరం తగ్గుతోంది.

### కొత్త తరం అవకాశాలు

పాత ఉద్యోగాలు పోతున్నా అంతకు రెట్టింపు స్థాయిలో సరికొత్త కెరీర్ మార్గాలు పుట్టుకొస్తున్నాయి. 2026 నాటికి మార్కెట్లో డిమాండ్ ఉన్న విభాగాలు కింది విధంగా ఉన్నాయి. ఏఐ నుంచి సరైన ఫలితాలను రాబట్టే ప్రాంప్ట్ ఇంజినీర్లకు భారీ వేతనాలు లభిస్తున్నాయి. అల్గారిథమ్స్‌లో పక్షపాతం లేకుండా చూసేందుకు ఏఐ ఎథిక్స్ ఆఫీసర్ల అవసరం పెరుగుతోంది. ఏఐ మోడల్స్‌కు శిక్షణ ఇవ్వడానికి అవసరమైన డేటాను ఉపయోగించేందుకు డేటా క్యూరేటర్లకు డిమాండ్ ఉంది. మనుషులు, ఏఐ కలిసి పనిచేసే ప్రక్రియను సమన్వయం చేసే మేనేజర్లకు మార్కెట్‌లో డిమాండ్ ఏర్పడుతోంది.

### ప్రస్తుత పరిస్థితులు: భారత్ సన్నద్ధత

ప్రస్తుతం భారతదేశం 'ఏఐ ఫర్ ఆల్' అనే నినాదంతో ముందుకు వెళ్తోంది. సమ్మిట్‌లో వెల్లడైన వివరాల ప్రకారం భారతీయ కంపెనీలు తమ ఉద్యోగుల కోసం భారీగా 'రీ-స్కిల్లింగ్'(నైపుణ్యాభివృద్ధి) ప్రోగ్రామ్‌లను నిర్వహిస్తున్నాయి. నైపుణ్యం లేని చోట మాత్రమే ఉపాధి ముప్పు కనిపిస్తోందని, నైపుణ్యం ఉన్న చోట ఉత్పాదకత పెరిగిందని అధికారిక గణాంకాలు చెబుతున్నాయి.

### సవాళ్లను అధిగమించడం ఎలా?

**రాబోయే రోజుల్లో ఏఐ విప్లవాన్ని తట్టుకుని నిలబడాలంటే కొన్ని మార్పులు అవసరం.**

**డిగ్రీతో విద్య ముగిసిందని అనుకోకుండా ఎప్పటికప్పుడు కొత్త ఏఐ టూల్స్ నేర్చుకోవాలి.**

**సృజనాత్మకత, క్లిష్టమైన నిర్ణయాలు తీసుకోవడం వంటి పనులను ఏఐ చేయలేదు. వీటిని మెరుగుపరుచుకోవాలి.**

**ప్రభుత్వం ఇండియా ఏఐ మిషన్ ద్వారా గ్రామీణ ప్రాంతాల్లో కూడా ఏఐ అక్షరాస్యతను పెంచేలా చర్యలు తీసుకోవాలి.**

**ఉద్యోగాల కోతను అరికట్టేలా కంపెనీలు సామాజిక బాధ్యతతో ఏఐని అమలు చేయాలి.**

### అసలైన సవాలు..

ఏఐ అనేది మనిషిని తొలగించే సాధనం కాదు, మనిషి సామర్థ్యాన్ని పెంచే ఒక 'సూపర్ పవర్'. సాంకేతికతను చూసి భయపడటం కంటే, దాన్ని మన ఉపాధికి ఎలా వాడుకోవాలో నేర్చుకోవడమే ప్రస్తుతం అసలైన సవాలు.

# కోడ్ నుంచి క్లాడ్ వరకు.. ఆంత్రోపిక్‌తో ఇన్ఫోసిస్ జట్టు




## టెక్ మార్కెట్లో టర్నింగ్ పాయింట్ తయారీ, టెలికం రంగాలకు ఏఐ సొల్యూషన్స్ అభివృద్ధి

న్యూఢిల్లీ: దేశీయంగా టెలికం, ఆర్థిక సేవలు, తయారీ, సాఫ్ట్‌వేర్ డెవలప్‌మెంట్ తదితర రంగ సంస్థల కోసం ఎంటర్‌ప్రైజ్ ఏఐ సొల్యూషన్స్‌ని రూపొందించేందుకు, వినియోగంలోకి తెచ్చేందుకు అమెరికన్ ఏఐ సంచలనం ఆంత్రోపిక్‌తో దేశీ ఐటీ దిగ్గజం ఇన్ఫోసిస్ వ్యూహాత్మక భాగస్వామ్యం కుదుర్చుకుంది. దీని కింద క్లాడ్ కోడ్ సహా ఆంత్రోపిక్ క్లాడ్ మోడల్స్‌ని ఇన్ఫోసిస్‌కి చెందిన టొపాజ్ ఏఐ సొల్యూషన్స్‌తో అనుసంధానం చేస్తారు. అలాగే టెలికం రంగ అవసరాల కోసం ఏఐ ఏజెంట్లను తయారు చేసేందుకు ప్రత్యేక ఆంత్రోపిక్ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్‌ని ఏర్పాటు చేయనున్నట్లు, తదుపరి ఇతర నియంత్రిత రంగాల్లోకి కూడా విస్తరించనున్నట్లు ఇన్ఫోసిస్ తెలిపింది. క్లెయిమ్స్ ప్రాసెసింగ్, కాంప్లయెన్స్ సమీక్షలు, కోడ్ జనరేషన్, టెస్టింగ్‌లాంటి బహుళ దశలు ఉండే పనులను స్వతంత్రంగా హ్యాండిల్ చేయగలిగే ఏజెంటిక్ ఏఐ సిస్టమ్‌లను రూపొందించడంపై ప్రధానంగా దృష్టి పెట్టనున్నట్లు సీఈవో సలిల్ పరేఖ్ చెప్పారు. వివిధ రంగాల్లో అపార అనుభవం ఉన్న ఇన్ఫీ డెవలపర్లు ఇప్పటికే తమ క్లాడ్ కోడ్‌ని ఉపయోగిస్తున్నట్లు ఆంత్రోపిక్ సీఈవో డేరియో తెలిపారు.

### భారత్‌లో ఆంత్రోపిక్ కార్యాలయం

ఆంత్రోపిక్ దేశీయంగా బెంగళూరులో తమ కార్యాలయాన్ని మంగళవారం ప్రారంభించింది. ఆసియాలో టోక్యో తర్వాత కంపెనీకి ఇది రెండో ఆఫీసు. తమ క్లాడ్.ఏఐ సొల్యూషన్‌కి భారత్ రెండో అతి పెద్ద మార్కెట్ అని కంపెనీ ఇండియా ఎండీ ఇరినా ఘోష్ తెలిపారు. 2025 అక్టోబర్‌లో విస్తరణను ప్రకటించినప్పటి నుంచి భారత్‌లో తమ ఆదాయ వృద్ధి వేగం రెట్టింపయ్యిందని వివరించారు. వివిధ ఉద్యోగాలను భర్తీ చేసేందుకు స్థానికంగా రిక్రూట్ చేసుకోనున్నట్లు వివరించారు. విద్య, వ్యవసాయం తదితర రంగాల్లో సంస్థలతో భాగస్వామ్యాలను కుదుర్చుకుంటున్నట్లు చెప్పారు. ఆంత్రోపిక్‌తో భాగస్వామ్యం వార్తల నేపథ్యంలో ఇన్ఫోసిస్ షేరు మంగళవారం దాదాపు రెండు శాతం లాభపడింది. బీఎస్ఈలో 1.83 శాతం లాభపడి రూ. 1,391.20 వద్ద క్లోజయ్యింది.

### ఓపెన్ఏఐతో ఎటర్నల్ చెట్టాపట్టాల్

వివిధ విభాగాలవ్యాప్తంగా కృత్రిమ మేధ(ఏఐ) వినియోగాన్ని పెంచుకునే దిశగా ఓపెన్ఏఐతో భాగస్వామ్య పరిధిని మరింతగా విస్తరించినట్లు ఎటర్నల్ వెల్లడించింది. దీని ప్రకారం జొమాటో, బ్లింకిట్, డిస్ట్రిక్ట్, హైపర్‌ప్యూర్‌తో పాటు తమ భాగస్వామ్య ప్లాట్‌ఫాంలు, అంతర్గత వ్యవస్థల్లో ఏఐ వాడకాన్ని పెంచనుంది. కస్టమర్లు, భాగస్వాములు తమ ప్లాట్‌ఫాంలను మరింత మెరుగ్గా ఉపయోగించుకునేందుకు వీలు కలి?పంచే కొత్త మార్గాలను ఆవిష్కరించేందుకు ఓపెన్ఏఐకి చెందిన ఎంటర్‌ప్రైజ్ ఏపీఐ ప్లాట్‌ఫాంతో కలిసి ఎటర్నల్ పని చేయనుంది. అంతర్గతంగా తమ ఆటోమేషన్ ప్లాట్‌ఫాం స్టిచ్‌తో జీపీటీ-5.3-కోడెక్స్‌లాంటి లేటెస్ట్ కోడింగ్ మోడల్స్‌ని అనుసంధానం చేయడంపై దృష్టి పెట్టనుంది.

# హవాయిలో బద్దలైన అగ్నిపర్వతం

**1,300 అడుగులకు పైగా ఎగసిపడ్డ లావా ఆకట్టుకుంటున్న కళ్లు చెదిరే రాత్రి దృశ్యాలు**

**అత్యంత భారీ పరిమాణంలో నిప్పు రవ్వలు వేలాది అడుగుల ఎత్తుకు ఎగసిపడుతుంటే ఎలా ఉంటుంది? ఇదుగో, అచ్చం ఇలాగే ఉంటుంది! హవాయి దీవుల్లో కిలవెయా అగ్నిపర్వతం బద్దలైంది. అందులోంచి లావా ప్రవాహం నిరంతరాయంగా కొనసాగుతోంది. దాని తాలూకు రెండు పాయలు సోమవారం రాత్రి ఫౌంటేన్ మాదిరిగా పైపైకి ఎగజిమ్మాయి. ఒకటి 1,300 అడుగులు, మరొకటి 1,000 అడుగుల చొప్పున పైకి ఎగశాయి. ఆకాశంలో ఎర్రని కాంతులతో చూపరులను కట్టిపడేశాయి. వాటి తాలూకు బూడిదైతే ఏకంగా 35 వేల అడుగుల ఎత్తు దాకా చేరింది! ఈ దృశ్యాలను లక్షలాది మంది ప్రత్యక్షప్రసారం ద్వారా వీక్షించారు. హవాయి నేషనల్ పార్కులోని కిలవెయా ప్రపంచంలో అత్యంత చురుగ్గా ఉన్న అగ్నిపర్వతాల్లో ఒకటి. దాని అడుగున భారీ పగుళ్లున్న కారణంగా మాగ్మా ప్రవాహాలు తరచూ తేలిగ్గా పైకి ఎగదన్నుతూ ఉంటాయి. దాంతో అది పదేపదే బద్దలవుతూ, భారీగా లావాను వెదజల్లుతూ వీక్షకులను ఆకట్టుకుంటూ ఉంటుంది. ముఖ్యంగా గత డిసెంబర్ 23 నుంచీ ఇప్పటిదాకా కిలవెయా పదేపదే బద్దవుతూ, కొన్ని**



**గంటల వ్యవధిలోనే శాంతిస్తూ వస్తోంది. ఈసారి అది 1.5 కోట్ల క్యూబిక్ అడుగుల మేరకు లావాను వెదజల్లి ఉంటుందని అంచనా! అది ఏకంగా 11 వేల ఒలింపిక్ సైజు స్విమ్మింగ్‌పూల్స్‌ను నింపేందుకు సరిపోతుందట!! ఎప్పట్లాగే ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవడంతో ప్రాణ, ఆస్తినష్టం వంటివేవీ సంభవించలేదు. మూడు వారాల తర్వాత కిలవెయా మరోసారి బద్దలవుతుందని భావిస్తున్నారు.**

# డాక్టర్ ఏఐతో తస్మాత్ జాగ్రత్త!




కృత్రిమ మేధ (ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్) సహాయంతో తమంతట తామే పనిచేసే (ఆటోమేటెడ్ గైడెన్స్) డిజిటల్ యాప్‌లతో పెను ప్రమాదాలే వచ్చి పడుతున్నాయంటూ చాలా ఫిర్యాదులు అందుతున్నాయి. దాంతో అవి చేసే సిఫార్సులు ఒక్కోసారి పెద్దపెద్ద ముప్పులు తెచ్చిపెడుతున్నాయంటూ ప్రముఖ వార్తా సంస్థ 'రాయిటర్స్' హెచ్చరిస్తోంది. ప్రస్తుతం కృత్రిమ మేధ (ఏఐ) కాలూనని రంగమంటూ ఏదీ లేదు. చట్టాలూ, సాఫ్ట్‌వేర్, విద్యా, వినోదంతో పాటు ఆఖరికి లక్షలాది మెడికల్ కేసుల అనుభవంతో వైద్య విద్య, చికిత్సల్లో కూడా అది పాలుపంచుకుంటోంది. ఇక చైనాలాంటి దేశాలైతే ఏఐతో నడిచే క్లినిక్‌లూ, హాస్పిటళ్లు సైతం ఏర్పాటు చేసుకుంటున్నాయి. మిగతా రంగాలెలా ఉన్నప్పటికీ... వైద్యరంగంలో మాత్రం ఏఐతో కొన్ని తప్పులూ, పొరబాట్లు జరుగుతున్నాయనీ, ఇవి ఆందోళన గొలిపేలా ఉన్నాయంటూ డాక్టర్లు, మెడికల్ ప్రొఫెషన్‌లో ఉన్న నిపుణులు బెంబేలెత్తుతున్నారు. ఒకవేళ పేషెంట్లు తమంతట తామే ఏఐకు తమ సమస్య చెప్పుకుని ఆ మేరకు వైద్య సలహా పొందితే అది ఆందోళనకరంగా పరిణమించేందుకు అవకాశాలు లేకపోలేదంటూ హెచ్చరిస్తున్నారు. టర్కీ (తుర్కియా) రాజధాని అంకారాలోని ఒక హాస్పిటల్‌కు వచ్చిన ఒక పేషెంట్ తాలూకు కేస్‌స్టడీతో ఒక సంఘటన వెలుగుచూసింది. అదేమిటంటే... ఆ హాస్పిటల్‌లో పనిచేసే డాక్టర్ సెమ్ అక్సోయ్ అనే డాక్టర్ దగ్గరికి కౌమార వయస్సులో ఉన్న ఓ పద్దెనిమిదేళ్ల పిల్లాడు వచ్చాడు. అతడికి కాలిలో క్యాన్సర్ గడ్డ ఉందని నిర్ధారణ అయ్యాక తన కేసు వివరాలను 'ఏఐ'కి సంబంధించిన చాట్ జీపీటీకి తెలిపి తనకు సలహా ఇవ్వాలంటూ కోరాడు. అంతే... "నువ్వు ఐదేళ్లకు మించి బతకవు" అంటూ ఏఐ సమాధానమిచ్చింది. ఈ సమాచారం ఆ కుర్రాడిని ఎంతగా ఆందోళనపరిచి ఉంటుందో ఎవరైనా ఊహించవచ్చు. కానీ ఓ సర్జికల్ ఆంకాలజిస్టు, ఓ ??లాస్టిక్ సర్జన్ నిర్వహించిన సర్జరీల తర్వాత అతడు పూర్తిగా కోలుకున్నాడు. అంతేకాదు... "ఇప్పుడు నీలోంచి క్యాన్సర్ తొలగిపోయినట్టే" అంటూ భరోసా కూడా ఇచ్చారు. అయితే మళ్లీ అదే అబ్బాయి కొన్ని వారాల తర్వాత డాక్టర్ అక్సోయ్‌కు మరోసారి ఫోన్ చేశాడు. ఈసారి వచ్చిన ఫోన్ సందేశంలోని సందేహమేమిటంటే... "నాకు తరచూ దగ్గు వస్తోంది. అంటే మొన్నటి క్యాన్సర్ ఇప్పుడు ఊపిరితిత్తులకు సోకిందంటారా?" అని అతడు ప్రశ్నించాడు. అయితే డాక్టర్లు అతడి ఊపిరితిత్తులను పూర్తిగా పరీక్షించాక తేలిందేమిటంటే అతడికి క్యాన్సర్ ఏమాత్రం లేదు. అయితే... ఆ పిల్లాడు ఈమధ్య సిగరెట్లు తాగడం మొదలుపెట్టడమే అతడి దగ్గుకు కారణమని తేలింది. "ఏదైనా వ్యాధి నిర్ధారణ చేయాలంటూ కేవలం లక్షణాలను మాత్రమే చూడకూడదు. అతడికి ఆ లక్షణాలు కనిపిస్తున్న సందర్భాలనూ పరిశీలించాలి. ఆ యువకుడు ఇటీవల పొగతాగడం మొదలుపెట్టినందువల్ల దగ్గు వచ్చిందని తేలింది. వైద్యవిజ్ఞాన సమారమంతా ఓ దట్టమైన అడవి అయితే... ఇలా అరకొర పరిజ్ఞానంతో అందులో తిరగడమన్నది దారీతెన్నూ తెలియకుండా అందులో తప్పిపోవడం లాంటిదం"టూ డాక్టర్ అక్సోయ్ వ్యాఖ్యానించారు. ఈ సందర్భంగా 'ఏఐ' సంస్థలకు సంబంధించిన ఓ ప్రతినిధి మాట్లాడుతూ... "ఇలాంటి అనుభవాల తర్వాత... ఏఐ అడగాల్సిన ప్రశ్నలను నమోదు చేస్తూ కృత్రిమ మేధ మరింత సమర్థంగా, పరిపుష్టంగా పనిచేసేలా మెరుగుపరుస్తున్నామని పేర్కొన్నారు. అయితే కృత్రిమ మేధ ఎప్పటికీ ఓ డాక్టర్ / మెడికల్ ప్రొఫెషనల్‌కు మంచి ప్రత్యామ్నాయం కాబోదంటూ ఆయన తెలిపారు. ఇక్కడ ఈ టర్కిష్ అబ్బాయి ఉదంతం రెండు అంశాలను సూచిస్తోంది. మొదటిది... ప్రపంచంలోని చాలామంది వ్యక్తులు... తాము హాస్పిటళ్ల వరకూ వెళ్లాల్సిన శ్రమ తప్పడం కోసం అలాగే తమ ప్రైవసీని కాపాడుకోవడం కోసం టెక్నాలజీ ఆధారిత సలహాల మీద ఎలా ఆధారపడుతున్నారనే అంశం. ఇక రెండోది... ఏఐ ఆధారిత చాట్‌బాట్‌లు తమకున్న పరిజ్ఞానంతో సమాజాన్ని ఎలా తప్పుదారి పట్టిస్తున్నాయో తెలపడం కోసం ఈ టర్కీ అబ్బాయి ఉదంతమే ఒక తార్కాణం.




### మేర దాటుతున్న మేధ...

ఈ నేపథ్యంలో చూసినప్పుడు కొన్ని మెడికల్ యాప్స్ తమ నైతిక పరిధులను దాటుతున్నాయి. ఉదాహరణకు 'యురేకా హెల్త్' అనే ఓ యాప్ తనను తాను "ఆల్ ఇన్ వన్ హెల్త్ కంపేనియన్'గా ప్రకటించుకుంది. అంటే... ఆరోగ్యం విషయంలో అన్ని వ్యాధుల నిపుణుడూ తానే అయిపోయి ఆరోగ్య సమాచారాన్ని తెలుపుతానంటూ గొప్పలు చెప్పుకుంటోంది. అయితే ఆపిల్ యాప్ స్టోర్ మాత్రం కొంత సంయమనం పాటిస్తూ... "ఇది కేవలం తగిన సమాచారాన్ని తెలుసుకోవడం కోసం మాత్రమే. తాను వ్యాధి నిర్ధారణగానీ లేదా చికిత్సగానీ చేయడానికి తగనం"టూ" స్పష్టం చేస్తోంది. కానీ దాన్ని అభివృద్ధి చేసిన సంస్థవాళ్లు మాత్రం 'మీకు మీరే మీ డాక్టర్' అంటూ ప్రచారాలు చేసేస్తున్నారు. అలాగే "ఆస్క్, డయాగ్నోజ్, ట్రీట్" అనే మరో సైట్ వాళ్లు మరికాస్త ముందుకెళ్లి "మా ఐఏ వ్యాధి నిర్ధారణా చేసేస్తుంది. వాడాల్సిన మందుల్ని సూచిస్తూ ప్రిస్క్రిప్షన్ కూడా రాసేస్తుంది. ఈ ప్రపంచంలోని హాస్పిటల్స్‌లో వాస్తవంగా మీకు ఎలాంటి చికిత్స దొరుకుతుందో దాన్ని ఇక్కడే మీకు సూచిస్తుంది" అంటూ గొప్పలకు పోతున్నారు. అయితే... రాయిటర్స్ సంస్థలో వచ్చిన వార్తల వల్ల... "యురేకా హెల్త్" యాప్ కారణంగా జరిగిన అనర్థాలను తెలుసుకున్న తర్వాత 'ఆపిల్' సంస్థ సదరు యాప్‌ను తమ స్టోర్‌నుంచి తొలగించింది. అంతే కాదు... ఏ సమాచారం ఆధారంగా; ఏ పద్ధతుల ద్వారా; ఏయే అంశాల సహాయంతో వ్యాధి నిర్ధారణ విషయంలో ఆ నిర్ధారణకు వస్తున్నారో స్పష్టంగా తెలపాలంటూ యాప్‌ను అభివృద్ధి చేసే నిపుణులకు స్పష్టమైన సూచనలు చేసింది.

### మెడికల్ యాప్స్!

ఇటీవల కృత్రిమమేధ (ఏఐ) సహాయంతో గూగుల్ లేదా ఆపిల్ స్టోర్ నుంచి డౌన్‌లోడ్ చేసుకునే మెడికల్ యాప్‌ల సంఖ్య బాగా పెరిగింది. నిజానికి అవి ఎలాంటి వ్యాధి నిర్ధారణా చేయకూడదు. అయినప్పటికీ వాటిని ఆశ్రయించి... తమ సమస్య ఏమిటో తెలుసుకోవడమన్నది చాలా ఎక్కువైంది. అయితే ఇక్కడ ఒక చిక్కుముడి ఉంది. నిజానికి ఏఐ ఎలాంటి వ్యాధినిర్ధారణా (డయాగ్నోజ్) చేయకూడదు. కానీ యూఎస్ ఎఫ్‌డీఏ (ఫుడ్ అండ్ డ్రగ్ అడ్మినిస్ట్రేషన్) సంస్థ నియమాల ప్రకారం... ప్రజల ప్రాథమిక అవగాహన కోసమే సమాచారం తెలిపే సందర్భాల్లో ఆ చాట్‌బాట్‌లు ఎవరి అనుమతులూ తీసుకోనక్కర్లేదు. అందుకోసమే "తాము డాక్టర్‌కు ప్రత్యామ్నాయం కానేకాదనీ,వ్యాధిని నిర్ణయించడంలో విషయంలో తాము చేసేది 'తుది నిర్ధారణ' కాదం"టూ స్పష్టంగా సూచన (డిస్క్లెజి?లయిమర్) చేస్తుంటాయి.

# జనహిత సేవా సమితి ఆధ్వర్యంలో మెగా రక్తదాన శిబిరం..

102 యూనిట్ల రక్తం సేకరణ...




బెల్లంపల్లి (లోకల్ గైడ్)జనహిత సేవా సమితి ఆధ్వర్యంలో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ సహకారంతో బెల్లంపల్లి పట్టణం తాపీ సంఘ భవనంలో తలసేమియా సికిల్ సెల్ వ్యాధిగ్రస్తుల సహాయార్థం బుధవారం మెగా రక్తదాన శిబిరం నిర్వహించారు.ఈ మెగా రక్తదాన శిబిరంలో 102యూనిట్ల రక్తం సేకరించినట్లు నిర్వాహకులు తెలిపారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బెల్లంపల్లి మున్సిపల్ చైర్ పర్సన్ దావ స్వాతి,వైస్ చైర్మన్ రాగంశెట్టి సతీష్ లు హాజరై రక్తదాతలకు ప్రశంసా పత్రాలు అందించారు.అనంతరం




మున్సిపల్ చైర్ పర్సన్ మాట్లాడుతు అన్ని దానాల్లోకి రక్తదానం గొప్పదని,రక్తదానం ఒక నిండు ప్రాణాన్ని కాపాడుతుందని,ఆరోగ్యవంతులు ప్రతి ఒక్కరు 3నెలలకు ఒకసారి రక్తదానం చేయాలని కోరారు.జనహిత సేవా సమితి సభ్యులు చేస్తున్న సేవా కార్యక్రమాలు అభినందనీయమని అభినందించారు.జనహిత సేవా సమితి సేవా కార్యక్రమాలకు మున్సిపల్ కౌన్సిల్ నుండి ఎల్లవేళలా సహకారం అందిస్తామని పేర్కొన్నారు.అదేవిదంగా జనహిత సేవా సమితి అధ్యక్షుడు ఆడెపు సతీష్ మాట్లాడుతు రక్తదానం ప్రాణ దానమని రక్తదానం ఒక నిండు ప్రాణాన్ని కాపాడుతుందని తలసేమియా,సికిల్ సెల్,డయాలసిస్,అత్యవసర కేసుల్లో పేషెంట్స్ కి ఉపయోగపడతాయని రక్తదాన కార్యక్రమంలో పాల్గొన్న రక్త దాతలకు రెడ్ క్రాస్ సొసైటీ సభ్యులకు సిబ్బందికి జనహిత సభ్యులకు కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ జనరల్ సెక్రటరీ చందూరి మహేందర్,సభ్యులు కాసర్ల శ్రీనివాస్,కౌన్సిలర్లు బండారి ప్రవంతి,నిచ్చకొల వంశీ,చంద్రవెల్లి గ్రామ సర్పంచ్ చిలుముల శ్రీనివాస్,కాంగ్రెస్ నాయకులు దావ రమేష్,శంకర్ సింగ్,పోలు శ్రీనివాస్,గాలి శ్రీనివాస్,దామెర శ్రీనివాస్,పీక లక్ష్మణ్,బీజేపీ నాయకులు పట్టి వెంకటకృష్ణ,గజెల్లి రాజ్ కుమార్ రెడ్ క్రాస్ సిబ్బంది జనహిత సభ్యులు వివిధ స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు,మెడికల్ సిబ్బంది,రక్తదాతలు తదితరులు పాల్గొన్నారు.

# భూమి సారమే భవిష్యత్తు సేంద్రియ మార్గంలో ముందుకు నాక్రో బయోటెక్

హైదరాబాద్ ప్రెస్‌క్లబ్‌లో సేంద్రియ ఎరువులపై అవగాహన కార్యక్రమం

కుత్బుల్లాపూర్ ఫిబ్రవరి 18 (లోకల్ గైడ్ ప్రతినిధి) నాక్రో బయోటెక్ సంస్థ ఆధ్వర్యంలో "భూమికి జీవం రేపటి తరానికి జీవనాధారం" అనే అంశంపై రైతులకు అవగాహన కార్యక్రమం ఈరోజు హైదరాబాద్ ప్రెస్‌క్లబ్‌లో జరిగింది. ఈ కార్యక్రమంలో సేంద్రియ ఎరువులు, జీవ ఎరువులు మరియు రసాయన ఎరువుల మధ్య తేడాలను వివరించారునిపుణులు మాట్లాడుతూ రసాయన ఎరువులు భూమి సారాన్ని తగ్గిస్తాయని, అయితే సేంద్రియ ఎరువులు భూమికి జీవం నింపుతాయని చెప్పారు. సహజ ఎరువుల వాడకంతో పంటల ఉత్పత్తి పెరిగి, భూమి సారధ్యం సుస్థిరమవుతుందని వివరించారు. రైతులు రసాయనాలపై ఆధారపడకుండా, సేంద్రియ మార్గంలో సాగు చేస్తేనే భవిష్యత్తు తరాలకు ఆరోగ్యకరమైన ఆహారం అందుతుందని అన్నారు.కార్యక్రమంలో నాక్రో బయోటెక్ ప్రతినిధులు మాట్లాడుతూ "భూమి బలంగా ఉంటే రైతు బలంగా ఉంటాడు, రైతు బలంగా ఉంటే దేశం బలంగా ఉంటుంది" అని పిలుపునిచ్చారు. సేంద్రియ వ్యవసాయం భూమిని కాపాడడమే కాక, రైతు ఆదాయాన్ని పెంచే మార్గమని పేర్కొన్నారు.రైతులు ఈ మార్పులో భాగమవ్వాలని, సేంద్రియ పద్ధతుల ద్వారా సహజ సంపదను కాపాడి పర్యావరణ సమతుల్యతను నిలబెట్టాలని నిర్వాహకులు పిలుపునిచ్చారు.

# అక్రమ అరెస్టులు గృహ నిర్బంధాలు ఖండిస్తున్నాం...




మంచిర్యాల జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్) క్యాతనపల్లి మున్సిపాలిటీ 22వార్డులకు ఎన్నికలు జరగగా పొత్తులో భాగంగా బిఆర్ఎస్,సిపిఐ14వార్డులు గెలవగా కాంగ్రెస్ 7వార్డులు,ఒక ఇండిపెండెంట్ అభ్యర్థులు గెలుపొందారు.మున్సిపల్ చైర్మన్ వైస్ చైర్మన్ ఎన్నికకు బిఆర్ఎస్,సిపిఐ కి తగిన మెజారిటీ ఉన్నా అధికార కాంగ్రెస్ మంత్రి,ఎంపీ లు ఈ ఎన్నికను వాయిదా వేయడానికి కుటిల ప్రయత్నాలు చేస్తున్నారని ఆరోపించారు.క్యాతనపల్లి మున్సిపాలిటీలో బిఆర్ఎస్,సిపిఐ కౌన్సిలర్ల మీద జరిగిన దాడి వైఖరిని చూస్తే ప్రజాస్వామ్యం అపహాస్యం పాలవుతుందని కళ్లకు కొట్టొచ్చినట్టుగా కనిపిస్తుందని పేర్కొన్నారు.పోలీస్ బలగాలను పట్టణంలో మోహరించి ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తు సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు వనం సత్యనారాయణను అరెస్టు చేసి జిల్లా కార్యదర్శి రామడుగు లక్ష్మణ్,పట్టణ కార్యదర్శి మిట్టపల్లి శ్రీనివాస్,మిగతా కామ్రేడ్స్ అందరి ఇంటి వద్ద,బిఆర్ఎస్ నాయకుల ఇంటి వద్ద పోలీస్ బలగాలను పెట్టి వారిని ఇంట్లోనే నిర్బంధించి హౌస్ అరెస్టులను చేయడాన్ని అఖిల భారత యువజన సమాఖ్య ఏఐవైఎఫ్ మంచిర్యాల జిల్లా సమితి తీవ్రంగా ఖండిస్తోందని పేర్కొన్నారు.మంత్రి ఇప్పటికైనా ప్రజల తీర్పును గౌరవించి క్యాతనపల్లి మున్సిపల్ చైర్మన్,వైస్ చైర్మన్ ఎన్నికను సజావుగా జరగనివ్వాలని,నిర్బంధాలతో తెలంగాణ ప్రజలను అణిచివేయలేరని సూచించారు.

# గ్రూప్ వన్ అధికారులకు కార్య నిర్వహణ పట్ల అవగాహన సదస్సు




సిద్దిపేట బ్యూరో (లోకల్ గైడ్ తెలంగాణ) సిద్దిపేట జిల్లా కలెక్టర్ కే. హైమావతి జిల్లా కలెక్టర్ కె హైమావతి జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన గ్రూప్ వన్ అధికారులకు పలు సూచనలు చేస్తూ, మంచి శ్రద్ధ పెట్టి సృజనాత్మక ఆలోచనలతో రాష్ట్ర ప్రజలకు మంచి సేవలు అందించాలని కోరారు. గ్రామ పాలన వ్యవస్థల పనితీరు, ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల అమలును క్షేత్రస్థాయిలో పరిశీలించిన అధికారులు, ఈ పర్యటన తమ సర్వీసులో జీవితాంతం గుర్తుండిపోయే అద్భుతమైన అనుభవమని తెలిపారు గ్రూప్ వన్ అధికారులు గ్రామాల్లో క్షేత్రస్థాయిలో పర్యటించి పరిశీలన త్రాగునీరు, పారిశుద్ధ్యం, పచ్చదనం, పరిశుభ్రత, వీధి దీపాల ఏర్పాటు వంటి



అంశాలను పరిశీలించాలని జిల్లా కలెక్టర్ కే. హైమావతి అధికారులకు సూచనలు చేశారు

# గుండ్లగడ్డ కిష్ట బావి శ్రీ లక్ష్మీ గణపతి ఆలయం



జనగామ జిల్లా లోకల్ గైడ్,: జనగాం పట్టణంలో గుండ్లగడ్డ కిష్ట భావి 28 వార్డ్ లో శ్రీ లక్ష్మీ గణపతి ఆలయం వద్ద బుధవారం రోజున గణేశునికి అభిషేకం నూతన వస్త్రాలు పూలమాలలు తో ప్రత్యేక పూజలు చేసిన వడ్నాల లింగమూర్తి విశాల దంపతులు ప్రత్యేక పూజలతో అయ్యగారు ముంతోజు శ్రీనివాస చార్యులు వార్డ్ ప్రముఖులు పెద్దలు మహిళలు పిల్లలు ఆలయం వద్దకు వేచేసి స్వామివారికి తీరక ప్రసాదాలతో దీప ధూప నైవేద్యాలతో స్వామివారిని భక్తిశ్రద్ధలతో కొలిచారు వార్డు భక్తులు మాట్లాడుతూ గుండ్ల గడ్డ కిష్ట బాయ్ అంటే చాలా మహిమగల దేవుడు కోరిన కోరికలు నెరవేర్చే వారు అంతే కాకుండా నిత్య పూజలలో పాల్గొన్నటే విజయాలు జరుగుతున్నాయి అని తెలిపారు ,

# సేంద్రీయ కర్పనంతో అధిక దిగుబడులు నాట్రో బయోటెక్ సంస్థ ఎండి పీవీ సుధాకర్ తెలిపారు




కుత్బుల్లాపూర్ ఫిబ్రవరి 18 (లోకల్ గైడ్ ప్రతినిధి) సేంద్రీయ కర్పనంతో అధిక దిగుబడులు సాధించవచ్చునని నాట్రో బయోటెక్ సంస్థ ఎండి పీవీ సుధాకర్ తెలిపారు. పంట భూముల్లో సూక్ష్మజీవుల శాతం క్షీణించడంతో దిగుబడులు తగ్గుతున్నాయని అన్నారు. ఈ నేపథ్యంలో సుమారు 14 సంవత్సరాల పాటు శ్రమించి తాము మిస్టర్ క్రాప్, కార్పొరేట్ బి వి రెండు ఉత్పత్తులను అందుబాటులోకి తెచ్చినట్లు చెప్పారు. సోమాజిగూడ ప్రెస్ క్లబ్బుల్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో నూతన ఉత్పత్తుల వివరాలను తెలిపారు. పంట భూముల్లో క్షీణించిన సూక్ష్మజీవుల సంఖ్యను పెంచేందుకు ఈ ఉత్పత్తులు ఎంతగానో దోహదపడతాయని తెలిపారు. పంట పెట్టుబడుల కోసం తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న రైతన్నలకు ఈ ఉత్పత్తులు ఎంతగానో దోహదపడుతుందని అన్నారు.

# మెడికల్ ఉద్యోగుల యూనియన్ కు, ఉద్యోగులకు అండగా ఉంటాం

నల్లగొండ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ బుర్రి చైతన్య శ్రీనివాస్ రెడ్డి



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి .ఫిబ్రవరి 18 (లోకల్ గైడ్). వైద్య శాఖలో పనిచేస్తున్న ఉద్యోగుల సమస్యలను మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ఆధ్వర్యంలో ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లిమేయర్ బుర్రి చైతన్య శ్రీనివాస్ రెడ్డి అన్నారు. ప్రజారోగ్య వైద్య ఉద్యోగుల సంఘం(ఐఎన్టీయూసీ 3194) ఆధ్వర్యంలో నూతనంగా ఎన్నికైన మేయర్ ని శాలువాలు, పూలమాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. పట్టణ మొదటి మేయర్ గా మహిళ ఎన్నిక కావడం ఆరోగ్య శాఖ మహిళా ఉద్యోగులు సంతోషం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్రెడ్డి, కాంగ్రెస్ పట్టణాధ్యక్షులు గుమ్మల మోహన్రెడ్డి, జిల్లా అధ్యక్షులు భైరబోయిన బిక్షం, యూనియన్ గౌరవ సలహా దారులు జామలుద్దీన్, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ భారతి, జిల్లా కార్యదర్శి విశ్వనాధుల నర్సింహా చారి, కోశాధికారి మధుసూదన్, డివిజన్ అధ్యక్షులు శ్రీధర్ రెడ్డి, చీఫ్ వైస్ ప్రెసిడెంట్ కొడదల రాములు, నళిని, పద్మా రెడ్డి, మంజుల, శిరీష, అలివేలు, కిరణ్, ప్రేమ్ తదితరులు పాల్గొన్నారు.

# వెట్టి చాకిరి విమోచన జిల్లా కమిటీ ఈరోజు సాయంత్రం నాలుగు గంటలకు ఏర్పాటు చేయడం జరుగుతుంది.

ఏలూరు జిల్లా, ఏలూరు, ఫిబ్రవరి 18వెట్టి చాకిరి విమోచన జిల్లా కమిటీ ఏర్పాటు ఈరోజు సాయంత్రం నాలుగు గంటలకు ఏలూరు కొత్త రోడ్లో గల నవ సమాజ సొసైటీ కార్యాలయంలో క్రాఫ్ ప్రోగ్రామ్ డైరెక్టర్ పి ఫ్రాన్సిస్ తంబి ఆధ్వర్యంలో వెట్టి విమోచన కార్యక్రమంలో భాగంగా ఏలూరు జిల్లా జిల్లా కమిటీని ఎన్నుకున్నారు.ఈ సందర్భంగా న్యాయవాది చిక్కా భీమేశ్వరరావు మాట్లాడుతూ వెట్టి విమోచన చట్టం 1976 లో వచ్చిందని 2026 ఫిబ్రవరి 9వ తారీఖు నాటికి 50 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా జిల్లాలో వెట్టి కార్మిక వ్యవస్థ ను నిర్మూలన చేయవలసిన ఆవశ్యకత ఎంతైనా ఉన్నదని ప్రభుత్వ అధికారులు స్వచ్ఛంద సేవా సంస్థలు ప్రజాసంఘాల నాయకులు కుల సంఘాల నాయకులు కలిసికట్టుగా పనిచేసి జిల్లాలో వెట్టి కార్మిక వ్యవస్థ లేని విధంగా ప్రతీ ఒక్కరు కృషి చేయాలని వెట్టి విమోచన కార్యక్రమాలను తరచుగా నిర్వహించాలని పేర్కొన్నారు.ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన చైల్డ్ రైట్స్ అడ్వకసి ఫౌండేషన్ ప్రోగ్రాం డైరెక్టర్ పి ఫ్రాన్సిస్ తంబి మాట్లాడుతూ ఐజయం సంస్థ రాష్ట్రవ్యాప్తంగా చేస్తున్న కార్యక్రమాల్లో భాగంగా ఏలూరు జిల్లా పశ్చిమగోదావరి జిల్లాలో క్రాఫ్ సంస్థ కన్వీనర్ గా ఉంటూ వెట్టి విమోచన ప్రోగ్రాములు నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో నవ సమాజ సొసైటీ చైర్మన్ నేతల రమేష్ బాబును కో కన్వీనర్ గా ఎన్నుకోవడం జరిగినది.ఈ కార్యక్రమంలో వివిధ స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులైన కే హెరాల్డ్ బాబు జె శివకృష్ణ కే వేణుగోపాలరావు జె శ్రీనివాస్ మేతర అజయ్ బాబు కర్రి అంబేద్కర్ దాలయ్య అన్నవరం శ్రీనివాసరావు క్రాఫ్ వినోదు సిహెచ్ ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

# ఏలూరు జిల్లాలో గత జనవరి నెలలో పెద్దపులి బుట్టాయిగూడెం మండలం, కన్నాపురం,

పోలవరం పట్టిసీమ మిందగా రాజమండ్రి మీద వైపుగా వెళ్లిన పెద్దపులిని రాజమండ్రి పరిధిలో పట్టుకొని విశాఖపట్టణం జూపార్క్ లో తీసుకెళ్లడం జరిగింది.

అక్కడ పెద్దపులికి ఆరోగ్య పరీక్షలు చేసి పెద్దపులి ఆరోగ్యం ఉన్నట్టుగా అటవీ శాఖ వారు నిర్ధారణ చేశారు. పెద్దపులి ఆరోగ్యంగా సురక్షితంగా ఉండడం వలన పెద్దపులిని నిన్న సాయంత్రం పోలవరం మండలం, పాపికొండల పరిధిలోకి ఉన్న ముంపు గ్రామంలో ఉన్నటువంటి గ్రామాలు టేకూరు, శివగిరి, చీడూరు, సరుగుడు, పెద్దూరు, సిరివాక గ్రామాలలో మీదగా ఆ ప్రాంతంలో ఉండడానికి పెద్దపులిని అటవీ శాఖ అధికారులు, పాపికొండలు నేషనల్ పార్క్ వన్యప్రాణి సంరక్షణ విభాగం, వారు నిన్న సాయంత్రం పెద్దపులిని వదిలిపెట్టడం జరిగింది...!!! పులికి జిపిఎస్. ట్రాక్ కూడా ఏర్పాటు చేసి తన కదిలికను ఎప్పటికప్పుడు అటవీ శాఖ అధికారులు నిఘా పెట్టుకుంటాము అన్నారు. అలాగే దానికోసం ప్రత్యేక టీమ్స్ కూడా ఏర్పాటు చేశారు తనకి ఎటువంటి హాని జరగకుండా ప్రతిరోజు దాని మూమెంట్స్ కనిపెట్టుకోవడానికి టిమ్స్ ఏర్పాటు చేయడం జరిగింది అన్నారు.

# అరవింద శతజయంతి ప్రభుత్వం డిగ్రీ కళాశాలకు అగ్రికల్చర్ డ్రోన్ సమకూర్చడం ఈ డ్రోన్ ను ఉంగుటూరు శాసనసభ్యులు పచ్చమట్ల ధర్మరాజు ప్రారంభించారు.

ఏలూరు ఉంగుటూరు మండలం నారాయణపురం లో శ్రీ అరవింద శతజయంతి ప్రభుత్వం డిగ్రీ కళాశాలకు పిఎం ఉషా నిధులతో ఇన్నోవేషన్ ఇంకు బేషన్ సెంటర్ కొరకు కళాశాలకు సొంతంగా అగ్రికల్చర్ డ్రోన్ సమకూర్చుకోవడం జరిగింది. ఈ కళాశాలకు నూతనంగా సమకూర్చుకున్న డ్రోన్ ను ఉంగుటూరు శాసనసభ్యులు పచ్చమట్ల ధర్మరాజు మంగళ వారం ప్రారంభించారు,

# అసెంబ్లీని సందర్శించిన ఏజీఎస్ విద్యార్థులు, వారి బృందం

అసెంబ్లీ వద్ద స్పీకర్ అయ్యన్న పాత్రుడితో విద్యార్థులను కలిసిన ఎమ్మెల్యే అమిలినేని

కళ్యాణదుర్గం గత ఏడాది విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ప్రత్యేక చొరవతో మాక్ అసెంబ్లీ నిర్వహించగ నేడు అదే స్ఫూర్తితో అనంతపురం జిల్లా కేంద్రానికి చెందిన ఏజీఎస్ పాఠశాల విద్యార్థులు ఉపాధ్యాయుల బృందం నేడు అమరావతిలోని అసెంబ్లీని సందర్శించగా కళ్యాణదుర్గం ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు ప్రత్యేకంగా అసెంబ్లీ స్పీకర్ అయ్యన్న పాత్రుడు తో విద్యార్థులను ఉపాధ్యాయులను కలిపి అసెంబ్లీ ఎలా జరుగుతుంది అనే విషయాన్ని వారికి తెలియజేసి వారితో కలసి ఫోటోలు దిగడం జరిగింది.అసెంబ్లీ వద్ద ప్రత్యేకంగా విద్యార్థులు, ఉపాధ్యాయులను స్పీకర్ దగ్గరకు తీసుకెళ్లి వారికి అక్కడి విషయాలు తెలియజెప్పిన ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు కి వారు కృతజ్ఞతలు తెలిపారు.

# సోమందేపల్లిలో గుజిరి వ్యాపారులకు కౌన్సిలింగ్

సోమందేపల్లి :సోమందేపల్లి మండలంలో గుజిరి షాపు యజమానులతో ఎస్ఐ రమేశ్ బాబు బుధవారం సమావేశం నిర్వహించి ప్రత్యేక కౌన్సిలింగ్ ఇచ్చారు. ఎండాకాలం ప్రారంభమైన నేపథ్యంలో రైతులకు చెందిన కేబుల్ వైర్లు, స్టార్టర్ పెట్టెలు, డ్రిప్ వైర్లు వంటి వ్యవసాయానికి ఉపయోగపడే వస్తువుల దొంగతనాలు పెరుగుతున్నాయని పేర్కొన్నారు.చిల్లర దొంగలు, తాగుబోతులు కొద్దికొద్దిగా ఈ వస్తువులను దొంగిలించి గుజిరి దుకాణాలకు విక్రయిస్తున్నట్లు సమాచారం ఉన్నందున అప్రమత్తంగా ఉండాలని సూచించారు. రైతులకు పనికొచ్చే ఏ వస్తువైనా అనుమానాస్పదంగా అమ్మేందుకు తీసుకువస్తే వెంటనే అధికారులకు సమాచారం అందించాలని ఆదేశించారు. సమాచారం ఇవ్వకుండా అలాంటి వస్తువులను కొనుగోలు చేసి వ్యాపారం చేస్తే, సంబంధిత గుజిరి వ్యాపారుల వద్ద నుంచి రైతుల నష్టపోయిన వస్తువులను వసూలు చేసి రైతులకు తిరిగి అప్పగిస్తామని స్పష్టం చేశారు. సమాచారం ఇవ్వని పక్షంలో వ్యాపారులే బాధ్యత వహించాల్సి ఉంటుందని ఎస్ఐ హెచ్చరించారు.

# పెనుకొండలో జూనియర్ కళాశాల మైదానానికి సోలార్ విద్యుత్ దీపాలు ఏర్పాటు

పెనుకొండ పెనుకొండ పట్టణంలోని జూనియర్ కళాశాల మైదానం చుట్టూ సోలార్ విద్యుత్ దీపాల ఏర్పాటు పనులు వేగవంతంగా కొనసాగుతున్నాయి. రాష్ట్ర బీసీ సంక్షేమ, చేనేత, జౌళి శాఖల మంత్రి ఎస్. సవిత ఆదేశాల మేరకు ఈ పనులు చేపట్టినట్లు నాయకులు తెలిపారు. పెనుకొండ మున్సిపల్ కమిషనర్ సతీష్ కుమార్ ఎన్డీయే కూటమి నాయకులతో కలిసి బుధవారం మైదానాన్ని సందర్శించి పనుల పురోగతిని పరిశీలించారు. ప్రజల సౌకర్యార్థం ఈ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. పెనుకొండ అర్బన్ కన్వీనర్ శ్రీరాములు మాట్లాడుతూ.. పెనుకొండ పట్టణ అభివృద్ధిలో భాగంగా చేపడుతున్న ఈ సోలార్ లైట్ల ఏర్పాటు స్థానిక క్రీడాకారులకు, ఉదయం మరియు సాయంత్రం నడకకు వచ్చే ప్రజలకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పెనుకొండ టీడీపీ అర్బన్ కన్వీనర్ శ్రీరాములు, మహిళా అధ్యక్షురాలు రమణమ్మ, పట్టణ కమిటీ నాయకులు చెంద్రాయుడు, ప్రభంజన్ కుమార్, వార్డు ఇన్‌చార్జ్‌లు షౌకత్, త్రివేంద్ర బాబుల్ రెడ్డి, షమీ, బి.ఎస్. రాము, నారాయణ నాయక్, కృష్ణమూర్తి, మల్లికార్జున, మహిళా నాయకురాలు చంద్రకాంతమ్మ, పట్టణ బూత్ ఇన్‌చార్జ్‌లు సోము, శ్యాపురం రాము, ఆంజనేయులు, బీజేపీ నాయకులు రామకృష్ణ, రామాంజనేయులు, హనుమంతు, హరీష్ మరియు జనసేన నాయకురాలు శ్రీదేవి, తదితరులు పాల్గొన్నారు.

# పరిగిలో నెలరోజులుగా నీటి సమస్య -- అధికారుల నిర్లక్ష్యంపై వీధివాసుల ఆవేదన

పరిగి పట్టణంలో కెనరా బ్యాంక్ ఎదురుగా ఉన్న నీటి ట్యాంక్‌కు గత నెల రోజులుగా నీటి సరఫరా నిలిచిపోయిందని స్థానిక వీధి వాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ట్యాంక్‌కు నీళ్లు రాకపోవడంతో రోజువారీ అవసరాల కోసం ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.ఈ సమస్యను సర్పంచ్‌కు పలుమార్లు తెలియజేసినా పట్టించుకోలేదని స్థానికులు ఆరోపిస్తున్నారు. పంచాయతీ సెక్రటరీ మేడమ్ మూడు పంచాయతీలకు ఇన్‌ఛార్జిగా ఉన్న నేపథ్యంలో విషయం ఆమె దృష్టికి తీసుకెళ్లగా, బిల్ కలెక్టర్‌కు సమాచారం ఇచ్చినట్లు చెప్పారని తెలిపారు. అయితే ఇప్పటివరకు సమస్యకు శాశ్వత పరిష్కారం లభించలేదని పేర్కొన్నారు.తక్షణమే నీటి సరఫరా పునరుద్ధరించాలని, అధికార యంత్రాంగం స్పందించి ప్రజల ఇబ్బందులను తొలగించాలని వీధి వాసులు ఆర్టీఐ ఎక్స్ ప్రెస్ న్యూస్ ద్వారా విజ్ఞప్తి చేస్తున్నారు.

# పెనుకొండ ఇంచార్జ్ ఎంపీడీఓ గా వెంకటలక్ష్మి బాధ్యతలు

పెనుకొండ మండల ఇంచార్జ్ ఎంపీడీఓగా సోమందేపల్లి ఎంపీడీఓ వెంకటలక్ష్మి బుధవారం బాధ్యతలు చేపట్టారు. పెనుకొండ ఎంపీడీఓగా విధులు నిర్వహిస్తున్న నరేష్ కృష్ణ డిప్యుటేషన్ మీద పుట్టపర్తి డీపీవో కార్యాలయం కు బదిలీ అయ్యారు. ఈ సందర్భంగా సోమందేపల్లి ఎంపీడీఓ వెంకటలక్ష్మికి పెనుకొండ ఇంచార్జ్ ఎంపీడీఓ గా ఉన్నత అధికారులు బాధ్యతలు అప్పగించారు. వెంకటలక్ష్మి మాట్లాడుతూ.. మండలంలో ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు కట్టుబడి పనిచేస్తానని తెలిపారు.ప్రజలకు ఎదురయ్యే సమస్యలను త్వరితగతిన పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని, ఎలాంటి సమస్యలైనా తన దృష్టికి తీసుకురావాలని ఆమె సూచించారు.

# విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తుకు 'ఇన్ఫినిటీ' భరోసా: ప్రతిభా పురస్కారాల ప్రకటన !

:జిల్లా కలెక్టర్ ఓ. ఆనంద్, ఐ.ఏ.యస్ మరియు జిల్లా విద్యాశాఖ అధికారి ప్రసాద్ బాబు, ఏ పి సి శైలజ చేతుల మీదుగా పోస్టర్లు ఆవిష్కరణ చేయించిన ట్రస్ట్ సభ్యులు.కళ్యాణదుర్గం: గ్రామీణ ప్రాంత విద్యార్థుల్లోని ప్రతిభను వెలికితీసి, వారిని ఉన్నత శిఖరాలకు చేర్చడమే లక్ష్యంగా ఇన్ఫినిటీ ఛారిటబుల్ ట్రస్ట్ ఒక అద్భుతమైన అవకాశాన్ని ముందుకు తెచ్చింది. ట్రస్ట్ ఫౌండర్ బద్దే నాయక్ ఆధ్వర్యంలో పదవ తరగతి (ఎస్ ఎస్ సి) విద్యార్థుల కోసం ప్రత్యేకంగా 'ప్రతిభా పురస్కారాలను' ప్రకటించారు. ప్రతిభా పురస్కారాల పోస్టర్లను జిల్లా కలెక్టర్ ఓ. ఆనంద్, ఐ.ఏ.యస్ మరియు జిల్లా విద్యాశాఖ అధికారి ప్రసాద్ బాబు, ఎ పి సి శైలజ చేతుల మీదుగా బుధవారం ట్రస్ట్ సభ్యులు తో కలిసి ఆవిష్కరణ చేశారు.ప్రోత్సాహక బహుమతుల వివరాలు ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ఈ క్రింది విధంగా నగదు పురస్కారాలను అందజేయనున్నారు: ప్రథమ బహుమతి: 10,000/- ద్వితీయ బహుమతి : 7,000/- తృతీయ బహుమతి : 5,000/- ఎంపిక విధానం మరియు అర్హతలు ఈ పురస్కారాలను రెండు విభాగాల్లో అందజేస్తారు: మండల స్థాయి : కళ్యాణదుర్గం నియోజకవర్గంలోని 5 మండలాల్లో ఉన్న ప్రభుత్వ పాఠశాలల విద్యార్థుల కోసం ఈ విభాగం కేటాయించబడింది. ఎస్ ఎస్ సి పరీక్షల్లో మండల స్థాయిలో టాప్ 3లో నిలిచిన వారు దీనికి అర్హులు. డివిజన్ స్థాయి : ప్రభుత్వ మరియు ప్రైవేట్ పాఠశాలల విద్యార్థులందరినీ కలిపి, డివిజన్ స్థాయిలో టాప్ 3లో నిలిచిన విజేతలకు ఈ పురస్కారాలు లభిస్తాయి. ముఖ్య గమనిక : మండల స్థాయి పురస్కారాలు కేవలం ప్రభుత్వ పాఠశాలల్లో చదివిన విద్యార్థులకు మాత్రమే వర్తిస్తాయి. అదనపు ఆకర్షణ: విజ్ఞాన యాత్ర! కేవలం నగదు బహుమతులే కాకుండా, ప్రతిభ చాటిన 18 మంది విద్యార్థులను ఐ సి టి ట్రస్ట్ ప్రత్యేకంగా శ్రీహరికోట లేదా బెంగళూరులోని ఐ ఎస్ ఆర్ ఓ కేంద్రానికి విజ్ఞాన యాత్రకు తీసుకువెళుతుంది. ఇది విద్యార్థులలో శాస్త్ర సాంకేతిక రంగాల పట్ల ఆసక్తిని పెంచేందుకు గొప్ప అవకాశమని నిర్వాహకులు పేర్కొన్నారు. విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని, తమ ప్రతిభతో నియోజకవర్గానికి పేరు తీసుకురావాలని ఇన్ఫినిటీ ఛారిటబుల్ ట్రస్ట్ ఆకాంక్షిస్తోంది.

# ఎంపీ క్యాంపు కార్యాలయంలో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ.

బుధవారం ఏలూరు ఎంపీ క్యాంపు కార్యాలయంలో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు.పార్లమెంటు సమావేశాల సందర్భంగా ఎంపీ పుట్టా మహేష్ కుమార్ ఢిల్లీ లో ఉన్న కారణంగా,ఓఎస్డీ ఫణీంద్ర చేతుల మీదుగా చెక్కుల పంపిణీ నిర్వహించారు. వివిధ ఆరోగ్య సమస్యలతో ఆర్థిక సహాయం కోరుతూ ఎంపీ కార్యాలయం ద్వారా ముఖ్యమంత్రి సహాయ నిధికి దరఖాస్తు చేసుకున్న 87 మంది లబ్ధిదారులకి 55 లక్షల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పంపిణి చేశారు. తమ ఆరోగ్య సమస్య, ఆర్థిక పరిస్థితులు వివరించగానే స్పందించి సీఎం రిలీఫ్ ఫండ్ నుంచి ఆర్థిక సహాయం అందేట్లు చేసిన ఎంపీ పుట్టా మహేష్ కుమార్ కు పలువురు లబ్ధిదారులు కృతజ్ఞతలు తెలిపారు. ఏలూరు పార్లమెంట్ పరిధిలోని వివిధ నియోజకవర్గాల నుంచి వచ్చిన లబ్ధిదారులు, వారి సహాయకులు, పార్టీ నేతలు పలువురు భారీగా తరలి రావడంతో శాంతి నగర్ లోని ఎంపీ క్యాంపు కార్యాలయం కిక్కిరిసిపోయింది. ఈ కార్యక్రమంలో చింతలపూడి, పోలవరం, ఏలూరు నియోజకవర్గాలకు చెందిన పార్టీ నేతలు, ఎంపీ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# ప్లాస్టిక్ రక్కసిపై పసివాళ్ల యుద్ధం: 'ఎకో-బ్రిక్స్'తో పర్యావరణ హితం!

కళ్యాణదుర్గం: మనం వాడి పారేసే ఒక్క చిన్న ప్లాస్టిక్ కవర్ పృథ్వికి శాపంగా మారుతున్న తరుణంలో, కళ్యాణదుర్గంలోని శ్రీ సరస్వతీ విద్యా మందిరం విద్యార్థులు ఒక అద్భుతమైన మార్పునకు శ్రీకారం చుట్టారు. ప్లాస్టిక్ రహిత సమాజమే లక్ష్యంగా,శుభ్రమైన కళ్యాణదుర్గం - హరిత కళ్యాణదుర్గం" కోసం ఈ చిన్నారులు చేస్తున్న కృషి సామాజిక స్పృహకు నిలువుటద్దంగా నిలుస్తోంది. ఏమిటీ వినూత్న ప్రయోగంసాధారణంగా ప్రతి ఇంటి నుండి రోజుకు సగటున 10 నుండి 20 ప్లాస్టిక్ కవర్లు చెత్త రూపంలో బయటకు వస్తుంటాయి.

# హార్ట్ స్ట్రోక్ తో యూవత హఠత్తు మరణం



ఖమ్మం జిల్లా, కారేపల్లి : లోకల్ గైడ్, ఫిబ్రవరి 18 : సింగరేణి మండలం దుబ్బ తండా గ్రామం లో భూక్యా శ్రీను హార్ట్ స్ట్రోక్ తో మరణించడం జరిగింది. ఈ విషయం తెలుసుకున్న పలువురు రాజకీయ ప్రముఖులు శ్రీను కు ఘనంగా నీవాళ్లు అర్పించినారు. కరోనా మహమ్మారి కోరల్లో చిక్కుకున్న యావత్ భారత దేశ ప్రజలు కరోనా పోయిన అది పెట్టిన ఇబ్బందులను ఇంకా భరిస్తునే ఉన్నారు. కొంతమంది గుండె సమస్యలు, బ్రెయిన్ స్ట్రోక్ తో పోరాడుతునే మృత్యువు వడిలో నెలరాలుతూనే ఉన్నారు. కరోనా మహమ్మారి ఒక్కఎత్తతే దాన్ని జయంచడానికి ప్రభుత్వం ముందుకు తీసుకువచ్చిన కోవిడ్, కోవిసిల్డ్ వాక్సిన్ తో గుండె సమస్య లు తలెత్తుతాయి అనీ తెలిసిన మానవళి మనుగడకు ముప్పు పొంచిందని వాక్సిన్ ను ముందుకు తీసుకురావటం జరిగింది. ఎందరో పిల్లలు, యూవత, పెద్దలు ఈ మహమ్మారి పెట్టిన ఇబ్బందులవలన ప్రాణాలు నేలకు వరుగుతున్నాయి అనీ వైద్యులు ప్రజలను ముందస్తు హెచ్చరికలు జరిచేస్తూ కనీసం 6 నెలలకు ఒక్కసారైనా డాక్టర్స్ సలహా మేరకు ముందస్తు టెస్ట్ లను చేయించుకోవాలని ప్రజలను హెచ్చరిస్తున్నారు.

## జర్నలిస్టు కెపి శ్యామల దంపతులు ఎప్పుడు సకల సంతోషాలతో ఉండాలి..

షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్..

కెపి, శ్యామల దంపతులకు ఘన సత్కారం..

శుభాకాంక్షలు అందజేసిన కాంగ్రెస్ నాయకులు..



( లోకల్ గైడ్ షాద్ నగర్)ఒకరు జర్నలిస్టుగా.. మరొకరు వైద్య ఆరోగ్యశాఖ సేవకులుగా.. నిరంతరం ప్రజల్లో ఉండే సమాన సేవకులు జర్నలిస్ట్ కేపి, శ్యామల దంపతులనీ షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. పట్టణంలోని క్యాంపు కార్యాలయంలో సీనియర్ జర్నలిస్టు కేపీ, శ్యామల దంపతులను ఆయన ఘనంగా శాలువాతో సత్కరించారు. అనంతరం మాట్లాడుతూ మొదటి నుంచి నా ఆత్మీయ మిత్రుడుగా కేపీ ఉన్నాడని, అతని కుటుంబంతో తనకు మూడు దశాబ్దాలుగా ఎంతో అనుబంధం ఉందని పేర్కొన్నారు. జర్నలిస్టుగా, సేవకుడుగా, కళాకారుడుగా బహుముఖ ప్రజ్ఞతో ముందుకు సాగుతున్న కేపి మరెన్నో విజయాలు అందుకోవాలని కోరుకుంటున్నానని అన్నారు. కేపీ కుటుంబం ఎప్పుడు సకల సంతోషాలతో, సంపూర్ణ ఆరోగ్యంతో ఉండాలని ఆకాంక్షిస్తున్నట్లు వెల్లడించారు. కెపి, శ్యామల దంపతులను పూలమాలలతో, శాలువాతో సత్కరించి వివాహ వార్షికోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. మున్సిపల్ చైర్మన్ అగునూరు బస్వం, వైస్ చైర్మన్ అందేమోహన్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మొహమ్మద్ అలీ ఖాన్ బాబర్, జర్నలిస్ట్ రాఘవేందర్ గౌడ్, కౌన్సిలర్లు బచ్చలి నరేష్, ముబారక్ అలీ ఖాన్, డిప్యూటీ సర్పంచ్ అశోక్, మాణిక్యం, సయ్యద్ ఖదీర్, తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు..



## పవిత్ర రంజాన్ సందర్భంగా -షాదిఖానా, మస్జిద్ లను సందర్శించిన డిస్ట్రిక్ట్ మైనారిటీ వెల్ఫర్ ఆఫీసర్ ఎండీ ముజాహిద్



ఖమ్మం జిల్లా, కారేపల్లి: లోకల్ గైడ్, ఫిబ్రవరి 18 : సింగరేణి (కారేపల్లి ) మండల కేంద్రంలో గల షాదిఖానా, మస్జిద్ , ఈద్గా , ఖబరస్తాన్ లను సందర్శించిన డిస్ట్రిక్ట్ వెల్ఫర్ ఆఫీసర్ ఎండీ ముజాహిద్ . ఈ సందర్బంగా కావలసిన వసతులు, బ్లీచింగ్ పౌడర్, లైటింగ్, పరిసర ప్రాంతాల్లో ఉన్న పిచ్చి చెట్లను తొలగించే విషయంలో గౌరవ సింగరేణి ఎం పీ డి వో పీ. శ్రీనివాసరావు ను చరవణిలో సమాచారం అందించడం జరిగింది. ఎం పీ డీ వో సానుకూలంగా స్పందించి మండలంలోని మస్జిద్ లు, ఖబరస్తాన్ , ఈద్గా లు ఉన్న గ్రామ పంచాయతీ సర్పంచులకు, కార్యదర్శులకు ద్వారా మీ సమస్యలను త్వరగతిగా పరిష్కరించి పంచాయతీ సిబ్బంది తో శుభ్రం చేపిస్తాం అన్నారు. ఈ సందర్భంగా ఎండి ముజాహిద్ (డి ఎం డబ్లయూ వో) వెంట కాంగ్రెస్ పార్టీ జిల్లా మైనారిటీ సెల్ ప్రధాన కార్యదర్శి షేక్ మజీద్ పాషా (షేరు), మాజీ కో ఆప్షన్ మెంబర్ ఎండీ హనీఫ్, మాజీ షాది ఖానా ఛైర్మెన్ షేక్ షఫీ, మైనారిటీ సెల్ అధ్యక్షుడు షేక్ తాజుద్దీన్, సింగరేణి పంచాయతీ 5 వ వార్డు సభ్యులు ఎండీ యాకుబ్ అలీ, రేషన్ డీలర్ షేక్ అబ్దుల్ మతీన్, షేక్ మీరా (టెంట్ హౌస్) తదితరులు పాల్గొన్నారు.



## ఎల్లేశం అకాల మరణం బాధాకరం

- విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ అధ్యక్షుడు కిరణ్.
- బాధిత కుటుంబానికి రూ.5వేల ఆర్థిక చేయుత.



లోకల్ గైడ్/తాండూర్: పెద్దేముల్ మండల ఎమ్మార్పీఎస్ నాయకులు బాగాయిపల్లి ఎల్లేశం అకాల మరణం బాధాకరమని వికారాబాద్ జిల్లా విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, న్యాయవాది కందనెల్లి కిరణ్ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మంగళవారం మధ్యాహ్నం ఎల్లేశం మరణ వార్త తెలుసుకొని కుటుంబ సభ్యులకు అంత్యక్రియల నిమిత్తం రూ.5 వేల ఆర్థిక సహాయంతో పాటు ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఈ సందర్భంగా కిరణ్ మాట్లాడుతూ...ఎమ్మార్పీఎస్ తొలి తరం నాయకులు, ఉమ్మడి రంగారెడ్డి జిల్లా లోని పెద్దేముల్ మండల పరిధిలోని కందనెల్లి నుంచి ప్రాతినిధ్యం వహించారు.ఆయన అకాల మరణం అందరి హృదయాలను కలచి వేసిందని ఆవేదన వ్యక్తం చేశారు.అంతే కాక ఎమ్మార్పీఎస్ లో డప్పు కళాకారుడిగా, నికార్సైన కార్యకర్తగా ఆయన పనిచేశారు అని ఆయన జ్ఞాపకాలను స్మరించుకున్నారు. కాగా ఎల్లేశం మరణం ఎమ్మార్పీఎస్ కు తీరని లోటు అని ఎంఎస్పి జిల్లా కమిటీ పక్షాన ఆయనకు ఘనంగా నివాళులర్పిస్తూ ఆయన కుటుంబానికి భగవంతుడు మనోధైర్యాన్ని ఇవ్వాలని ఆనంద్ మాదిగా భగవంతుని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో మహాజన సోషలిస్టు పార్టీ జిల్లా అధ్యక్షులు పి ఆనంద్ మాదిగ, సీనియర్ నాయకులు పెద్దోళ్ల ఆనంద్ కుమార్, ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు మల్లికార్జున్ మాదిగ, మహాజన సోషలిస్టు పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి స్వామిదాస్ మాదిగ, జిల్లా ఉపాధ్యక్షులు తానం నర్సింలు, జీనుగుర్తి నర్సింలు, మహిళా నాయకురాలు పుష్ప రాణి, సీనియర్ నాయకులు అనంతయ్య నందు, ఎంఎస్ఎఫ్ నాయకులు శివాజీ తదితరులు పాల్గొన్నారు.

# సంక్షేమ పథకంలో తీవ్ర సంక్షోభం

## -ప్రభుత్వం ధనం వృద




ఖమ్మం జిల్లా, కారేపల్లి : లోకల్ గైడ్, ఫిబ్రవరి 18 : సింగరేణి మండల పరిధిలోని అన్నీ సక్రమంగానే ఉన్నా అక్రమ మార్గంలో సదరం సర్టిఫికెట్లను పొంది దర్జాగా ప్రతి నెల వికలాంగుల పెన్షన్ 4016 రూపాయలు అనుభవిస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వం అర్హులైన ప్రతి దివ్యాంగుడికి ఆర్థిక భరోసా కల్పించాలనే లక్ష్యంతో పెన్షన్ పథకాన్ని ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న క్రమంలో ఈ పథకం అనర్హులకు వరంగా మారింది. సింగరేణి మండల కేంద్రంతో పాటు పలు గ్రామాల్లో అక్రమ మార్గాన పొందిన సదరం సర్టిఫికెట్లతో పెన్షన్ పొందుతూ రాష్ట్ర ప్రభుత్వాన్ని అప్పుల పాలు చేస్తున్నారు. సంక్షేమం పేరుతో అమలవుతున్న ఈ పథకంలో అనేక అవకతవకలు చోటుచేసుకుంటున్నాయనే ఆరోపణలు వెలువడటం ఆందోళన కలిగిస్తోంది. సింగరేణి మండల పరిధిలో 1070 మంది వికలాంగుల పెన్షన్ పొందుతున్నారు.ఒక్కొక్కరికి 4016 చొప్పున లెక్కలేసుకుంటే సుమారు 43 లక్షల రూపాయల సొమ్ము వికలాంగుల ఖాతాల్లో జమవుతున్నది. ఈ 1070 మందిలో అసలు వికలాంగులకు దీటుగా నకిలీ వికలాంగులు కూడా వీరితో పాటే పెన్షన్ పొందుతున్నారు. వికలాంగులలో ప్రభుత్వ ఉద్యోగులు ఉండడం, వితంతువు పెన్షన్లు పొందుతున్న 300 మందిలో కూడా పలువురు ప్రభుత్వ ఉద్యోగులు పెన్షన్ పొందుతుండడం గమనార్హం. ఓ వైపు అన్ని అవయవాలు సక్రమంగానే ఉన్న వికలాంగులుగా దొంగ సర్టిఫికెట్లను పొంది రికార్డుల్లో వికలాంగులుగా చేరిపోయి ప్రభుత్వ ధనాన్ని నెలవారి పెన్షన్ రూపంలో అప్పనంగా అనుభవిస్తున్నారు. దీనితో అసలైన అర్హులైన వికలాంగులకు కొత్త పెన్షన్లు మంజూరు చేయడంలో ప్రభుత్వానికి ఆర్థిక భారం ఎదురవుతున్నది.సదరం సర్టిఫికెట్ల జారీలో భారీ అక్రమాలు..సదరం సర్టిఫికెట్లను జారీ చేసే క్రమంలో కొంతమంది వైద్యాధికారులు నామమాత్రపు పరీక్షలు చేసి,అన్ని సక్రమంగా ఉన్న వారిని కూడా ఉదేశ్యపూర్వకంగా నే వికలాంగులుగా గుర్తించి సర్టిఫికెట్లు జారీ చేశారు. ఒక్కో సర్టిఫికెట్ జరిచేసే క్రమంలో ఎంత మొత్తంలో వారికీ ముడుపులు అందాయి అనే ఒక కోణమైతే, ప్రజల సొమ్ము సద్వినియోగం లో ప్రముఖ పాత్ర పోషించారు.

### లోతైనా విచారణ జరగాలి -

పెన్షల్ల జారిలో పాల్పడుతున్న అక్రమాల పై జిల్లా యంత్రాంగం స్పందించి విచారణ చేపట్టాలి. ప్రత్యేక బృందం ద్వారా ఇప్పటికే వీరికి జారీ చేసిన సదరం సర్టిఫికెట్ల ను పర్శిలించి, పరదర్శకాతతో కూడిన విచారణ చేసినప్పుడే క్షేత్రస్థాయిలో వికలాంగులు ఎంతమంది ఉన్నారనే అసలు లెక్క బయటపడుతుంది. ఈ క్రమంలో నకిలీ వికలాంగుల చిట్టా కూడా బయటపడి ప్రభుత్వన్నీ ఉద్దేశ్యపూర్వకంగా మోసం చేస్తున్న వారి వివరాలు వెలుగులోకి వస్తాయి. ఈ పెన్షన్ అక్రమాలపై ఎం పీ డీ వో పీ. శ్రీనివాసరావు ను వివరణ కోరగా అంగన్వాడీ టీచర్లు, ఆర్టీసీ కండక్టర్లు, ప్రభుత్వ ఉద్యోగులు, రిటైర్మెంట్ ఉద్యోగులు ప్రభుత్వం జారీ చేస్తున్న ఆసరా, చేయుత పెన్షన్ పథకానికి అర్హులు కాదనీ అన్నారు. నకిలీ సదరం సర్టిఫికెట్లు ను పొంది పెన్షన్ పొందుతూ ప్రభుత్వన్నీ మోసం చేస్తున్న వారి పై పూర్తిస్థాయిలో విచారణ చేపడాతామని తెలిపారు.

# సాంకేతికతతో ముడిపడిన సంప్రదాయాలు: అధునాతన హ్యాండ్లూమ్-ఫ్రెండ్లీ వాషింగ్ మెషీన్లతో భారతీయ చేనేత పునరుద్ధరణకు గోద్రెజ్ మద్దతు

**భారతీయులు చేనేత వస్త్రాలను తరచు ధరించేలా ప్రోత్సహిస్తూ, ఏఐ ఆధారిత వాషింగ్ మెషీన్లలో 'టెస్టెడ్ ఫర్ హ్యాండ్లూమ్స్' అనే కొత్త విధానాన్ని ఆవిష్కరించింది.**




కుత్బుల్లాపూర్ ఫిబ్రవరి 18 (లోకల్ గైడ్ ప్రతినిధి)గోద్రెజ్ ఎంటర్ప్రైజెస్ గ్రూప్‌నకు చెందిన అప్లయన్సెస్ విభాగం భారతీయ చేనేత వారసత్వాన్ని పునరుద్ధరించే దిశగా టెస్టెడ్ ఫర్ హ్యాండ్లూమ్స్ అనే విశిష్ట కార్యక్రమాన్ని చేపట్టింది. తద్వారా అర్థవంతమైన ముందడుగు వేసింది. తన హ్యాండ్లూమ్ ఫ్రెండ్లీ ఫ్రంట్-లోడ్ వాషింగ్ మెషీన్ సాంకేతికతతో, చేనేత వస్త్రాల సంరక్షణను ఈ బ్రాండ్ సులభతరం చేస్తోంది. తద్వారా భారతీయులు మన చేనేత వస్త్రాలను తరచూ ధరించేలా ప్రోత్సహిస్తోంది.ప్రతి భారతీయ రాష్ట్రానికి దాని స్వంత చేనేత వస్త్రం ఉంది. కేరళ నుండి కసావు, కర్ణాటక నుండి మైసూర్ సిల్క్, తెలంగాణ నుండి పోచంపల్లి ఇక్కత్, మహారాష్ట్ర నుండి పైతాని, లక్నో నుండి చికంకారీ, గుజరాత్ మరియు రాజస్థాన్ నుండి బాంధాని, అస్సాం నుండి ముగా సిల్క్ ఇలా మరెన్నో ఉన్నాయి. వీటిలో కొన్ని యునెస్కో గుర్తింపు కూడా పొందాయి. శతాబ్దాల క్రితం పుట్టిన ఈ నేత సంప్రదాయాలు భారతదేశపు గొప్ప మరియు వైవిధ్యభరితమైన సంస్కృతిలో అంతర్భాగం. అయినప్పటికీ, చేనేత రంగానికి తక్షణ పునరుద్ధరణ అవసరం ఉంది. వినియోగదారులు చేనేత వస్త్రాలను మరింత ఎక్కువగా ఆదరించాలి. అయితే, చాలామంది చేనేత వస్త్రాల నిర్వహణ కష్టమని భావిస్తారు. బట్టలు పాడవుతాయనే ఆందోళనతో ఎక్కువమంది కేవలం చేతితో ఉతకడం లేదా డ్రై క్లీనింగ్‌పైనే ఆధారపడుతుంటారు. దీనివల్ల చేనేత దుస్తులను కొనడం మరియు ధరించడం తక్కువైపోయింది.ఈ ఆందోళనలను తొలగించి, రోజువారీ చేనేత వస్త్రాల సంరక్షణను సులభతరం చేయడానికి, గోద్రెజ్ తన ఏఐ ఆధారిత అధునాతన ఫ్రంట్ లోడ్ వాషింగ్ మెషీన్లను విజయవంతంగా పరీక్షించింది. బనారసి సిల్క్ మరియు పటోలా సిల్క్ నుండి పోచంపల్లి ఇక్కత్ మరియు జమ్దానీ వరకు భారతదేశంలోని వివిధ ప్రాంతాలకు చెందిన 25 రకాల చేనేత వస్త్రాలపై ఈ పరీక్షలు జరిగాయి. ఈ మెషీన్‌లోని జెంటిల్ వాష్ ప్రోగ్రామ్ ద్వారా 25 రకాల చేనేత వస్త్రాలను, 25 ఉతుకుల వరకు ఎంతో జాగ్రత్తగా ఉతకవచ్చని ఇప్పుడు నిరూపితమైంది. కేవలం బృందం ద్వారా పైకి కనిపించే తనిఖీలే కాకుండా, బట్టల నాణ్యతను మరియు మన్నికను అంచనా వేయడానికి 40 రెట్లు పెంచి చూపించే మైక్రోస్కోప్ కింద కూడా వీటిని నిశితంగా పరిశీలించారు.ఈ కార్యక్రమంపై గోద్రెజ్ ఎంటర్ప్రైజెస్ గ్రూప్ అప్లయన్సెస్ విభాగం బిజినెస్ హెడ్ కమల్ నంది మాట్లాడుతూ.. "సాంకేతికత మన సంప్రదాయాలతో కలిసినప్పుడే మనం విలువైన వాటిని కాపాడుకోగలం. తరతరాలకు పురోగతిని అందించగలం. భారతీయ చేనేత పునరుద్ధరణకు మనందరి ఉమ్మడి కృషి అవసరం. మా డిజైన్డ్ ఫర్ ఇండియా వాషింగ్ మెషీన్ల ద్వారా భారతీయులు తమ అందమైన చేనేత వస్త్రాలను మరింత తరచుగా, పూర్తి నమ్మకంతో, గర్వంగా ధరించాలని మేము కోరుకుంటున్నాం" అని తెలిపారు.గోద్రెజ్ ఎంటర్ప్రైజెస్ గ్రూప్ అప్లయన్సెస్ బిజినెస్ మార్కెటింగ్ హెడ్ స్వాతి రాతి మాట్లాడుతూ.. "గోద్రెజ్ ఎంటర్ప్రైజెస్ లో మేము ఎల్లప్పుడూ భారతదేశం కోసం ప్రత్యేకంగా రూపొందించిన సాంకేతికతకే ప్రాధాన్యత ఇస్తాం. ఈ టెస్టెడ్ ఫర్ హ్యాండ్లూమ్స్ చొరవతో, భారతీయ వినియోగదారులు తమ చేనేత వస్త్రాలను ఇంట్లోనే తమ గోద్రెజ్ వాషింగ్ మెషీన్ల ద్వారా సులభంగా శుభ్రం చేసుకునేలా చేస్తున్నాము" అని పేర్కొన్నారు.మరిన్ని వివరాల కోసం వెబ్‌సైట్ ల్యాండింగ్ పేజీని సందర్శించండి-

## అమెరికాతో కేంద్రం చేసుకున్న వ్యాపార ఒప్పందం రద్దు చేసుకోవాలి...



మంచిర్యాల జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్)చమురు దిగుమతులు,వ్యవసాయ ఉత్పత్తుల దిగుమతులు పాడి దిగుమతులు దేశ రైతాంగానికి ప్రజలకు ధరలు పెంచేది నష్టకరమైందని సింగరేణి గని కార్మిక సంఘాల ఐక్యవేదిక నాయకులు డిమాండ్ చేశారు.బెల్లంపల్లిలో బుధవారం వారు మాట్లాడుతు అమెరికా సామ్రాజ్యవాదం,ప్రపంచాన్ని తన గుప్పిట్లో పెట్టుకునే విధానాల్లో భాగంగా ఇప్పటికే వర్ధమాన దేశాలపై యుద్ధాలకు దిగడం,తన రహస్య ఏజెంట్ల ద్వారా ఆయా దేశాల్లో అలజడులు సృష్టించి అంతర్యుద్ధాలకు పురికొల్పటం,క్రమంగా ఆదేశాలను ఆక్రమించడం,బలహీనపరచడం,ఖనిజ సంపదను దోచుకునే విధానాలను అనుసరిస్తుందని ఆరోపించారు.ఉదాహరణకు వెనిజులా తీసుకోవచ్చని,అక్కడ తన కీలుబొమ్మ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసి అక్కడి చమురు నిలువలపై తన పెత్తనాన్ని కొనసాగిస్తున్నదని,రష్యా నుండి చౌకగా మన భారతదేశం కొనుగోలు చేస్తున్న చమురుపై ఆంక్షలు విధించడమే కాకుండా ఎగుమతులపై తన ఇష్టారితిన 50నుండి100శాతం శుంకాలు విధించడం అన్యాయం అని అన్నారు.రష్యా నుంచి దిగుమతి చేసుకుంటున్న విషయంలో కూడా ఆంక్షలు విధించి కేవలం తను చెప్పినట్టుగా వెనిజులా నుండి దిగుమతి చేసుకోవాలని బెదిరించడం,మన దేశం దిగుమతి చేసుకుంటున్న సరుకులపై దాదాపు సున్నా శాతానికి సుంకాన్ని దిగజార్చడం మన దేశ సార్వభౌమాధికారాన్ని దెబ్బ కొట్టే ఒక విధానం అని అన్నారు.అమెరికాకు భారతదేశం నరేంద్ర మోడీ ప్రభుత్వం లొంగదని గప్పాలు కొట్టుకున్న,అకస్మాత్తుగా అమెరికా చెప్పినట్టు తలాడించి ట్రేడ్ డీల్ వ్యాపార ఒప్పందానికి అంగీకరించడం అమెరికా వ్యాపార ఒప్పందం కోసం చర్చలు జరుపుతామని ప్రజలను పక్కదారి పట్టించే విధానాలు అనుసరించడం దేశ ప్రజలని దేశసార్వభౌమాధికారాన్ని అమెరికా సామ్రాజ్యవాదానికి తాకట్టు పెట్టడమే అవుతుందని అన్నారు.మాటల్లో దేశభక్తి,చేతుల్లో బానిసత్వం దేశపు ప్రయోజనాలను తాకట్టు పెట్టిన నరేంద్ర మోడీ ప్రజావ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా పోరాడాలని పిలుపునిచ్చారు.ఈ సమావేశంలో ఐఎఫ్టియు రాష్ట్ర సహాయ కార్యదర్శి ఎండి చాంద్ పాషా,టి ఎన్ టి యు సి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి మని రామ్ సింగ్,సింగరేణి గని కార్మిక సంఘం రాష్ట్ర నాయకులు అంబాల మహేందర్,టి ఎస్ యు ఎస్ కార్యనిర్వాక అధ్యక్షులు నీరటి రాజన్న,టియుసిఐ కన్వీనర్ గోకర్ల శంకర్,నాయకులు రాజ్ కుమార్,ఎన్నం శంకర్,గైని తిరుపతి,పుల్లూరి పోశం తదితరులు పాల్గొన్నారు .

## గ్రామ అభివృద్ధి చెందాలంటే పాలకవర్గం కీలక పాత్ర - ఎంపీడీవో గాంధీ రావు పేట తిరుపతి



పెద్దపెల్లి. ఫిబ్రవరి.. 18(లోకల్ గైడ్)పెద్దపల్లి జిల్లా అంతర్గాం మండలం బ్రాహ్మణపల్లి గ్రామపంచాయతీ పరిధిలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో పాలకవర్గానికి అంతర్గాం ఎంపీడీఓ గాంభీరావుపేట తిరుపతి శిక్షణ తరగతులు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఎంపీడీవో తిరుపతి మాట్లాడుతూ మండలంలోని ప్రతి గ్రామం అభివృద్ధి చెందాలంటే గ్రామ పాలకవర్గం ఎప్పటికప్పుడు గ్రామ సమస్యలను తెలుసుకుంటూ సమస్యలను పరిష్కరించాలని, గ్రామ పాలక వర్గ సభ్యులకు పరిపాలనపై అవగాహన చేస్తూ, వివిధ రకాల చట్టాలపై అవగాహన కల్పిస్తూ. అందరూ కలిసికట్టుగా ఉండి గ్రామాన్ని అభివృద్ధి చేసుకున్న నాడే గ్రామం అభివృద్ధి చెందుతుందని తెలిపారు. అలాగే గ్రామ పంచాయతీకి ప్రభుత్వము నుండి వచ్చే నిధులను దుర్వినియోగం చేయకుండా గ్రామ అభివృద్ధికి వినియోగించుకోవాలని, గ్రామంలో ఏదైనా సమస్య ఉన్నచో వార్డు సభ్యులు ఉప సర్పంచ్ లు కీలకపాత్ర వహించాలి.ఉదాహరణకు గ్రామంలో ఉన్నటువంటి సమస్యలు త్రాగునీరు, డ్రైనేజీ సమస్య, వీధుల వెంబడి చెత్త, చెదారం లాంటి సమస్యను ప్రతిరోజు క్రమం తప్పకుండా మరమ్మత్తులు చేపించాలని అలా జరిగినప్పుడే గ్రామం సశశ్యామలంగా, గ్రామంలోని ప్రజలు అనారోగ్యాల బారిన పడకుండా ఆరోగ్యంగా ఉండగలుగుతారని అలాంటప్పుడే మన గ్రామ పంచాయతీ అభివృద్ధి చెందినట్టుగా మనం గ్రహించాలని మండలంలోని పాలకవర్గ సభ్యులకు మండల ప్రజా పరిషత్ అధికారి గాంభీరావుపేట తిరుపతి తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో తిరుపతి, ఎంపీఓ బైరి వేణుమాధవ్, పర్యవేక్షకులు మామిడాల కర్ణాకర్, శిక్షణ నిర్వహకులు ఎన్. రాజిరెడ్డి, కె. రమేష్,సాగర్ రావు, ప్రసాద్, మోహన్,వివిధ గ్రామాల పంచాయతీ కార్యదర్శులు, గ్రామాల పాలకవర్గ సభ్యులు, తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

Edited, Printed, Published & Owned by CH.RAM REDDY Published from CRR publications, D.No.1-144/1, Near Apple Hospital Mothinagar, Balanagar Mandal, Ranga Reddy Dist.Telangana State and printed atGayatri Printers, near Apple Hospital Mothinagar, Balanagar Mandal, Rangareddy Dist,Telangana state.RNI NO:APBIL/2013/50718 Editor CH.RAM REDDYEMAIL: Localguide9999@gmail.com eb:www.localguidenews.com,contact:8977761499